# చైతన్యం

సంకల్ప బలం

జూలై 2020

రు. 20/-

సామాజిక విలువల మాసపత్రిక




## అమరవీరులకు శ్రద్ధాంజలి




90 వ జన్మదినోత్సవం సందర్భంలో  అమర గంధర్వ గాయకుడు
మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారిని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**

# చైతన్యం
సంకల్ప బలం


సామాజిక విలువల మాస పత్రిక

సంపుటి -9 జూలై 2020 సంచిక - 10


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| అభిప్రాయ వేదిక | 6 |
| అమరవీరులు | 7 |
| ఆలోచించండి | 16 |
| సైనికుడా అందుకో వందనం | 19 |
| పూరీ జగన్నాధస్వామి వైభవం | 20 |
| సప్త మోక్ష నగరాలు | 22 |
| అశ్రునయనాలతో అక్షర నివాళి | 24 |
| అమ్మా!.... | 25 |
| ఘనుడు నాన్న త్యాగధనుడు నాన్న | 26 |
| లాక్ డౌన్ నేపథ్యంలో పుట్టినరోజు... | 26 |
| సినిమా | 27 |
| పదకొండవ రాష్ట్రపతి | 28 |
| కిమ్ కర్తవ్యమ్ | 29 |
| శ్రావణ వరలక్ష్మి పూజలు | 31 |
| నాటి మడి-నేటి నుడి | 32 |
| లాక్ డౌన్ లో పిల్లల టైమ్ పాస్ | 32 |
| ప్రేమంటే ఇంతే | 33 |
| జీవిత విధానంలో మార్పులు | 34 |
| గడి-నుడి | 35 |
| పద్య రత్నాలు | 37 |
| దేశ మాత దీవెన | 39 |
| మా ఊరి నందుల కథ | 42 |
| విద్యాలయాల్లో దేశభక్తి కార్యక్రమాలు | 44 |
| మన సైనికులు | 48 |
| ప్రహేళిక | 50 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

# వీర మరణం పొందిన సైనికులారా వందనం

సైనికులంటే?

మన దేశ సరిహద్దులకు ఎప్పుడూ కాపలాగా ఉంటూ కాపాడుకోవడానికి, అలాగే మన దేశం మీద ఎవరు తిరగబడినా యుద్ధం చేసినా, తిరిగి వారి మీద దండెత్తి యుద్ధం చేయడానికి, అలాగే దేశంలో ఎక్కడ తిరుగుబాట్లు జరిగినా, ప్రకృతి వైపరీత్యాలు జరిగినా దేశం సైనికులను ఆ ప్రాంతాలకు పంపుతుంది. వారినే మనం ఆర్మీ అంటాము. అలాగే సైనికులు, వారికి కొందరు ఆఫీసర్లు ఉంటారు. ఇలా 1000 మంది సైనికులకు కలిపి ఒక లీడర్ ఉంటారు. వారిని మనం 'కల్నల్' అంటున్నాం కదా! ఆర్మీ లో వారిని 'టైగర్ ' అని పిలుస్తారు.

అందరికీ ఆదర్శం --సంతోష్ కుటుంబం.

మన ప్రవర్తన లేదా మన నడవడిక ముఖ్యంగా మన తల్లిదండ్రులనుండి వస్తుంది. మన అభివద్ధి లేదా మన ఉజ్వల భవిష్యత్తు కి కారకులు తల్లిదండ్రులతో పాటు గురువులు కూడా ఉంటారు. మన జీవన గమనంలో ముఖ్యంగా ముగ్గురు ప్రధాన పాత్ర పోషిస్తారు. సరే ఇక. మన తెలంగాణ ముద్దు బిడ్డ అయిన 'సంతోష్ బాబు' అంచలంచెలుగా ఎదగడం విషయంలో కూడా అదే జరిగింది. తల్లి తాను చదువుకుంటున్న రోజుల్లోనే ఆమెకు దేశ భక్తి ఉండడం, స్కూల్లో దేశభక్తి గీతాలు పాడడం జరిగింది అంటే ప్రహ్లాదుడు కడుపులో ఉండి వింటే , ఇక్కడ ఆ తల్లి నరనరాల్లోనే దేశభక్తి ఉందన్నమాట. తల్లి ఆ విధంగా ఉంటే, తండ్రి ఇంకా ఎంతో ఉన్నత ఆలోచనలతో దేశం మీద భక్తితో ఉన్నారు, తాను ఇలా ఆర్మీ లోకి వెళ్లాలనుకున్నా, కాలేక పోయానని, కొడుకుని దేశ ఉన్నతే జీవిత లక్ష్యం అన్నట్టుగా పెంచారు. ఆ విధంగా తల్లి దండ్రులిద్దరూ పెంచడమే కాక, ఆ లక్ష్యాన్ని జేరడానికి పునాదులు వేసుకుంటూ వచ్చారు. ఆ బాటలో భాగమే కోరుకొండ స్కూల్, సైనిక స్కూల్ తరువాత ఆర్మీ అలా అంచలంచెలుగా ఎదగడానికి ద్వారాలు తెరుచుకున్నాయి. తమ వాళ్ళు రేపు మీ బిడ్డకి యుద్ధంలో జరగరానిది జరిగితే అని అన్నా! సురేష్ బాబు వారి మాటలను ఖండించేవాడు. మరణం ఎప్పుడు ఎక్కడో అన్నది ఎవరికీ తెలియదు. ఇక్కడ ఉన్నవాళ్ళకి అవ్వడం లేదా? వయస్సుతో భేదం లేకుండా? అని తిరిగి వారిని ప్రశ్నించేవాడు. ఆ తల్లి తండ్రుల పెంపకం అందరికీ ఆదర్శం. ఇక ఆర్మీ లో అయితే ఆసైనికులే కాక, వారి కుటుంబాలు కూడా మానసిక ధైర్యాన్ని తెచ్చుకుంటూ, దేశ భద్రతే మన జీవిత ధ్యేయం అన్నట్లుగా తయారవుతారు .

వివాహ జీవితం

అలాగే అవే భావాలు ఉన్న'సురేషి' అనే అమ్మాయిని ఇచ్చి చెయ్యడం, అలాగే సురేష్ పిల్లలను కూడా ఆ విధంగానే అతని భార్య తీర్చి దిద్దడం అది సురేష్ చేసుకున్న అదృష్టంతో బాటు భారత దేశం చేసుకున్న అదృష్టంగా కూడా మనం భావించాలి. పిల్లలు పుట్టినప్పుడు కాదు గర్వ పడవలిసింది. వాళ్ళు వృద్ధిలోకి వచ్చి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నప్పుడు అంటారు. అప్పుడే కాదు మరణించాక కూడా ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు తీసుకు వచ్చాడు అందరికీ ఆదర్శంగా ఈ తరాలకే కాక, చరిత్రలో లిఖించబడే గొప్ప వీరుడు సురేష్. తల్లి దండ్రులను కూడా ఆదర్శ తల్లి దండ్రులుగా వారి పేరు నిలబెట్టి, భార్య 'శ్రీమతి సంతోషి' దగ్గర కూడా అత్యంత అభిమానంతో ఆవిడ మనస్సులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న గొప్ప వ్యక్తి సురేష్. అంతేకాదు పిల్లలకు ఇప్పటి నుండే దేశ భక్తి, ధైర్య సాహసాలు నేర్పుతూ, క్రమ శిక్షణలో పెంచుకుంటున్న ఆదర్శ దంపతులువారు.

భగవంతుడి లీల

అమ్మా అమ్మా అనే ఆర్త నాదాలతో గాల్వాన్ నది ఉలిక్కి పడింది. ఆ ప్రాంతంలో చైనా ఆర్మీ జవాన్లు 'బంకర్లు' ఏర్పాటు చేసుకుని, ఎప్పుడూ చూడని కొత్త వారు కూడా కనిపిస్తుంటే మన భారతదేశానికి సంబంధించిన కల్నల్ ( టైగర్ ) కొంతమంది సైనికులు కలిసి వారితో బోర్డర్ గురించి మాట్లాడడానికి వెళ్లారు. చైనా సైనికులు ఈ బోర్డర్ దాటి ఈ ప్రాంత మంతా మాదే అని వాదించారు. వాళ్ళు ఎప్పుడైతే మాట వినడం లేదో మనవాళ్ళు బంకర్లు తొలగించడం, తోపులాటలు, కొట్టుకోవడాలు, పిడి గుద్దులు గుద్దడం మన వాళ్ళు చేస్తుంటే, వాళ్ళు ఇనుప రాడ్ లకి ముళ్ళ తీగలు చుట్టి ముందుగానే తెచ్చి పెట్టుకున్న వాటితో వాళ్ళు ఇలా ఒకరి మీద ఒకరు విపరీతంగా

కొట్టుకున్నారు. మన భారతీయుల దగ్గర ఎటువంటి ఆయుధాలు లేక పోయినప్పటికీ, ప్రతీ వారు శక్తికి మించి పోరాడారు. అలా అలా చైనా 'CO' మీద తిరగబడడం జరిగింది. మన వాళ్ళు ఎప్పుడైతే వాళ్ళ 'CO' మీద తిరగ బడ్డారో, వాళ్ళు మన 'సంతోష్ బాబు' మీద తిరగబడడం, అక్కడే ఉన్న 'గాల్వాన్' నదిలో పడిపోవడం తరువాత బ్రతికించడానికి ఎంత ప్రయత్నించినా, వీర సైనికుడిగా అమ్మా అమ్మా అంటూ భారత మాత ఒడిలోకి ఒదిగి పోయాడు మన టైగర్. ఎప్పుడయితే 'టైగర్' అలా అయ్యారో, మిగిలిన సైనికులు శక్తికి మించి, పోరాడి ప్రాణాల ను దేశానికి అర్పించారు.

ప్రభుత్వ సహకారం ----- అందరి ప్రశంసలు పొందిన కెసిఆర్

సైనికులు వీర మరణం పొందిన వెంటనే ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. వారివారి కుటుంబాలకు తెలియ జేసి, వారికి ప్రభుత్వం చేయవలసినవి అన్నీ చేశారు. మన తెలంగాణా ముఖ్య మంత్రి కే.సి. ఆర్ దగ్గరుండి పార్ధీవ దేహం వచ్చిన దగ్గరనుండి ఆ కార్యక్రమాలకు కావలసిన ఏర్పాట్ల దగ్గరనుండి అంతిమ సంస్కారాలు ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించడం వరకు అన్ని సహాయ సహకారాలు అందిచ్చారు. తరువాత ఒకరోజు కెసిఆర్ సూర్యాపేట వెళ్లి, స్వయంగా వరకు వారి కుటుంబాన్ని కలిసి, వారిలో మానసిక శాంతిని, ధైర్యాన్ని నెలకొల్పారు. అంతే కాక 4 కోట్ల రూపాయలు 'సంతోష్' భార్య 'సంతోషి' కి సంతోష్ తల్లికి 1 కోటి రూపాయలు ఇవ్వడమే కాక, డిప్యూటీ కలెక్టర్ పోస్ట్ సంతోష్ భార్యకి ఇచ్చి. హైదరాబాదులో 711 గజాల స్థలం కూడా వారి చేతుల మీదుగా ఇవ్వడంతో పాటు ఇతర రాష్ట్రాల సైనికులు వీరమరణం పొందిన కుటుంబాలకు కూడా 10 లక్షల చొప్పున ఇవ్వడం వలన ప్రజలలోనే కాక , ఆర్మీ ఉద్యోగులు కూడా వారి ఆనందాన్ని కృతజ్ఞతలను తెలియ జేశారు.

శాంతి కోసం మన ప్రధాని 'నరేంద్ర మోడీ' ద్వారాలు తెరిచినా, చైనా ఆ ద్వారాలు మూసేసి కయ్యానికి కాలు దువ్వుతోంది. సనాతనధర్మం ఉన్న భారత దేశంతో చెలగాటమాడుతోంది చైనా. ఒక పక్క శాంతి చర్చలే అంటూ మరో పక్క వాస్తవాధీనరేఖలు దాటుతోంది. రెండు దేశాలూ 5000 ల సంవత్సరాల చరిత్ర కలిగినవే. ఎందుకులే అని, అందుకే ప్రభుత్వం ఆచి తూచి అడుగులు వేస్తోంది. యుద్ధం జరిగితే రెండు దేశాలకు నష్టం జరుగుతుంది. చైనాకు ఆయువు పట్టు 18 నగరాలు. పారిశ్రామికంగా, ఆర్ధికంగాను వాటి మీద దెబ్బ తీస్తే ఏమీ చెయ్య లేదు. చైనా స్వీయ వినాశనం దిశగా పయనిస్తోంది అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర పొరుగు రాష్ట్రాల పట్ల కూడా సామ్రాజ్య వాదంతో వ్యవహరిస్తోంది. శక్తివంతమైన అగ్ర రాజ్యంతో శత్రుత్వం ఏ దేశానికైనా మంచిది కాదు. భారత్ కీ అది వర్తిస్తుంది. కానీ చైనా విస్తరణ వాదన తట్టుకోలేని స్థాయికి చేరుకుంది. 6వ తేదీన, 22 వతేదీన, మరల నిన్న 29 వ తేదీన చర్చలుజరిగాయి. ఓ పక్క చర్చల దారి చర్చలదే. వారి గోల వారిదే. 15న గాల్వన్ లో మనం 20 మంది సైనికులను కోల్పోతే, చైనా కూడా సైనికులను నష్టపోయింది. అయినా వాళ్లు కళ్ళు తెరవడంలేదు. ఇప్పుడు లడక్ లో చైనా సేనలకు మద్దత్తుగా పాక్ సేనలు 20,000 మంది ఉన్నారు. యావత్ ప్రపంచం ఇది గమనిస్తోంది. ఇక అమెరికా, రష్యా, ఫ్రాన్స్ సహా చాలా దేశాలు మనకి మద్దతుగా నిలబడతామంటున్నాయి. మూడు రోజుల్లోనే పసిఫిక్ మహా సముద్రం లోకి రూజ్ వెల్ట్ వార్ షిప్ కేరియర్ ను పంపారు ప్రపంచంలోనే అతి పెద్దది. చైనాలో 3 షిప్పులు కలిపినా కూడా అవదు. అమెరికా సైన్యాలను ఎదుర్కొనే దమ్ము చైనా కి లేదు. అప్పుడు 1962 నుండి ఇష్టం వచ్చినట్లు పిల్లర్ లు మార్చినా ఊరుకుంటున్నారు అనుకుంటోందేమో! మన వాళ్ళు మానసరోవరం అంటే పరాయిదేశంగా చేశారు అని ఇప్పటికీ అనుకుంటున్నారు ప్రజలు. మోడీ అవసరమైన మేరకే శాంతి చర్చలు. లేదంటే కొడితే దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవ్వ వలసిందే చైనాకి. అక్కడి వాతావరణం తట్టుకోవడం అంత సులువు కాదు దానికి తోడు ఉష్ణోగ్రతలు పడిపోతాయి. దానికి తగినట్లుగానే మన సైనికులు రాటు తేలి, అన్నిటితో సిద్దంగా ఉన్నారు. వందల సంఖ్యలో యుద్దటాంకులు కొలువుతీరాయి. వాయు మార్గంలో యుద్దనౌకలను తరలించింది భారత్. డ్రాగన్ కవ్విస్తే దీటుగా సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది!

తీగవరపు శాంతి

# అభిప్రాయ వేదిక

1. కాళేశ్వరామ్ ప్రాజెక్ట్ ఓపెనింగ్ ఫోటో చాల బావుంది. అందులో చినజీయర్ స్వామీజీని చూడడం జరిగింది. అలాగే 72వ పెళ్లి రోజు జరుపుకున్న ఆ దంపతులకు మా పాదాభివందనం. మీరు వ్రాసిన ఎడిటోరియల్ చాలా బావుంది కరోన గురించి మీరు వ్రాసింది చదివాను రాసింది నిజమే కదా! ప్రపంచం అంతా అలాగే ఉంది .

శ్రీమతి అరుణా పతంజలి, శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, శ్రీ సుబ్బా రావు ---- హైదరాబాదు. శ్రీ వీరేశ్వర రావు , శ్రీమతి కనక దుర్గ ---- ఏలూరు.

2. భువన చంద్రగారు వ్రాసే ప్రతీ కథ మళ్ళీ మళ్ళీ ఎంతో ఆలోచింప చేసేదిగా ఉంటుంది. ఈ కథ చదవాలంటే ఎక్కడికో డెప్త్ కి వెళ్లిపోతాము అనిపిస్తుంది. డా. పోచిన పెద్ది మురళీ కృష్ణ గారు వ్రాస్తున్న 'పూరీ జగన్నాధుని రథయాత్రలో భాగంగా ఏకామ్రనాథుని వృత్తాంతం బావుంది ఈ క్షేత్ర రహస్యం విపులగా వివరించారు.

శ్రీ హరినాద్ , శ్రీమతి లత---- రామవరప్పాడు . శ్రీమతి అనసూయ శ్రీ కుమార్ ---- వరంగల్ .

3. సప్త మోక్ష నగరాలలో భాగంగా మధుర గురించి కొత్త రామానందం గారు చాలా బాగా వ్రాస్తున్నారు శ్రీ సూక్తం గురించి పాలకుర్తి రామమూర్తి గారువ్రాసింది చదువుతుంటే మానసికంగా ఎక్కడికో వెడుతున్నాము అనిపించింది. చాలా బావుంది అయిపోయిందా అనిపించింది. పురుష సూక్తం గురించి కుడా వ్రాస్తే బావుంటుంది అనిపించింది.

శ్రీ ప్రసాద్, శ్రీ వరహాలరావు, శ్రీమతి వరలక్ష్మి - కాకినాడ. శ్రీమతి ప్రమీల, శ్రీ ప్రభాకర్---- ఏలూరు.

4. పాలెపు బుచ్చి రాజు గారు వ్రాస్తున్న 10వ రాష్ట్రపతి కే. ఆర్. నారాయణన్ గారి గురించి చదువుతుంటే వారి గురించి ఎన్నో విషయాలు తెలుసుకునే భాగ్యం కలిగింది అని అనిపించింది. వారి జీవితాలు వీరి ద్వారా తెలుసుకుంటున్నాము. బేక్టీరియా, విషాణువులు వల్ల వచ్చే జబ్బుల గురించి వేమూరి వెంకటేశ్వర రావు గారు బాగా వ్రాశారు. ప్రస్తుతం అందరం ఫేస్ చేస్తున్నదాని గురించి వివరంగా వ్రాసారు.

శ్రీమతి అపర్ణ, శ్రీ మధు కర్, శ్రీమతి అనంత లక్ష్మి --ముమ్మళ్ళ , శ్రీ సోమేశ్వర రావు, శ్రీమతి లత --- కొండాపూర్

5. కరోనాతో పోరు అంటూ కరోనా మీద పద్యాలు అందరు పడుతున్న శ్రమను వివరిస్తూ వ్రాశారు. ఇక ఇంద్రగంటి సుబ్బారావు గారు ఈ కరోనా, ఈ ఆధ్యాత్మికత నుండి ఒక్కసారి ప్రేమ లోకంలోకి తీసుకు వెడుతున్నారు. బావుంది .

శ్రీమతి సుష్మ , శ్రీ మల్లిక్ ---- సికింద్రాబాదు. శ్రీ వేణు, శ్రీ సత్యన్నారాయణ --- పెద్దాపురం.

6. డా. చాగంటి కృష్ణ కుమారి గారు వ్రాస్తున్న గడి -- నుడి చాలా ఉపయోగంగా అనిపిస్తోంది. కానీ చాలా కష్టంగా అనిపించి పూర్తి చేయలేక పోతున్నాము.ఆర్ శర్మ దంతుర్తి గారు వ్రాస్తున్న తెలుగు పద్య రత్నాలు శుభకార్యాలు, బంతి భోజనాలు అన్నీ చాలా బాగా వ్రాశారు. పర్య వేక్షకుని పాప భీతి చాలా బావుంది .ఈ తరం వారు అలాగే ఉన్నారు. భగవంతుడు వివేకుని లాంటి వారిని చూపిస్తాడు .

శ్రీమతి సరస్వతి, శ్రీమతి ఉష, శ్రీ సుబ్బారావు --- పిఠాపురం. శ్రీమతి అను, శ్రీ సురేష్, శ్రీమతి పల్లవి ---- రాజమండ్రి.

7. శ్రీమతి భారతీ శర్మ గారు లాక్ డౌన్ గురించి కరెక్ట్ గా చెప్పారు. మనం అర్థం చేసుకోవాడలో ఉంటుంది. నందుల ప్రభాకర శాస్త్రి గారు పట్నవాసం నుండి పల్లెటూరికి తీసికేళ్ళడం బావుంటోంది. పల్లెటూరు కబుర్లు ఎన్నో తెలుస్తున్నాయి.

శ్రీమతి పద్మజ, శ్రీమతి నాగ లక్ష్మి . శ్రీ వెంకటేష్ ----- మార్కాపురం. శ్రీ సురేష్, శ్రీ చిన్న, శ్రీమతి అన్నపూర్ణ ---- వరంగల్.

8. అల్లం రాజయ్య గారు అట్టడుగు వర్గం నుండి అంతజాతీయ స్థాయికి ఒక రచయితా ఎదగడం అంటే సామాన్య విషయం కాదు. వారి రచనలు, ముఖ్యంగా వారి ఫోటో చూస్తేనే తెలుస్తోంది. ఎంత సింపుల్ గా ఉన్నారో. తుమ్మూరి రామ్మోహన్ రావు గారు గొప్ప వ్యక్తిని పరిచయం చేశారు. ఎలక్ట్రాన్ గారు వ్రాసిన 'అందాల మెక్కితే కదా చాలా బావుంది. ప్రస్తుత సామాజిక పరిస్థితి దృష్టిలో పెట్టుకుని, ప్రజలను ఆలోచింప చేసేవిగా ఉంటాయి.

శ్రీ దుర్గా రావు, శ్రీ అచ్చి రాజు, శ్రీమతి సుశీల--- పెద్దాపురం. శ్రీమతి అన్నపూర్ణ, శ్రీ కనకారావు, శ్రీ ప్రభాకర రావు ------ పూనా.

9. ప్రహేళిక చాలా ఇంట్రెస్టుగా ఉంటోంది. చైతన్యం-పత్రిక చాలా శ్రద్ధగా, బాగా అందం గా తీర్చి దిద్దుతున్నారు .

శ్రీమతి నీలిమ, శ్రీ సుధాకర్- విశాఖపట్నం. శ్రీ పద్మారావు , శ్రీ సీతారామ్ , శ్రీమతి సీత --కర్నూల్ .

# అమరవీరులు

ఎలెక్ట్రాన్



ఒక భూకంపం, ఒక సునామీ, ఒక తుఫాను, ఒక వరద, వేలాది జీవుల్ని పొట్టన బెట్టుకొంటాయి. ఇవన్నీ ప్రకృతి విలయ తాండవాలు. ఒక అగ్ని ప్రమాదం, ఒక నౌక మునక, ఒక రైలు ప్రమాదం, ఒక విమాన ప్రమాదం, ఒక రోడ్డు ప్రమాదం వేల, వందల, పదుల్లో మానవప్రాణాలను బలి తీసుకొంటాయి. సాంకేతికపరమైన లోపాలమీదకు సాకు కారణాలు నెట్టి వేసినా, మౌలికంగా ఈ ప్రమాదాలలో స్వల్పమాత్రంగానైనా మానవ ప్రమేయం ఉంటుంది. అయితే రాజ్యవిస్తరణకోసం అధికార కాంక్షతో ఇతరుల భూమిని దురాక్రమణ చేయడమనేది ప్రపంచవ్యాప్తంగా అనేకానేకమైన యుద్ధాలకి అనాదినుంచి కారణమౌతోనే ఉంది. అయితే సాంకేతిక విజ్ఞానం కొత్త పుంతలు తొక్కడంతో మారణాయుధాల ఉత్పత్తి, విక్రయాలు, అగ్రదేశాల ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే దిశగా పయనించడంతో, దేశాలమధ్య యుద్ధాలకి బీజాలు వేస్తూ ఉండడం జరిగింది. ఏళ్లతరబడి జరిగిన ఈ యుద్ధాలలో లక్షలాది, వేలాది మంది హతులయ్యారు. అవుతోనే ఉన్నారు. ఏ యుద్ధంలో ఇరుపక్షాలలో ఎంతమంది హతులయ్యారు అన్నవి గణాంకాలు. విజయ పతాకాలు. వారికి దేశం స్మృత్యంజలిలు సమర్పించవచ్చు. క్షణికంగా ఊకదంపుడు ఉపన్యాసాలు, ఊరేగింపులు జరపవచ్చు. కానైతే దేశంకోసం అసువులు బాసిన ప్రతి సైనికుడి మృత్యువూ ఆ కుటుంబంలో ఒక విషాద గాథని సృష్టిస్తుందని విస్మరించకూడదు.

ఉత్తరాన పెట్టనిగోడల వలే హిమాలయాలు, మూడువైపులా సముద్రమున్న భారతదేశం సురక్షితం అనే భ్రమలో మన ప్రాచీనులు అలసత్వం వహించారు. అలెగ్జాండరూ, మొఘలులు ఆ హిమాలయాలద్వారానే పయనించి మన దేశాన్ని ప్రాథమిక దశలో దోచుకొన్నారు, అటుతర్వాత తురుష్కులు సామ్రాజ్య స్థాపన చేశారు. డచ్, ఫ్రాన్స్, ఆంగ్లేయులు వర్తక వ్యాపారాలు సాగించే మిషతో నౌక యానాలు చేసి దేశంలో అడుగులు పెట్టి, కొన్ని ప్రాంతాలని ఆక్రమించారు. అటుతర్వాత బ్రిటిష్ వారు దేశంలో అధికభాగాన్ని స్వాధీనపరుచుకొని సామ్రాజ్యాన్ని స్థాపించారు. వ్యతిరేకత నెలకొని హిందూదేశపు రాజస్థానాలు సంఘటితంగా పోరు సలపక పోవడం మూలాన ఆంగ్ల పాలన సుస్థిరమైపోయింది. సిపాయిల తిరుగుబాటు, ఝాన్సీరాణి వీరోచితమైన పోరాటాలు దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకురాలేకపోయాయి. గాంధీజీ శాంతి సమరం కొనసాగించాడు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం భారత్ ని వదిలి వెళ్ళే ఉద్దేశ్యంలో ఉందని అవగాహనకొచ్చినప్పుడు జిన్నా మడతపేచీ పెట్టడంతో, నెహ్రూలో పదవీ కాంక్ష పెరగడంతో ఆంగ్లేయులకు ఒక సువర్ణావకాశం లభించింది. కుటిల రాజకీయంతో దేశవిభజన చేసి, స్వాతంత్ర్య ప్రదానం చేసి దేశం వదిలి వెళ్లారు. అంతవరకూ ఉత్తరసరిహద్దు మాత్రమే ఉన్న దేశానికి తూర్పు పాకిస్తాన్, పశ్చిమపాకిస్తాన్ సరిహద్దులు నెలకొనడంతో స్వాతంత్ర్యానంతర భారతదేశం ఇబ్బందిల్లో పడింది, పడుతోనే ఉంది. సరిహద్దు అతిక్రమణలు చైనా, పాకిస్తాన్ లు ఒక పథకం ప్రకారం కొనసాగిస్తోనే ఉన్నాయి. చిన్నా, పెద్ద సంఘర్షణలు, మధ్యస్థాయి యుద్ధాలు జరుగుతోనే ఉన్నాయి. సైనికులు హతమౌతోనే ఉన్నారు.

లడాఖ్ ప్రాంతంలో ఇటీవలే

చైనాతో జరిగిన సంఘర్షణకి కొంత సంక్షిప్తమైన నేపథ్యం తెలపడం అవసరం.

బ్రిటీషు వారు పరిపాలనలో ఉన్నప్పుడు 1914 లో జరిగిన సిమ్లా సమావేశంలో జరిగిన అంగీకరణ పత్రంలో టిబెట్, ఈశాన్య భారత్ మధ్య సరిహద్దు రేఖని నిర్ణయించడం జరిగింది. అది భారత చైనా మధ్య అధికారపూర్వకమైన, న్యాయబద్ధమైన సరిహద్దు రేఖాగా నిలిచింది. దీనిని మెక్మహోన్ సరిహద్దురేఖగా పిలిచేవారు. అయితే ఏ విధమైన రాష్ట్ర ప్రతిపత్తి లేని టిబెట్ కు ఒప్పందాలు చేసే అర్హత లేదని, అందువలన మెక్మహోన్ సరిహద్దురేఖని తాము గుర్తించలేమనీ మడతపెచీలు పెట్టి 1962 లో చైనా చొరబాటు ప్రారంభించింది. మన భాగంలో సరైన రోడ్లు లేక, ఆయుధ సంపత్తి లేక, సైన్యానికి ఆహార సరఫరాలు లేక చైనా చొరబాటును నిలవరించ లేకపోయింది..

స్వాతంత్ర్యానంతరం నెహ్రూ విదేశాంగ విధానం దెబ్బతింది. అలీన సిద్ధాతం, పంచశీల సూత్రాలు, హిందీ చీనీ భాయిభాయి అంటూ శిరోకాంతిచక్ర సాధనకై చేసిన ప్రయత్నాలు 1962 లో చైనా తో జరిగిన యుద్ధంలో ఎందుకూ కొరగాకుండా పోయాయి. అలీన సిద్ధాంతమంటూ చేతులు కట్టుకొని కూర్చోడం వల్ల అగ్రదేశాలు మన దేశాన్ని సమర్ధించడానికి ముందుకు రాలేదు. రష్యా, అమెరికాలు ఆయుధవ్యాపారంలో ప్రయోజనాలు ఆశించి తమవంతు రాజకీయాలు తాము ఆడాయి. ఇక్కడ రాజాజీ(స్వాతంత్ర్యానంతర ప్రథమ గవర్నర్ జనరల్ రాజగోపాలచారి) ఉవాచ చెప్పుకోవలసిన అవసరం ఉంది. ప్రతి ఇంటికీ పొరుగువాడు శత్రువు. ఇరుగుపొరుగులు సదా శాంతియుతంగా ఉండగలరనేది ఒక భ్రమ మాత్రమే! చైనా, పాకిస్తాన్ లు దీనికి నిదర్శనం. 1962 లో చైనా టిబెట్ ని స్వాధీనం చేసుకొంది. అప్పుడు జరిగిన ఒప్పందంలో వాస్తవాధీన సరిహద్దురేఖ(LAC- line of actual control) ) అని ఒక ఒప్పందం చేసుకొని కాస్త ఉపశమించారు. ఈ సరిహద్దురేఖ హిమాలయాల్లో మెలికలు తిరుగుతూ దాదాపుగా 2200 ల మైళ్ళు ఉంటుంది. ఈ వంపుల్లో, మెలికల్లో అనుకూలమైన ప్రాంతాలని స్వాధీనం చేసుకోవాలని చైనా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే ఇదివరకులా కాకుండా భారత్ సరిహద్దుకీవల భద్రతాదళాల్నిమోహరించడంతో చైనాకు మన ప్రతిఘటన ఎదురౌతోంది. అటువంటి సంఘటనలలో ఒకటైనది 2020లో జూన్ 15 వ తారీఖున ఇరుపక్షాలమధ్య జరిగిన సంఘర్షణ. మన దేశపు సరిహద్దుకీవల పటిష్టమైన రోడ్డు వేయడం జరుగుతోంది. మధ్యలో గాల్వాన్ నదిమీద వంతెన నిర్మాణం జరిగింది. దీనితో మన సైనిక వాహనాల రవాణా సౌకర్యం అభివృద్ధి చెందింది. ఇది చైనాకి కంటక ప్రాయంగా కనబడుతోంది. మన భద్రత దళాల గస్తీలో జూన్ 15 రాత్రి లడాఖ్ లోని గాల్వాన్ లోయలో చైనీయుల చొరబాటు కనబడింది. జూన్ ఆరో తారీఖున జరిగిన స్థానిక ఒప్పందాన్ని చైనా దళాలు విస్మరించి మన భూభాగంలో చొరబడ్డంతో, తిరిగి వెళ్లిపొమ్మని మన దళాలు హెచ్చరించడం జరిగింది. మన భద్రతాదళాలకి అదనపు దన్ను రావడానికి రెండు మైళ్ళదూరంలో ఉన్న సైనిక శిబిరంనుంచి రావాలి. చైనా వందలాది మందితో పర్వత శిఖరాలమధ్య, ముందే వ్యూహరచన చేసిన ఒక పథకం ప్రకారం ఆకస్మిక దాడి చేయడం జరిగింది. అయితే యిది తుపాకులతో కాకుండా ఒక దొమ్మీలా జరిగింది. రాళ్ళతోటీ, ఇనప కడ్డీలతోటీ, మేకులు గుచ్చిన కర్రలతో, గడ్డకట్టే చలిలో, 15,000 అడుగుల ఎత్తున పర్వతశిఖరాల మధ్య, రాత్రివేళ జరిగింది. మన దళాల కమాండర్ ని వాళ్ళు పర్వత శిఖరం నుంచి లోయలోకి తోసివేసి చంపారు. ఇరువైపులా చాలామంది గాయపడ్డారు. మన సైనికులు 20 మంది మరణించగా, చైనీయులు నలభైదాక మరణించారని అంచనా. చైనా తమ గణాంకాలను ఎప్పుడూ వెల్లడి చేయదు. కరోనా విషయంలో జరిగిందదే. అయితే సరిహద్దువద్ద శాంతియుత ప్రవర్తనకు

అంగీకరించిన నియమాలకు విరుద్ధంగా చైనా మూకుమ్మడిగా సంఖ్యాబలంతో విరుచుకు పడి చేసిన దాడిలో 20 మంది మన సైనికులు వీరమరణం చెందారు. వారి సంక్షిప్త వివరాలు దిగువున యివ్వడం జరిగింది.

## కల్నల్ బిక్కుమళ్ల సంతోష్ బాబు (37): సూర్యాపేట, తెలంగాణ.

16 వ బిహార్ రెజిమెంట్ దళాధిపతి సంతోష్ బాబు సౌమ్యుడు.



దిగువస్థాయి వ్యక్తులను కూడా ఎంతో ఆదరాభిమానాలతో చూసేవాడు. కోరుకొండ సైనిక్ స్కూలులో విద్యాభ్యాసంచేసిన సంతోష్ బాబు నేషనల్ డిఫెన్స్ ఎకడమీలోనూ, ఇండియన్ మిలిటరీ అకాడమీలోనూ మంచి ర్యాంకులతో ఉత్తీర్ణుడయ్యాడు. సైన్యంలో చేరిన లగాయతూ కఠోర క్రమశిక్షణ నియమాలను పాటిస్తూ అంచెలంచెలుగా యుక్తవయసులో నే కల్నల్ హోదాకి ఎదిగాడు. అతనికి హైదరబాద్ సేనాస్థావరంలోకి బదిలీ అయినా, విధినిర్వహణలో లడక్ వెళ్ళి బిహార్ రెజిమెంట్ లో చేరాడు. అతని భార్య సంతోషి. కుమారులు అనిరుధ్ , అబిజ్ఞలు. ఇద్దరూ స్కూలు విద్యార్థులు. అతని కుటుంబం ఢిల్లీలో నివసిస్తోంది. సంతోష్ బాబు తరచుగా స్కూలు అధ్యాపకులను పలకరించేవాడనీ, విద్యార్థులకు అతను ఆదర్శప్రాయుడనీ అతని మరణం దేశానికే నష్టం కలిగించిందనీ కోరుకొండ సైనిక్ స్కూలు ప్రిన్సిపాల్ చెప్పడం జరిగింది.

## దీపక్ కుమార్ సింగ్, (31) ఫర్హాద గ్రామం, రేవా,మధ్యప్రదేశ్.



దీపక్ భారత్ సేనలో చేరి దరిదాపుగా 8 సంవత్సరాలైంది. 2019 నవంబరులో వివాహమైంది. 2020 మార్చిలో జరిగే హోళీ పండుగకు ఇంటికి వచ్చాడు. త్వరలోనే తిరిగి వస్తానని డ్యూటీ చెయ్యడానికి తిరిగి వెళ్లిపోయాడు. తండ్రి గజరాజ్ సింగ్ వ్యవసాయదారుడు. తనకుమారుని పార్థివ శరీరం త్రివర్ణపతాకంలో చుట్టబడి వస్తుందని కలలోకూడా ఊహించలేదు. అంత దుఃఖం లోనూ తన కుమారుడు దేశ సేవలో అసువులు కోల్పోవడం గర్వంగా ఉందని చెప్పుకొన్నాడు. దీపక్ అంత్య క్రియలకి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మాజీ ముఖ్యమంత్రి కమలనాథ్ హాజరయ్యారు.

## నాయక్ సుబేదార్ సత్నామ్ సింగ్(41) గురుదాస్ పూర్.

బుధవారం నాడు గురుదాస్ పూర్ పోలీసులు వెళ్ళి భోజ్ రాజ్ గ్రామంలోని సత్నామ్ సింగ్ ఇంటికి వెళ్ళి, అతని మరణవార్త కుటుంబసభ్యులకు తెలియజేశారు. అంతకు క్రితం వారికి సత్నామ్ సింగ్ నుంచి ఏ విధమైన సమాచారం లేకపోవడం, చైనా భారత్ ల మధ్య సంఘర్షణ జరు-

గుతోన్నట్టు మీడియాలో వార్తలు రావడం కుటుంబ సభ్యులను ఆందోళన పరిస్థితిలోకి నెట్టివేసింది. అంతకు ముందు సెలవు మీద వచ్చిన సత్నామ్ నెలక్రితం లడాఖ్ వెళ్ళాడు. 'మా అన్న మా కుటుంబంలోంచి సైన్యంలో చేరిన మొదటి వ్యక్తి. 1995 లో సైన్యంలో చేరాడు. నేనుకూడా అదే స్ఫూర్తితో సైన్యంలో చేరాను,' అన్నాడు హైదరబాద్ సైనిక స్థావరంలో పనిచేస్తున్న సత్నామ్ సోదరుడు సుఖ్ చైన్ సింగ్. సత్నామ్ సింగ్ భార్య జస్విందర్ కౌర్. కూతురు సందీప్, కుమారుడు ప్రభ్జోత్. ఇద్దరూ క్లాసు 12 చదువు తున్నారు. ఆ గ్రామ సర్పంచ్ అన్న మాటలు. 'ఇంతకు మునుపు కాశ్మీరులో పోస్టింగ్ వచ్చినప్పుడు చాలా



ఆదుర్దాపడ్డాం. ఇప్పుడు చైనా సరిహద్దు పోస్టింగ్ మహాదారుణమనిపిస్తోంది.'

## హవల్దార్ కె. పళని (40) మదురై,తమిళనాడు.

పళని తన 18వ సంవత్సరంలో భారత సేనలో చేరాడు. పళని తమ్ముడు ఇడయాకాణి కూడా సైనికుడే. తన అన్నగారు చిన్నతనంలో చాలా కష్టపడ్డాడనీ, సేనలో చేరిన తర్వాత ఎంతో శ్రమించి పనిచేసాడని, అన్నగారి ప్రభావం మూలనే తానూ సైన్యంలో చేరాననీ తెలియజేశాడు. పళని మరణానికి రెండు రోజులు ముందు భార్య వనతీ దేవితో మాట్లాడాడు. 'తను సరిహద్దు ప్రాంతానికి వెడ్తున్నట్లు, కొన్ని రోజులవరకూ తిరిగి మాట్లాడ్డం కుదరదనీ, బెంగపెట్టుకోవద్దని' అన్నాడని వనతీ దేవి వాపోయింది. పళనికి పదేళ్ళ కుర్రవాడు, ఎనిమిదేళ్ళ అమ్మాయి ఉన్నారు. అతని భార్య, పిల్లలు రామనాథపురం దగ్గరలో ఉంటారు. పళని తండ్రి కలిముత్తు తన కుమారుడు ఇల్లు కట్టుకొన్నాడని, సైన్యం వదిలి తిరిగి వచ్చేయ రాదా అంటే పళని సుముఖుడు కాలేదనీ, ఇన్ని సం




వత్సరాల సర్వీసుని కుమారుడు వృథా చేసుకోవడమెందుకని తన్ను తానే సమాధాన పరుచుకొన్నానని చెప్పాడు.

## హవల్దార్ బిపుల్ రాయ్ (35) మీరట్ సిటీ

పశ్చిమ బెంగాల్ లోని ఆలీపూర్ద్వార్ బిపుల్ రాయ్ స్వగ్రామం. మీరట్ సైనిక స్థావరంలో పని. అతనికి భార్య, అతిచిన్న వయసు కూతురు ఉన్నారు. మీరట్లో నివాసం. తండ్రి బీరేన్ రాయ్ వ్యవసాయదారుడు. 'పదవి విరమణ చేసి స్వగ్రామం వచ్చేద్దామనుకొన్నాడు. ఇప్పుడు కుమారుడి మృతదేహం వస్తోంది! అయితే దేశంకోసం ప్రాణత్యాగం చేసిన నా కుమారుడి జన్మ ధన్యమైంది!' అని కంట తడిబెట్టుకొని చెప్పాడు.



## సిపాయి రాజేశ్ ఒరంగ్ (26), బెల్గోరియా, బీర్ భూమ్, పశ్చిమ బెంగాల్

సుభాష్ ఒరంగ్ పశ్చిమ బెంగాల్ బీర్ భూమ్ జిల్లాలోని బెల్గోరి-యా గ్రామంలో ఆదివాసీ వ్యవ-సాయదారుడు. అతని ముగ్గురి కొడుకుల్లో రాజేశ్ పెద్దవాడు. సుభాష్ ఓరాంగ్ అనారోగ్యంతో మంచం పట్టి ఉన్నాడు. రాజేశ్ గ్రాడ్యుయేషన్ పూర్తికాకుండానే చదువు వదిలేసి 2015 లో భారత సేనలో చేరాడు. కుటుంబమంతా రాజేశ్ మీదనే ఆధారపడిఉంది. సుభాస్ మే నెలలో సెలవుమీద స్వగ్రామం వెడదామనుకొన్నాడు కానీ లాక్ డౌన్ అడ్డంకి రావడంతో వెళ్లలేకపోయాడు. మేలో అతని వివాహం జరగాల్సి ఉంది.



## సిపాయి కుందన్ కుమార్ ఓజా (28) సాయిబ్ గంజ్

డిహారి గ్రామవాసి అయిన ఆకాశ్ పాఠక్, ఓజా కజిన్ బ్రదర్. వారి-ద్దరూ కలిసి చవుకొన్నారు. ఓజా ఎన్‌సిసి లో ఎంపిక అయ్యాడు. పాఠక్ ఎంపిక కాలేదు. భారత సేనలో ఓజాకి మొదటి ప్ర-యత్నంలోనే 2011 లో ప్రవేశం లభించింది. ఓజా సన్నిహితు-ల్నందర్నీ సైన్యంలో చేరవలసిం-దిగా ప్రోత్సహించేవాడు. మొదటి యత్నంలో సైన్యంలో చేరలేని వారికి ఏ వృత్తిలో ఉన్నా దేశసేవ చేయవచ్చని ఉత్సాహపరిచేవా-డు. కుందన్ కుమార్ ఓజాకు 2020 మే 31 న అంటే మర-ణానికి ముందు 15 రోజుల క్రితం కూతురు పుట్టింది. కరోనా లాక్ డౌన్ తర్వాత జులై పదో తారీఖున సాహెబ్ గంజ్ వెడదామనుకొ-న్నాడు. ఓజా తన కజిన్ బ్రదర్ ఆకాశ్ పాఠక్ తో 'కొడుకుపుట్టినా, కూతురుపుట్టినా ఘనంగా వేడుక చేసుకొందామని' చెప్పాడు. పాఠక్ కి ఓజా లడాఖ్లో ఉన్నాడని తెలిసినా, సరిహద్దు గస్తీలో ఉన్నా-డని తెలియదు. ఓజా మరmణ-వార్త విన్నబాలింతరాలైన భార్య ఉలుకూ, పలుకూ లేకుండా మౌన రోదనలోకి దిగిపోయింది.



## సిపాయి గణేశ్ రామ్ కుంజమ్ (28)

గణేశ్ సోదరులు ముగ్గురిలోనూ పెద్దవాడు. స్కూలు విద్యా భ్యాసం ముగిసిన తర్వాత 2011 లో మొదటి ప్రయత్నంలోనే సైన్యం లో చేరాడు. అతనికి సైన్యంలో చేరాలని చాలా బలీయమైన కోరి క ఉండేదని అతని తండ్రి యిత్వా రీరామ్ కుంజుం చెప్పడం జరిగిం ది. కంకెర్ మండలంలోని గిధాలి గ్రామవాసులు ఆదివాసుల సంత తికి చెందినవారు. వారు వ్యవసా యం సాగించేవారు. పెద్దకుమా-రులను సైన్యంలోకి పంపడం వారికి ఓ రివాజులా ఉంటుంది. సేనలో చేర్పించడం తప్పించి మిగిలిన వ్యాపకాలకి అర్హత సం-పాదించడం ఖర్చుతో కూడిన పని. అందుకనే భారతీయసేనలో అవకాసంకోసం ఎదురుచూస్తూ ఉంటాం అన్నాడు గణేశ్ తండ్రి.

గణేశ్ 2020 జనవరిలో తన వివాహపు నిశ్చితార్థానికి వెళ్ళాడు. కానీ దేశసేవకి అంకితమై తిరిగి-రాని లోకానికి వెళ్లిపోయాడు.



### సిపాయి అంకుష్ థాకూర్ (21) కరోహ్త, హామీర్పూర్, హిమాచల్ ప్రదేశ్.

అంకుష్ 2018 లో భారత సేన దళంలో చేరాడు. పంజాబ్ రెజిమెంట్ లో నియుక్తుడు. అంకుష్ తండ్రి అనిల్ కుమార్, తాతా ఇద్దరూ సైనికులే. విదేశాలకు వెళ్లాలనుకొన్నకోరికను పక్కకు నెట్టి, అంకుష్ కూడా వారి అడుగు జాడల్లోనే సైన్యంలో చేరాడు. అంకుష్ కి నియుక్త ఆఫీసరుగా ఎదగాలన్న ఆశతో శిక్షణాసమయంలో కూడా సంబంధిత పుస్తకాలనెన్నిటినో తీసుకుపోయాడు. అతను శిక్షణ పూర్తిచేసుకొని సైన్యంలో అడుగు పెట్టాడు. అతను సైన్యంలో చేరిన తర్వాత మొదటిసారిగా ఇంటికి వెళ్లాలని అనుకొన్నాడు. ఇంట్లో వేడుక సంబరాలకి తయారీలు చేస్తున్నారు. అంకుష్ సైనిక యూనిట్ ని గాల్వాన్ కి తరలించడంతో, అక్కడికి ఉత్సాహంతో వెళ్ళి, పాశికమైన చైనా వారి కుతంత్రపు దాడిలో ప్రాణాలు కోల్పోయాడు.



### సిపాయి గురుబిందర్ సింగ్ (22) తోలవాలా, సంగ్రూర్ జిల్లా,పంజాబ్

తొమ్మిది నెలలక్రితం గుర్బిందర్ వివాహ నిశ్చితార్థం కోసం స్వగ్రామమైన తోలావాలాకి వెళ్ళాడు. వివాహపు తేదీ మట్టుకు నిర్ణయం కాలేదు. తోలావాలా గ్రామంనుంచి 30 కుటుంబాలనుంచి యువకులు సైన్యంలో ఉన్నారు. గుర్బిందర్ 2018లో సైన్యంలో చేరాడు 'మాది సైనిక గ్రామం!' అని గ్రామ సర్పంచ్ గర్వంగా చెప్పుకొంటాడు. గుర్బిందర్ మరణవార్త విన్నరోజు ఆ గ్రామంలో పొయ్యి వెలగలేదు. ఆ ఊరి యుద్ధ సైనికులలో ఇతనిదే మొదటి మరణం.



### సిపాయి గురుతేజ్ సింగ్(23)

వీర్సా సింగ్ అనే వ్యవసాయదారుడి ముగ్గురు కుమారులలో గురుతేజ్ ఆఖరివాడు. మాన్సాలోని అబ్బాయిలూ, అమ్మాయిలూ విదేశాలకి పోవాలని ఆలోచిస్తారు. గురుతేజ్ కూడా అవే కలలు కన్నాడు. క్లాస్ 12 తర్వాత IELTS(International English Language Testing System) పరీక్షకూడ పాసయ్యాడు. ఎందుకో అతనికి భారతసైన్యం లో చేరాలనిపించింది. సైన్య ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణుడై 2018 డిసెంబరు లో భారత సేనలో ప్రవేశించాడు. గురుజీత్ బాబాయ్ గుర్మైల్ సింగ్ కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నాడు. 'పదిరోజుల క్రితం గురు తేజ్ తో మాట్లాడాను. ఈ రోజు చైనా వారితో పోరాడుతూ మరణించాడన్న దుఃఖ వార్త వింటున్నాను. చైనావాడికి ఇది మొదటి అలవాటు కాదు. వాడిది ఎప్పుడూ వెన్నుపోటే!' అని గుర్మైల్ చెప్పాడు.




## సిపాయి కుందన్ కుమార్(30) అరన్ గ్రామం, సహర్సా, బీహార్



కుందన్ కుమార్ 2012 లో సైన్యంలో చేరాడు. 'నాభర్త సెలవు మీద వచ్చి జనవరి 27 న తిరిగి డ్యూటీలో జాయినయ్యాడు. జూన్ తొమ్మిదిన నేను చివరిసారిగా మాట్లాడినప్పుడు కులాసాగా ఉన్నాననే చెప్పాడు కాని అక్కడి పరిస్థితులను గురించి ఏ మాత్రమూ చెప్పలేదు.తన తల్లికి క్షేమ సమాచారం చెప్పమన్నాడు,' అని కుందన్ కుమార్ భార్య బేబీ దేవి (26) చెప్పింది. వారికి 5, 3 సంవత్సరాల వయసుసు కల ఇద్దరు కుమారులు. కుందన్ కుమార్ తండ్రి నిమేంద్ర యాదవ్ తన కుమారుని త్యాగం వ్యర్థం కాకూడదని ఆశిస్తున్నానన్నాడు.

## హవల్దార్ సునీల్ కుమార్ (37) తారానగర్, పాట్నా బీహార్.



సునీల్ కుమార్ 2002 లో భారత సేనలో చేరాడు. అతని పెద్దన్న అనిల్ కుమార్. పదవీ విరమణ పొందిన సైనికుడు. 'తమ్ముడి మరణవార్త మమ్మల్ని దిగ్భ్రాంతికి లోనూ చేసింది. అయితే అతని త్యాగం మాకు గర్వకారణంగా ఉంది.' అన్నాడు. కుమార్ భార్య రిక్కీ దేవి ఏడునెలలక్రితం సునీల్ ఇంటికి వచ్చినప్పుడు తామందరూ ఎంతో ఆనందపడ్డారని చెప్పింది. వారికి ముగ్గురు సంతానం. ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి. కుమార్ తండ్రి వాసుదేవ్ సింగ్ తారానగర్ గ్రామంలో కిరాణా దుకాణం నడుపుతున్నాడు.

## సిపాయి జయ కిశోర్ సింగ్ (26) చక్ఫతా గ్రామం, వైశాలి, బీహార్



వాళ్ళ తల్లిదండ్రుల నలుగురి సంతానంలో రెండవ వాడు జయ కిశోర్. అన్న నంద్ కిశోర్ సింగ్ CRPF లో జవాను. తండ్రి కపూర్ సింగ్ వ్యవసాయదారుడు. జయ కిశోర్ ఫిబ్రవరిలో తన స్వగ్రామం వెళ్ళాడు. కుటుంబ సభ్యులు అతనికి కన్యాన్వేషణలో ఉన్నారు. జయకిశోర్ స్నేహితులను కూడా సైన్యంలో చేరమని ప్రోత్సాహకపు కబుర్లు చెప్పేవాడు. 'అతని త్యాగం మాకు గర్వకారణమే అయినా, మనదేశం తగిన రీతిగా చైనాకి బుద్ధి చెప్పాలి!' అని అతని బంధువొకతను అన్నాడు.

## సిపాయి గణేశ్ హన్స్డా (21) బహర్గొరా, తూర్పు సింఘ్ భూమ్, ఒడిస్సా.

వారం రోజుల క్రితం సోదరుడు దినేష్ తో ఫోన్లో మాట్లాడాడు గణేశ్. తనో క్లిష్టమైన, ఉద్రిక్తమైన స్థావరంలో ఉన్నాడనీ, ఆందోళన వద్దు అని క్లుప్తంగా మాట్లాడి ఫోన్ కట్ చేసేశాడు. దినేష్ తాము పేదరికంలో పెరిగారని చెప్పాడు. “ నా చదువు మానేసి కూలిపనులకు వెళ్ళాను. సైన్యంలో చేరుదామనుకొన్న నా కోరికను చంపుకొని గణేశ్ ను సైనికుడిగా మార్చడానికి ఎంతో ప్రయాస పడాల్సి వచ్చింది. పలు రుణాల్ని తీసుకోవాల్సి వచ్చింది,' అని వాపోయాడు. గణేశ్ 2018 లో సైన్యంలో చేరాడు. తొమ్మిది నెలలకాలంలో కొన్ని రుణాల్ని తీర్చకలిగారు. ఆనతి కాలంలోనే తమ కష్టాలు తీరిపోతాయన్న ఆశలు చిగురిస్తోన్నప్పుడు అశనిపాతంలా గణేశ్ మరణవార్త చేరింది. ఒక బల్ల మీద అతని ఫోటోని ఉంచి అతని పార్థివ దేహంకోసం కుటుంబ సభ్యులు ఎదురుచూశారు.



## సిపాయి చందన్ కుమార్ (23) గ్యాన్ పూర్, భోజ్పూర్ జిల్లా, బీహార్

చందన్ కుమార్ వివాహం మే నెలలో జరగాల్సి ఉంది. అతని ముగ్గురు అన్నగార్లూ సైనిక దళం లో ఉన్నవారే. చందన్ తండ్రి హృదయానంద్ Home Guards లో ఉండిపదవీ విరమణ పొందాడు. తన కొడుకు చేసిన త్యాగం వృథా పోకూడదని అన్నాడు.



## నాయక్ సుబేదార్ మన్ దీప్ సింగ్ (38) పంజాబ్

మన్ దీప్ 1997 లో సైన్యంలో చేరాడు. కుటుంబానికి ఆతడొక్కడే ఆధారం. సెలవుమీద వెళ్ళిన మన్ దీప్ లాక్ డౌన్ కారణంగా పాటియాలలో తన కుటుంబంతో ఉండిపోయాడు. ప్రయాణాలపై నిర్బంధం ఎత్తి వేసిన వెంటనే లడాఖ్ వెళ్ళిపోయి డ్యూటీలో చేరాడు. లడాక్ లోని నెట్ వర్క్ పరిమితుల కారణంగా, మన్ దీప్ సింగ్ చివరి మాటలు అతని భార్యకి వినిపించలేదు. కూతురు మెహక్ ప్రీతి కౌర్ (15), కుమారుడు జోబంప్రీత్ సింగ్ (12) పాటియాలా సైనిక్ స్కూల్లో చదువుతున్నారు. మన్ దీప్ ఆర్థిక పరిస్థితుల కారణంగా సన్యంలో చేరాల్సి వచ్చిందని ఏప్రిల్ లో పదవీ విరమణ చేసిన అతని కజిన్ కెప్టెన్ నిర్మల్ సింగ్ చెప్పాడు.



## సిపాయ్ చంద్రశేఖర్ ప్రధాన్ (28) బీర్ పంగ గ్రామం , కంధమల్ జిల్లా, ఒడిశా

చంద్రశేఖర్ తండ్రి కరుణాకర్ ప్రధాన్ చిన్నపాటి ఆదివాసీ రైతు. చంద్రశేఖర్ 2014 లో భారత్ సేనలో చేరాడు. అతనే కుటుంబంలో ముఖ్య సంపాదనాపరుడు. 'నా బిడ్డ మరణం తీరని వ్యథ కలిగించినా మాతృదేశం కోసం తన ప్రాణాలను ఒడ్డి పోరాడడం మాకు గర్వకారణం' అన్నాడు చంద్రశేఖర్ తండ్రి.



## నాయిక్ సుబేదార్ నూడూరాం సొరేన్ (43) , రాయ్ రంగాపూర్, మయూర్భంగ్ జిల్లా ఒడిశా



రాయ్ రంగాపూర్ కాలేజీలో క్లాస్ 12 చదివిన తర్వాత నందురామ్ 1997 లో సైన్యంలో చేరాడు. నూడూరాం సంతాల్ ఆదివాసీ. అతను కుటుంబ సభ్యులందరికీ ప్రేమ పాత్రుడు. నందూరాం కు భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. భర్త మరణ వార్త విని ఆమె తట్టుకోలేదని ముందుగా ఆకబురు దాచిపె- ట్టారని నూడూరామ్ సోదరుడు చెప్పాడు.

## సిపాయి ఆమన కుమార్. సుల్తాన్పూర్. సమష్టిపుర్ జిల్లా ,బీహార్



అమన్ కుమార్ నలుగురు సంతానంలో రెండవ వాడు. తరువాత ఇద్దరు సోదరులు , ఒక సోదరి. అమన్ కుమార తండ్రి సుధీర్ సింగ్ చిన్నపాటి వ్యవ- సాయ దారుడు. 'త్యాగధనులైన మా కుమారునితో బాటు ఇతర ధీర సైనికులందరూ మాకు గర్వ- కారణం' అన్నాడు అమన్ తండ్రి.

ముగింపు:

వీరి సంక్షిప్త గాధలు పరిశీలిస్తే అందరూ నలభైమూడు-ఇరవై సం- వత్సరాల మధ్యలోనే. అధికశాతం కర్షకుల పుత్రులే. కుటుంబాలు వీరిమీద ఆధారపడినవే. పేదరికం వారిని సైన్యంలోకి వెళ్ళేటట్లు ప్రోత్సహించింది. కొంతమంది బ్రహ్మచారులు మొగ్గలుగానే రాలి- పోయారు. కొన్ని కుటుంబాలు, గ్రామాలు సైనికవృత్తినే కులవృత్తిగా ఆలింగనం చేసుకొన్నారని అనిపించక మానదు. ధర్మచింతన లేశ- మాత్రమూ లేని సరిహద్దు దేశాల కుట్రపూరితమైన దురాక్రమణలూ, ఆకస్మిక ఆటవిక దాడులూ మన సైనికులను పొట్టన పెట్టుకొంటూ- నే ఉన్నాయి. ఈ యిరవై మందేకాదు, స్వాతంత్ర్యానంతరం జరిగిన ఎన్నో సంఘర్షణలలో, యుద్ధాలలో ఎంతోమంది ధీర, వీర సైనికులు దేశరక్షణలో అమరులైయ్యారు. దేశప్రజలు వారికి కృతజ్ఞతలు తెలుపు- కోవడానికి మాటలు చాలవు. ఈ, ఆ- అమరవీరులందరికీ చైతన్యం మాసపత్రిక యాజమాన్యం తరఫున, రచయితల తరఫున, పాఠకుల తరఫున శ్రద్ధాంజలి సమర్పిస్తోంది. వారి వారి కుటుంబాలకు సాను- భూతిని ప్రకటిస్తోంది.

# ఆలోచించండి

## భువనచంద్ర



వరలక్ష్మికి పరిశుభ్రత ఎక్కువ. కడిగినదాన్నే కడుగుతుంది. తుడిచినదాన్నే తుడుస్తుంది. "అదేమిటమ్మా ... అంత చాదస్తమా" అంటే, "మా పుట్టింటివాళ్ళు నిప్పుల్ని కూడా కడుగుతారు తెలుసా?" అని కయ్యానికొస్తుంది. ఎంత పరిశుభ్రతో అంత నోటి దురుసుతనం. దాంతో వరలక్ష్మి భర్త ముకుందం పాట్లు చెప్పనలవి కాదు.

నెలలో కనీసం పాతిక రోజులపాటు పూజలూ, వ్రతాలూ, ఉపవాసాలూ, మౌనవ్రతాలూ. ఆఫీసుకి వెళ్ళే టైంకి వంటలు కావు. కేరేజీ తీసుకెళ్ళాం అంటే రెడీ కాదు. తీసుకెళ్ళకపోతే గోల. ఏంచెయ్యాలో తెలీక పిచ్చెక్కుతోంది ముకుందానికి. ఆల్మోస్ట్ రోజూ ఆఫీసుకి లేటే.

పోనీ చదువుకోనిదా అంటే అదేమీలేదు. బీ.కామ్ చదివింది. ఫస్ట్ క్లాస్ కూడా తెచ్చుకుంది.

"ఏమిటోయ్ అల్లుడూ, ఎలా వున్నావ్?" ఆఫీసునుంచి వచ్చిన ముకుందరావుని పలకరించారు మావగారైన అప్పారావుగారు. అప్పారావుగారూ, ముకుందం తండ్రి ఆదినారాయణా రైల్వేలో పనిచేశారు. అలాగని రెండు కుటుంబాల మధ్య భీకరమైన స్నేహ సంబంధాలేమీ లేవు. కొంచెం చనువు మాత్రం వుంది. ఆదినారాయణ ఎప్పుడూ రైల్వే క్వార్టర్స్ లో వుండేవాడు కాదు. ఎప్పుడూ బైటే. దాంతో వరలక్ష్మి వ్రతాల గురించి ముకుందానికి తెలిసే అవకాశమే లేకుండాపోయింది.

"బావున్నానండి" బలవంతాన నవ్వు ముఖానికి పులుముకుని అన్నాడు. అది అప్పారావు దృష్టిని దాటిపోలేదు.

"ఇదిగో వరాల... అల్లుడికి మాంచి కాఫీ పట్రా" కూతురికి పురమాయించాడు అప్పారావు.

"హూ... నా యింట్లో నాకు మర్యాదలా" గొణుక్కున్నాడు ముకుందం.

"వస్తున్నా నాన్నా.." అతి వినయంగా అన్నది వరలక్ష్మి.

ముకుందం కాళ్ళూ చేతులూ కడుక్కుని, లుంగీ కట్టుకుని హాల్లోకి వచ్చాడు. రెండు నిముషాల్లో వరలక్ష్మి కూడా వచ్చింది... మూడు కాఫీ గ్లాసులు ఓ ట్రేలో పెట్టుకుని.

"అబ్బా... ఘుమఘుమలాడిపోతోందనుకో" ఓ గ్లాసందుకుంటూ అన్నాడు అప్పారావు. చిన్నగా నవ్వినట్టు ముఖం పెట్టాడు ముకుందం. వరలక్ష్మి వంటలు బాగానే చేస్తుంది. ఏ వ్రతాలూ, నోములూ లేనప్పుడు. అవి వుంటే, ధ్యాసంతా వాటిమీదే గానీ వంటమీద వుండదు. కాఫీలయ్యాయి.

"ఏమీ లేదోయ్... మీ అత్తగారు లక్ష వత్తుల నోమూ, చిత్రగుప్తుడి నోమూ, ఇంకా మూసి వాయనం నోమూ నోచుకుందామనుకుంటున్నదోయ్. ఓ పదిహేను రోజులు వరలక్ష్మిని మా ఇంటికి తీసుకెళ్దామని వచ్చా. అట్లాగే, ఓ పదిరోజులు నువ్వు కూడా శలవు పెట్టావనుకో,... అద్భుతంగా వుంటుంది" ముకుందరావుని చూస్తూ అన్నాడు అప్పారావు.

తండ్రీ కూతుళ్లిద్దరూ మాట్లాడేసుకుని ఉంటారని ముకుందానికి అర్థమయ్యింది.

"దానికేముందీ... హాయిగా తీసుకెళ్ళండి. నాకు మాత్రం శలవు పెట్టడానికి వీలుపడదు" స్థిరంగా అన్నాడు ముకుందం. ఏడాదికోసారో రెండుసార్లో కూతుర్ని నోముల పేరిట పుట్టింటికి తీసుకుపోవడం అప్పారావుకి అలవాటే.

అంతకు ముందైతే ముకుందం కాస్త బెట్టు చేసేవాడు. పొద్దున్న ఆఫీసుకి లేటవడంతో 'బాస్'

పెట్టిన ముక్క చీవాట్లు ఇంకా 'తాజా' గా వుండడంతో వెంఠనే ఒప్పుకున్నాడు.

అఫ్ కోర్స్ నీకు కాస్త భోజనా-నికి ఇబ్బంది అవుతుందనుకో" అన్నాడు అప్పారావు కాస్త మొహ-మాటంగా.

"ఫరవాలేదండీ. నేను చూ-సుకోగలను" స్పష్టంగా అన్నాడు ముకుందం.

అప్పారావుకి ఇది కాస్త మిం-గుడుపడలేదు. "అంటే..." ఏదో చెప్పబోయి ఆగాడు అప్పారావు.

"మీరు నిరభ్యంతరంగా తీసు-కెళ్ళండి. ఏమీ సందేహించనక్క-రలేదు" మరింత స్పష్టంగా చెప్పి బెడ్ రూమ్ లోకి నిష్క్రమించాడు ముకుందం.

****

నెల దాటింది. వరలక్ష్మిని తీసు-కొచ్చి దింపుతానంటే ఏదో ఓ సాకు చెబుతున్నాడు ముకుందం. పోనీ, ముకుందాన్నే రమ్మంటే ఆఫీసులో పిచ్చగా పనివుంది అంటున్నాడు. ఏంచెయ్యాలో అర్ధం కాలేదు అప్పారావుకి.

"అసలు మీ ఇద్దరి మధ్యా సంసారం సజావుగా సాగుతోం దా?" కూతుర్ని విడిగా ఓ గుడికి తీసుకెళ్ళినప్పుడు అడిగాడు అప్పారావు.

"అదేంటి నాన్నా.... నేనంటే ఆయనకి బోలెడంత ఇష్టం. ప్రాణమే అనుకో. నేను ఏ నోము చేస్తానన్నా, వ్రతాలు చేసుకుంటా నన్నా వద్దనరు పాపం టైంకి రెడీ చెయ్యకపోయినా బిక్కమొహం-తో వుంటారే తప్ప టైంకి ఎందుకు వండలేదని తిట్టరు. లోకంలో ఏ ఆడదయినా కోరుకునేది ఇం-కేముంటుందీ? అంతెందుకు, మొన్న మీరు పంపమనగా-నే వెంటనే పంపించారుగానీ ఏమాత్రం నస పెట్టలేదుగా!" తేలిగ్గా అన్నది వరలక్ష్మి.

ఏమీ అర్ధం కాలేదు అప్పారావు-కి. భార్య సుగుణమణి చేత కూడా అడిగించాడు. ఆవిడా ఏమీ చె-ప్పలేకపోయింది. తనే స్వయంగా ముకుందరావుని కలిసాడు ఓ నెల చూశాక.

"మామగారూ, మీ అమ్మాయి మంచిదే. నిజం చెబితే ఈరో-జుల్లో వున్న ఆడపిల్లల కంటే వెయ్యి రెట్లు నయం. సినిమాలూ, షికార్లూ, నగలూ, బ్యూటీపార్లర్లూ, షాపింగులూ, హోటళ్ళూ అంటూ ప్రాణం తియ్యదు. అనవసరం-గా నన్ను అనుమానించదు. అన్నీ మంచి లక్షణాలే" ఆగాడు ముకుందం.

"మరి?" అయోమయంగా అన్నాడు అప్పారావు.

పెద్దలు ఒక మంచి మాట చెబుతారు. దేన్నీ అవసరానికి మించి వాడకూడదని. ముఖ్యంగా సమయాన్ని! పూజలూ వ్రతాలూ మంచివే. కానీ 'అతి' కాకూ-డదుగా? భక్తీ వేరు, పూజలు వేరు. నెలకి పాతిక రోజులు మీ అమ్మాయి దృష్టిలో ప్రత్యేకమైనవే. దాంతో గంటలు గంటలు స్నానా-లకీ, మడికీ, నైవేద్యాలు తయారు చెయ్యడానికీ, ఇరుగుపొరుగుల్ని పిలవడానికీ, వాళ్లకి వాయనాలో ప్రసాదాలో పంచడానికీ సిన్సియ-ర్ గా ఉపయోగిస్తుంది. పెళ్ళయి కాపరం పెట్టిననాటి నుంచీ ఒక్కరోజైనా కూడా నేను టైంకి ఆఫీసుకి వెళ్ళిన పాపాన పోలేదు. మా ఆఫీసరు నాతో ఇక వేగలేక 'ఉద్యోగం ఉంచాలో ఊడాలో నువ్వే నిర్ణయించుకో' అన్నాడు. నా అదృష్టం బాగుంది అదేరోజున మీరొచ్చారు. అయ్యా, భగవం-తుడు సర్వాంతర్యామి. సృష్టిలో-ని సమస్త వస్తువులూ, జీవులూ అన్నీ ఆయనవే. కొబ్బరికాయ-లు కొట్టి, అరటిపళ్ళూ, ఇంకా పులిహోరలూ, చక్కెర పొంగళ్ళూ పెడితేనే భక్తీ వున్నట్టా? ప్రతిరోజూ బోలెడన్ని ప్రవచనాలు వినడం, విన్నదాన్ని శ్రద్ధగా ఆచరించడం అదేమీ తప్పని నేనడంలేదు. భర్తకి ఫలానారోజున తలంటిపో-సి, రోజంతా పాదపూజ చేస్తే సా-క్షాత్తూ జీవన్ముక్తి లభిస్తుందని. ఆ చెప్పేవాళ్ళు ఎక్కడెక్కడ్నించి ఈ జీవన్ముక్తి రహస్యాలు తవ్వు-తారో గానీ, నా ప్రాణం ఆరోజు అట్టుడికిపోయింది. ఆఫీసులో ఒకటే నవ్వులు. ఎందుకంటే, యీవిడ పాదపూజ తగలెట్టి-నప్పుడే మా ప్యూన్ వచ్చాడు. వాడు అందరితో యీవిషయం అతిరహస్యంగా చెప్పడం, వాళ్ళు బాహాటంగా నవ్వడం. ఇక మా బాసైతే 'ఏమయ్యా ముకుందం, నీకు పనీపాటా ఎందుకూ, పా-దపూజలు దండిగా వుండగా!' అన్నాడు " ఏడుపు ముఖం పెట్టి

అన్నాడు ముకుందం.

"అదేం పెద్ద నేరం కాదే!" సన్నగా కూతుర్ని సమర్థించుకున్నాడు అప్పారావు.

"నేరమూ ఘోరమూ కానేకాదు. నవ్వులపాలు అవ్వటం అంటారు దాన్ని. ఆర్నెల్ల క్రితం భార్య చీరని భర్త ఉతికి ఆరేస్తే వాళ్ళిద్దరికీ డైరెక్టుగా స్వర్గప్రాప్తి కలుగుతుందని ఒకాయన ఢంకా బజాయించి చెప్పారట. అంతే, పక్షం రోజులపాటు నాచేత చీరా జాకెట్టు లంగా కూడా అరేయించింది. నాక్కోపమొచ్చి అరిస్తే బేర్ మని ఏడుపు. చుట్టుపక్కలవాళ్ళంతా నేనేదో రాక్షసుడ్ని అన్నట్టు చూడటం. ఇక మగాళ్ళేమో నాకు 'శారీ వాషర్' అని నిక్ నేమ్ కూడా పెట్టారు" నిట్టూర్పులకి ముక్కుపుటాలు అదురుతుండగా అన్నాడు ముకుందం.

"అదేమిటోయ్.... వారు చెప్పిన మాటకి మా వూళ్ళో మేమూ పక్షం రోజులపాటు చీరల్ని ఉతికాం. అయినా ముకుందం, డైరెక్టుగా స్వర్గప్రాప్తి అంటే మామూలు విషయమా. ఆయన ఎన్నో గ్రంథాలు రిఫర్ చేసేగా ఈ రహస్యాన్ని మనకు చెప్పిందీ?" అల్లుడి వంక అనునయంగా చూస్తూ అన్నాడు అప్పారావు.

"అయ్యా మావగారూ, ఒక నెల అన్ని వంటలూ ఆవదంతో చేస్తే మంగళసూత్రం పదికాలాలపాటు చల్లగా వుంటుందని మరో మహానుభావుడు సెలవిస్తే, యీవిడ అదే పని చేసింది. నాకు తెలిస్తే అరుస్తానని నాదాకా రానీయలేదు. రెండ్రోజులు గడిచాక మోషన్స్ తో హాస్పటల్లో చేరాల్సివచ్చింది. నాలుగు రోజులు సెలైన్ ఎక్కించాక బయటపడ్డాను.... అదీ ఏదో సుడి వుండబట్టి. మరో రెండు రోజులు ఆ ఆవదం కూడు తినుంటే మీ అమ్మాయి మంగళసూత్రాలకి మహా భద్రత లభించి వుండేది ఏ నగల పెట్టెలోనో. కనీసం మీదగ్గర కొన్నాళ్ళు వదిలేస్తేనన్నా తన తప్పు తెలుసుకుంటుంది అనుకున్నాను. మీ ధోరణి చూస్తుంటే యీ జన్మకి ఆ ఆశ నెరవేరదని ముమ్మాటికీ అనిపిస్తోంది. నా తిప్పలేవో నేను పడతాను. వచ్చే జీతం మొత్తం పంపమన్నా పంపుతాను. ఆవిడ్ని హేపీగా మీ ఇంట్లోనే పూజలూ వ్రతాలూ చేసుకోమనండి" రెండు చేతులూ ఎత్తి దండం పెడుతూ అన్నాడు ముకుందం.

"అంటే? భగవదారాధన తప్పంటావుటోయ్?" కొంచెం కోపం తెచ్చుకుని అన్నాడు అప్పారావు. ఆయన దృష్టిలో కూతురు చేసినవన్నీ చాలా పవిత్రమైనవిగానే అనిపించాయి.

"దీన్ని ఆరాధన అనరు. అరగంటో గంటో అయితే ఆరాధన. అంతకు మించితే నిజంగా వెర్రితనమో పిచ్చితనమో. ఏవండీ, యీవిడ అక్కడితో ఆగితే సరే, వారానికి రెండురోజులపాటు భజనల పేరుతో హోరెత్తిస్తోంది. చుట్టుపక్కలవాళ్ళ గోల... పిల్లల చదువులు సాగట్లేదని. ఏం చెప్పమంటారూ? ఇవన్నీ అనుభవిస్తేనే తప్పు అర్థం కాని తనేప్పులు. పెళ్ళికి ముందు మా నాన్న ఒకటే మాట మీగురించి నాతో అన్నాడు. 'ఒరేయ్ ముకుందం, అప్పారావంత తెలివైనవాడు మా డిపార్టుమెంటు మొత్తంలో వుండడురా. కానీ, అంత వెర్రిబాగులవాడు కూడా మరొకడు ఉండడు. పరీక్షలు, ప్రమోషన్ల గురించి కాకుండా పూజలు, పండుగలూ అంటూ సమయాన్నంతా వ్యర్థం చేసుకుని ఉద్యోగం ఏ పోస్టులో మొదలెట్టాడో ఆ పోస్టులోనే ఉండిపోయాడు' అని. నిజంగా మానాన్న వయసున్న మీతో ఇలా మాట్లాడవలసిరావడం చాలా బాధగా వుంది. కానీ నిజం చెప్పక తప్పదు. జీవన్ముక్తీ, ఇంకా బొందితో స్వర్గమూ లభిస్తుందో లేదో నాకు తెలీదు గానీ, అందమైన చదువుకున్న పెళ్ళాం వుండి కూడా ప్రత్యక్ష నరకాన్ని చూశా ఇన్నాళ్ళూ. నేను మిమ్మల్ని ఏమీ నిందించను. నా అదృష్టం బాగుంటే ఆమెకి విషయం అర్థమై దేనికి ప్రాముఖ్యత ఇవ్వాలో తెలుసుకుంటుంది. లేదా, నా ప్రారబ్ధం అనుకుంటాను...." సైలెంటయ్యాడు ముకుందం.


***

మనిషి ఆధ్యాత్మిక మార్గం అనుసరించడం నిజంగా మంచిదే. కానీ సమయాసమయాలని పాటించకపోవడం నిజంగా ఘోరం.

(36 వ పేజీ చూడండి)

# సైనికుడా! అందుకో వందనం!

డా. కాకర్ల శ్రీరామమూర్తి



**1**

మనుజ జాతి ప్రస్థానంలో ---
మంతనాలతో అంతరాలతో -
మనవంటూ పొలిమేరలు -
సరిహద్దులు, గిరిగీతలు!
వనరుల వినియోగంలో -----
వనరుల వినియోగంలో-
వసుంధరా ఉదారతకు,
ప్రతిరోధులు, ప్రగతిశీలురూ-
అశని గొట్టులు, ఆశా జీవులూ!
ఎందరో -
ఎందరెందరితో
పరిఢవిల్లు దొరతనాలు -
సంస్థానాల్! సామ్రాజ్యాల్ !
పరిరక్షణ ప్రాధాన్యంగా-
పరాక్రమం కర్మ నిష్ఠగా-
పరిజనులలో, భటవర్గాలలో -
రక్షక దండుల, చమూవాహినుల -
జీవితమే ఓ పణంగా -
సంసిద్ధంగా, సమర్పణంగా -
పరితపించుతూ, ప్రజ్వలించగా -
బలశాలీ! ధైర్యమతీ! యోధుడా -
సైనికుడా ! నావికుడా! వైమానికుడా!
అందుకో వందనం !
అందరిదీ ఈ వందనం!


****

**2**

ఎడారుల్లో, ఎండల్లో, ఇసుక తుఫానుల్లో, చలిగాలుల్లో
మంచు కొండల్లో - కోనల్లో, చరియల్లో
హిమానీ నదాల్లో నదీ లోయల్లో
'విషాణు' విశృంఖతల్లో - వన్య మృగ విహారాల్లో
కీకారణ్యాల్లో -
మడ అడవుల పంకాల్లో
నట్టనడి సంద్రంలో -
సంద్రంలో ద్వీపాల్లో
గగనాంతర సీమల్లో -
లోహ విహంగాల్లో
దేహధారణ నిర్లక్ష్యంతో -
దేశ రక్షణే ధ్యేయంగా
బంకర్లో - బింకంగా బతికేవాడా!
పగలూ రేయీ ఎరగని వాడా!
నిశీధిలో నక్కి నక్కి -
నక్కజిత్తుకెదురు నిల్చి -
నిలిచి నిశ్చయంతో -
నిరంతరం నిర్భీతిగా!
ఫౌజీ! జవాన్! సిపాయీ!
సైనికుడా! నావికుడా! వైమానికుడా !
అందుకో వందనం !
అందరిదీ ఈ వందనం!

# ఆట కట్టు

డా. కాకర్ల శ్రీరామమూర్తి



గానం: డా. ఎం ఆర్ కె ప్రభాకరరావు

పలు దేశాల్ హద్దులు దుమికీ,
నలు దెసలా నాశం చేసీ,
విదిక్కుల విల విల లెగసే --
విధ్వంసపు వైర విహారం !
'చెంఘిజ్ ' లా చింది చెండడం,
'ఘోరీ ' లా ఘోర మారణం --,
అంతా అల్ల కల్లోలం !
ఇలా తలం - అతలా కుతలం !

తెంపరి గా తీరాల్ దాటీ -
తెప్పలు గా తిప్పలు పెట్టే -
తీరు - తెన్ను లేని ' తెగులు ' కి
దిక్కు లన్నీ బంధించాలీ !
తివిరి -సరి- 'ఎత్తు ' కి ఎత్తుల,
'టీకా'లతొ 'తోసి రాజు ' !
'కరోడా ' ల కాలం చెల్లు --
' కరోనా ' ----ఆట కట్టు !

# పూరి జగన్నాథ స్వామి వైభవం



డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ

పూరి జగన్నాథుని రథయాత్ర తెలుగువారికి అత్యంత ప్రీతి పాత్రమైనది.కాని ఆ స్వామికి సంబంధించిన పురాణగాథ సంపూర్ణంగా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

స్కాందపురాణాంతర్గతమైన జగన్నాథ క్షేత్ర మాహాత్త్యాన్ని యథామూలంగా, సరళ, వ్యావహారిక భాషలో అనువదించి మన పాఠకులకు ప్రతి నెల అందిస్తున్నాము. చదవండి, చదివించి మోక్షాన్ని పొందడి.

- సంపాదకురాలు

## 14, వ అధ్యాయం

## జైమిని-ఋషిసంవాదం

### (ఇంద్రద్యుమ్నుడు ప్రాయోపవేశముచేయబోవుట)

ఇంద్రద్యుమ్నుడు,నారదుడురథాన్నిఎక్కిఎక్కడకు వెళ్లారు? తరువాతఏంజరిగింది? "అని మహర్షులు ప్రశ్నించగా జైమిని ఈవిధంగా వివరించాడు.

ఇంద్రద్యుమ్నుడు నారదుని, విద్యాపతిని తీసుకొని శివాలయానికి బయలుదేరాడు. మార్గ మధ్యలో అనేక దుశ్శకునాలు ఎదురయ్యాయి. " నారదా! నేను ఈ యాత్ర ప్రారంభించినప్పుడు అన్ని శుభశకునాలు కనబడ్డాయి. ఇప్పుడు ఈ అపశకునాలు ఎందుకు ఎదురవుతున్నాయి? అని రాజు విచారంతో అడిగాడు.

" రాజా! విచారించకు. విద్యాపతి స్వామిని దర్శించుకొని వెనుతిరిగి వెళ్ళిపోయాక, ఇసుకచే కప్పివేయబడ్డాడు. స్వామి పాతాళ లోకానికి వెళ్ళి పోయాడు. ఇక భూలోకంలో కనబడడు." అని నారదుడు చెప్పాడు. (1 - 10)

ఆమాటలు వినగానే ఇంద్రద్యుమ్నుడు మూర్ఛ పోయాడు. విద్యాపతి కర్పూరం కలిపిన నీళ్ళు మొహంపై చల్లాడు. రాజు తెప్పరిల్లాడు. ఇంద్రద్యుమ్నుడు పాదాలపై మోకరిల్లి " మహర్షి! నేను ఏ జన్మలో ఏ పాపం చేసానో నాకు ఈ బాధ కలిగింది. బ్రాహ్మణులకు గాని, గోవులకు గాని ఎటువంటి అపరాధం చేయలేదు.నిత్యనైమిత్తికకర్మలు అన్నిచేసాను.అతిథులను,సేవకులను,బంధువులను ఎప్పుడు అవమాన పరచలేదు. విష్ణుమూర్తికి అన్ని సేవలు చేసాను. విద్యాపతికి కలిగిన అదృష్టం నాకు ఎందుకు కలగలేదు?



ఈ విషయాన్ని బయలు దేరడానికి ముందే చెప్పవలసింది.బ్రాహ్మణులుస్థానభ్రంసాన్ని పొందారు. కులవృత్తులువిడిచిపెట్టుకొనిఅందరు వచ్చారు. వారు ఎలా జీవిస్తారు? (11-24)

స్వామిని చూడలేకపోతే ప్రాణాలు విడిచి పెడతాను. నా కుమారుని రాజుగా చేయి. అతడు న్యాయంగా పాలిస్తాడు. నీలమాధవుని తలచుకొని ఇక్కడే ప్రాయోపవేశం చేస్తాను." అని రాజు పలుకగానే నారదుడు రాజును శాంతింప చేసాడు.

"ఓ రాజా! నీవు పండితుడవు, వైష్ణవ భక్తుడవు, ధైర్యవంతుడవు. మంచి పనులు చేసేటప్పుడు విఘ్నాలు వస్తూఉంటాయి. వందజన్మలలో పుణ్యం సంపాదించినా, నారాయణుని కంటితో చూడలేవు. ఆయన లీలలు అర్ధం చేసుకోవడం కష్టం.నేనుకూడాఆయనలీలలుదాటిప్రవర్తించలేను. నీవు అదృష్టవంతుడవు. స్వామి మూడు రూపాలు నిన్నుఅనుగ్రహించాలనిఅనుకున్నాడు. సృష్టి కర్త అయిన బ్రహ్మ నన్ను నీదగ్గరకు పంపించాడు. ( 25 - 37 )

" నీలమాధవుని చూడాలని రాజు నీలాద్రికి వస్తాడు. యముడు ప్రార్ధించగా స్వామి అంతర్ధానమవుతాడు. ఈ విషయం రాజుకి ఐదవరోజున చెప్పు. ఇంద్రద్యుమ్నుడువేయిఅశ్వమేధ యాగాలు చేసిన తరువాత, స్వామిని శ్వేత ద్వీపంనుండి తీసుకొని వస్తాను. నారాయణుని నాలుగు రూపాలలో, కొయ్యబొమ్మల రూపంలో చూడ గలుగుతాడు. " అని బ్రహ్మ నాతో చెప్పాడు.

శంఖాకారంగా ఉన్న ఈ పర్వతానికిఅగ్రభాగంలో పార్వతీ పరమేశ్వరులు ఉంటారు. మనంఅక్కడకు వెళ్ళి అశ్వమేధ యాగం చేయడానికి తగిన ప్రదేశాన్ని నిర్ణయిద్దాం. వేయి సంవత్సరాలు నిలబడేవేదిక నిర్మిద్దాం.నీలాద్రిపై ఉన్ననృసింహస్వామిని దర్శించుకొన్నట్లయిన నీ దుఃఖం పోతుంది. ఆ స్వామినినిత్యంఅర్చించు.మనపనులునిర్విఘ్నంగా జరుగుతాయి. ఆలస్యం చేయకుండా యాగం ప్రారంభిద్దాం, ఇది బ్రహ్మ వాక్కు" అని నారదుడు ఇంద్రద్యుమ్నునికి బోధించాడు. (38-50)

స్కాందపురాణంలోని వైష్ణవఖండంలోని పురుషోత్తమక్షేత్ర వైభవంలో జైమిని-ఋషి సంవాదం అను పధ్నాలగవ అధ్యాయం సమాప్తం.

(ఇంకా వుంది)

# సప్త మోక్ష నగరాలు



కొత్త రామానందం

జీవితం ---- ముఖ్యంగా మానవ జీవితం గొప్పది. అమూల్య మైనది. ఆధ్యాత్మిక లో చెప్పాలంటే దుర్లభమైనది. కేవలం లౌకిక జీవితాన్ని ఆరాధించే వారి సంగతి పక్కనుంచితే భగవంతుడే పర-మావధిగా ఆయనను పొందేందుకే మానవ జీవితం అనే స్పృహ కలిగి, ఆ గమ్యానికే దృఢ చిత్తంతో సమాయతమైన వారికి జీవితం అపురూపమై నది. మానవ జన్మ ఓ దివ్య వరంగా లభించింది. దీనిని దుర్వినియోగం చేసుకోకూడదంటారు మన పెద్దలు. జ్ఞానం లేకుండా ముక్తి లక్తి భించదు. అందుకే మహాపుఋషులను ఆశ్రయించి, ఆత్మ --పరమాత్మ జ్ఞానం పొందాలి. ధర్మార్ధ  కామమోక్షాన్ని విడిచి మధ్య ఉన్న అర్ధ  కామాల వెంట నేటి మనిషి పరుగులు చేస్తు న్నారు. పరమాత్మ పట్ల చిత్తం అంటే మనసును లగ్నం చేయాలి. మన మనసు ప్రవర్తనను నిరోధించడమే యోగం.

ఎన్ని ఒడుడుకులు ఎదురైనా పదిలంగా బతకాలని ప్రతి జీవి తాపత్రయపడుతుంది. అందులో ప్రమా-దరహితంగా, ప్రమోద భరితంగా సాగాలనే కాంక్ష అంతర్లీనమై ఉంటుంది. జటిల సమస్యలు ఎదురైన-ప్పుడు ఏమైనా మహిమాన్విత శక్తి తనకు సహక క్తి రించాలని ఆశించడం సహజం. భగవంతుని అను-గ్రహం పొంది, సమస్యలను అధిగమించగల శక్తి పొందాలనే ప్రయత్నమే --- భక్తి మార్గం. భగవంతుడు అపార కరుణా సముద్రుడు. దయాళుడు. ఆయన మానవునికి సద్బుద్ధినిచ్చి సన్మార్గంలో నడిపిస్తా డు. అందరికీ ప్రేరణ ఇస్తాడు. ఆయన ప్రేరణ జగతి జాగృతికి ఆధారం. భవ బంధాలనుండి విముక్తి చేయ-డానికి ఎన్నెన్నో మార్గాలు చూపాడు. ఎన్నో దివ్య ధామాలను సృష్టించాడు.  వేదాలు పుట్టిన ఈ పవిత్ర భూమిపై ముక్తి ధామాలుగా సప నగరాలు ఉన్నాయి. అందు పరమాత్మ అనేక అనేక అవతారాలుగా ఉద్భవించి దుష్ట శిక్షణలు గావించి తన మహిమలతో కృపాదృష్టితో కాపాడుతున్నాడు, మరియు నూ-తనోత్సాహాన్ని నింపుతున్నాడు.. "అయోధ్యా, మధురా మాయా, కాశీ కంచి అవంతికాపురి ద్వారవతి చైవ సప్తైతే మోక్ష దాయకా" భారత దేశంలో అనేక దివ్య క్షేత్రాలు ఉన్నాయి. అయితే సప మోక్ష నగరాలు మోక్ష ధామాలుగా ప్రసిద్ధి గాంచి మనందరకూ సుఖ శాంతులు, విజయ కాంతులు ప్రసాదిస్తు న్నాయి. అం-దువల్ల మనకు ఆధ్యాత్మిక చైతన్యం విరాజమానమై దైవం పట్ల భక్తి ప్రపక్తి త్తులు పెరిగి ఆత్మ విచారణ చేయగలుగుతున్నాము. ధర్మ బద్ధమైన జీవనాన్ని ఎంపిక చేసుకుని పుణ్య క్షేత్రాలను సందర్శిస్తూ ముక్తి కోసం ప్రయత్నించడం మన ధ్యేయంగా చేసుకోవాలి. ముఖ్యంగా జీవిత కాలంలో సప్త మోక్ష ధామాలను దర్శించి పునీతులమవ్వాలి. భగవంతుడు భక్తుని నుండి కోరుకునేది కూడా అదే.

ఆసేతు హిమాలయ పర్యంతం వ్యాపించిన మన భారతావనిలో ఎన్నో జాతులు, తెగల ప్రజలు, భాషలు ఉన్నా మొత్తం జాతినంతటినీ సమైక్య పరచి ముందుకు నడిపిస్తోంది మన సనాతన సంస్కృతి. అట్టి సంస్కృతికి ప్రతిరూపాలు మన పుణ్య క్షేత్రాలు, తీర్థాలు. వాటిలో అనాదికాలం నుంచి విఖ్యాతి చెంది భక్తులకు మోక్షదాయికాలుగా ఏడు పుణ్య క్షేత్రాలు అత్యంత ప్రాముఖ్యత పొందాయి.

అవి **అయోధ్య**, **మధుర**, **మాయ (నేటి హరిద్వార్)**, **కాశీ**, **కంచి**, **అవంతిక(నేటి ఉజ్జ-యిని)** మరియు **ద్వారక.**

# 2. మధుర

## పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
## ధర్మ సంస్థాపనాయ సంభవామి యుగే యుగే

(గత సంచిక తరువాయి)

మధురా నగరం గురించి రామాయణం ఉత్తర కాండలో ప్రస్తావించబడింది. కృతయుగంలో మధువనే రాక్షసుడు ధర్మ నిరతుడై వెయ్యి సంవత్సరాలపాటు శివుని వేడుకుంటూ తపస్సు చేశాడు. అతని తపస్సుకి మెచ్చిన రుద్రుడు తన శూలం నుంచి మరో లోకాన్ని సృష్టించి మధువుకి అనుగ్రహించాడు.



పిమ్మట సౌందర్యరాశి కుంభీనసిని మధువు పరిణయమాడాడు. వారికి లవణుడు అనే పుత్రుడు కలిగాడు. చిన్నప్పటి నుండి లవణుడు చెడు కార్యాలను చేస్తూ, తండ్రికి తలవంపులు తెచ్చేవాడు. లవణుడికి తండ్రి ఎంతనచ్చజెప్పినా ఫలితం లేకపోయింది. తండ్రి శక్తి ఆయుధాన్ని దుర్వినియోగం చేశాడు. ధర్మాత్ములను, ఋషులను పీడిస్తూ యజ్ఞయాగాదులను ధ్వంసం చేసేవాడు. మధువు తన రాజ్యాన్ని వదిలి సముద్రంలోకి దూకి తనను తాను అంతం చేసుకున్నాడు.

లవణుని దుష్కృతాలకు తాళలేక అచ్చట ఋషులు శ్రీరామచంద్రమూర్తిని శరణు వేడి తమను లవణుని దురాకృతాలనుంచి రక్షించమని వేడుకున్నారు. మునులను రక్షించేందుకు శత్రుఘ్నుడు లవణ సంహారం చేసి, మధువనాన్ని మధురానగరంగా పేరు మార్చి, చాలా సంవత్సరాలు రాజ్యాన్ని సుభిక్షంగా ధార్మిక విలువలను కాపాడాడు.

ఇక ద్వాపరయుగంలో మధుర ప్రాంతాన్ని పునర్వసువు మనుమడు, యాహుకుని కుమా రుడైన ఉగ్రసేనుడు పరిపాలిస్తుండేవాడు. ఆయనకు కంసుడు, న్యగ్రోధుడు, సునామకుడు, సుభువు అనే కుమారులు, శ్రీదదేవి, కంస, రాష్ట్రపాలిక అనే కుమార్తెలు కలిగారు. వారిలో చిన్నప్పట్నుంచే బాగా దుష్టబుద్ధి కలవాడు కంసుడు. కంసుడు తన తండ్రిని, తోబుట్టువులను చెరసాలలో బంధించి సింహాసనాన్ని అధిష్టించాడు. కంసుని పినతండ్రి దేవకుడు. అతనికి దేవకి, శ్రుతదేవి, మిత్రాదేవి, శ్రీదేవి, యశోధర అనే కుమార్తెలు కలిగారు. వీరందరినీ వసుదేవుడు వివాహం చేసుకున్నాడు.

# సంతోష్ కు అశ్రు నయనాలతో అర్పించే అక్షర నివాళి....



జననం నుండి మరణం వైపు గమించే

గమనంలో మధ్య అనుభవమే జీవితం

ప్రయోజనకారిగా, జీవితానికి విలువల నద్దాలా

జీవచ్ఛవంలా బ్రతుకు నీడ్వాలా...

నిర్ణయం మనదే...

పతిక్షణాన్నీ ఆస్వాదిస్తూ,

కాలాన్ని సద్వినియోగం చేసుకుకుంటూ

జీవించడం ఒక కళ.... అమరత్వం సాధించడం ఒక లక్ష్యం.

నిద్రాహారాలు మాని చెమట చిందించి

దక్షతతో సంపద సృష్టిస్తూ పరులతో పంచుకుంటాడొకడు...

దోచుకొని దాచుకొని దానవుడౌతాడొకడు

ఎటువైపు నిలవాలో నిర్ణయం మనదే....

జాతి శ్రేయస్సుకై, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు

శీతోష్ణ స్థితులను పట్టించుకోకుండా, కంటికి నిద్రలేకుండా,

భుజంపై తుపాకీతో తిండితిప్పలను పట్టించుకోకుండా

ప్రజల రక్షణకై ప్రాణాలర్పిస్తాడు ఒకడు....

ఆ త్యాగ ఫలితంగా వచ్చిన రక్షణలో స్వార్థంతో అంధుడౌతాడు మరొకడు

ఎవడారాధ్యుడో నిర్ణయం మనదే...

తుది శ్వాస వరకు ఎలా బ్రతుకుతా మన్నదే

మన స్థాయిని నిర్ణయిస్తుంది... అనుకుంటే...

దేశ సార్వభౌమత్వాన్ని ఆకాశంలో నిలిపేందుకు

తుపాకీ గుండ్లకు
ఎదురొడ్డి నిల్చిన వీర సైనికుల

త్యాగాల స్థాయిని కొలిచేందుకు ఏ కొలమానం...
ఉందీ ప్రపంచంలో?

ఆనాడు పద్మవ్యూహంలో ఏకాకిగా అభిమన్యుని

అసాధారణ శౌర్య ధైర్య సాహసాలను గూర్చి చదివాము

కొద్దిపాటి అనుచరులతో అసంఖ్యాకమైన శాత్రవ సైన్యాన్ని

ఎదిరించి భయానికే భయం గొలిపే సంతోశ్ బాబు

అసాధారణ శౌర్య ధైర్య సాహసాలను చూస్తున్నామీనాడు ...

ఆనాడు సుభద్ర ఈనాడు మంజులమ్మ ఇద్దరూ వీరమాతలుగా చరిత్రలో నిలుస్తారు

అనివార్యమైన మృత్యువును వాయిదా వెసుకునే పిరికివాడు ఒకవైపు

దేశం కోసం, ప్రజల కోసం, జాతి గౌరవాన్ని ఉన్నతంగా నిలిపే క్రమంలో

దూరంగా ఉన్న మృత్యువును కౌగిలించుకునే వీరుడు, మరొకవైపు

లక్షలాది గాలులు గద్దించినా అక్షరంలా, అక్షయంగా నిలిచి

నూటముప్పది కోట్ల ప్రజలకు ఊపిరి లూదుతూ

తన ఊపిరిని వదిలిన సంతోశ్ కీర్తి అనంత కాలం వరకు

అంటుకునే ఉంటుంది....

ఈ దేశమాత నుదుట సింధూరంలా....

# అమ్మా!

ఇంగువ వరలక్ష్మి



అమ్మా! నేనొక్కడినే కానమ్మా,
అమ్మా!  నేనొక్కడినే కానమ్మా

ముళ్ల కంచెలు చుట్టిన  ఇనపకడ్డీల  దాడిలో
నెత్తురోడుతున్నా, ఎదురెడ్డి పోరాడినది
నేనొక్కడినే కానమ్మా,
నా కింది స్థాయి  సైనికులున్నా రమ్మా

చావుదెబ్బకి  "అమ్మా!" -
అన్న నా అర్తనాదం లో  ఉన్నది -
నువ్వు మాత్రమే కాదు!
కుమారులను యుద్ధ భూమికి పంపిన
నీ వంటి  వీరమాతలంతా వున్నారు !

ఆ "అమ్మా"   లో వున్నది  దేశమాత తల్లీ!
నా మది లో ఆ క్షణాన నువ్వొక్కదానివే లేవు,
ఇది నిజం, ముమ్మాటికీ నిజం

ఎంత దెబ్బ తగిలినా  మా దృష్టి  శత్రువు మీదే!
నన్ను చావు దెబ్బ కొడితే,
మిగిలిన  సైనికులు రెచ్చి పోరా  అమ్మా!

చావుదెబ్బలకు  గురైన  మా సైనికుల  అసంకల్పిత
"అమ్మా"  ఆర్తనాదాలలో
మీ  అందరూ వుంటారమ్మా!

ఏడవ కండి తల్లులూ,
గర్వ పడండి.
దేశ మాతా!
నిన్ను  మేము కాపాడు  కోలేమా! -
వున్నారమ్మా ఇంకా,
నీవు కన్న  వీర పుత్రులు.

అందుకో అమ్మా
నా ఈ అఖరి  లేఖ!
శలవు తల్లీ!
మళ్లీ పుడితే ఈ పుణ్య భూమి మీదే పుడతా
నీ కడుపునే పుడతా
మళ్లీ సిపాయినే అవుతా
పాదా భి వందనాలతో
నీ కుమారుడు
(సంతోష్, ఇరవై మంది సైనికుల మరణానికి
స్పందిస్తూ  సంతోష్ మనోగతానికి   ఒక  ఊహా
చిత్రము)

పై కవితను శ్రీమతి చాగంటి
కృష్ణకుమారి గారు చక్కగా చదివి
అభినయించారు.
వీడియోకై పక్కన క్లిక్ చేయండి.






# ఘనుడు నాన్న- త్యాగ ధనుడు నాన్న



పొత్తూరి రాజ్యశ్రీ

ఘనుడు నాన్న- త్యాగ ధనుడు నాన్న
అభిమాన ధనుడు నాన్న- అందరి కన్నా మిన్న
నాన్న మనసు వెన్న- అమ్మ మనసు కన్నా
అమ్మ ప్రేమ బహిరంగం- నాన్న ప్రేమ అంతరంగం
నవమాసాలు మోసేది అమ్మయితే- నడక నడవడిక చూపేది నాన్న
శ్రీకారం చుట్టించే తొలిగురువు నాన్న- సహకారం అందించే మలి గురువు నాన్న
మమకారానికి మరో రూపం నాన్న- కనిపించని విశ్వ-రూపం నాన్న
చేయూతనిచ్చే స్నేహ హస్తం నాన్న- చేయి విడవని ప్రేమ నేస్తం నాన్న
యంత్రం లా శ్రమించే శ్రామికుడు నాన్న- కర్తవ్య దీక్ష లో కార్మికుడు నాన్న
తన వారి కోరికలు తీర్చటం తపస్సు లా భావించే మంచి మనసున్న తాత్వికుడు నాన్న
కన్యాదానం సమయం లో కండువా లో కన్నీరు దాచుకునే కన్యాదాత నాన్న
ధనాన్ని ధారాళంగా కురిపించి వేడుక చేసే ధర్మదాత నాన్న
సాంప్రదాయాలకు విలువిచ్చే సంస్కార ధనుడు నాన్న
సంతానం కోసం సంపదనంతా త్యాగం చేయగల త్యాగ ధనుడు నాన్న
బుడిబుడి నడకల మనవళ్ల కోసం మలి వయసులో సైతం తడబడుతూ తహతహలాడే తాత, ముత్తాత మానాన్న
చిరిగిన చెప్పులు తరగని అప్పులు ఎన్నున్నా
చెరగని చిరునవ్వుకి చిరునామా నాన్న
పెద్దవయసుతో పాటు పెద్దమనసుతో
పిల్లల పొరపాట్లని క్షమించి పెదవి విప్పని పెద్ద మనిషి నాన్న
దైవంలా కనపడని పెన్నిధి, చెంతనే ఉండే సన్నిధి నాన్న
దైవ సన్నిధిలో వున్నట్టే నాన్న చెంతుంటే
తన సంతానమే సౌభాగ్యం అనుకోని ఏ ఆస్తులు దాచుకోని అమాయకుడు నాన్న
వృద్ధాప్యంలో ఉండటం వృధా అనుకోని వ్యధ చెందుతూ మలి వయసులో
మందహాసంతో జీవించే ఘనుడు నాన్న- అందరి కన్నా అభిమాన ధనుడు నాన్న
ఇంతకీ నాకు తెలిసింది ఇప్పుడే
చిన్నతనంలో నాన్న భుజాల మీద ఎక్కి చూసింది దేవుడిని కాదు
నేనున్నది దేవుని భుజాల మీదేనని
అంత గొప్ప అదృష్టం ఇచ్చిన నాన్న అందరికన్నా మిన్న

నాన్నలందరికీ గౌరవాభివందనలతో

# అమెరికాలో లాక్ డౌన్ నేపథ్యంలో పుట్టిన రోజు పండుగలు

అమెరికాలో లాక్ డౌన్ నేపథ్యం-లో పుట్టిన రోజులు ఎలా జరుపు-కొంటున్నారో చూడండి. ఫ్రెండ్స్ అంతా అలా ఇంటి బయటకి వచ్చి విష్ చేసి వెడుతున్నారు. మన పిల్లలకు కూడా అలాంటి జాగ్రత్తలు తీసుకుని కాపాడుకుం దామా !

వీడియోకై క్లిక్ చేయండి --->

# సినిమా!

(ఇదో సప్త వర్ణాల సినీ జగత్)

నండూరి సరోజాదేవి

పాఠకులు అందరికి ఒక మాట:- ఇది "సినిమా" కి సంబంధించిన ఆర్టికల్ యే అయినా..
'ప్రభుత్వ విషయమై' ముందు కొద్దిగా రాసి,అంతర్లీనంగా'ఆ సినీ సంగతులు' రాసుకుంటూ వస్తాను!

'తగ్గకుండా కరోనా వ్యాధి మరింత ప్రబలుతోంది అనుకొండీ?' ప్రజల శ్రేయస్సు కై ఎల్లవేళలా పట్టించుకుని ఆలోచిస్తూ వుండే ప్రభుత్వం, చెప్పే నియమాలు ఆచరిస్తూ .. "ప్రజలే అప్రమత్తులై, తమ కోసం తాము ఆ జాగ్రత్తలు వహించాలి కానీ" కేసులు పెంచుకుంటే ఎవరేం చేయగలరు? వాటి యందు అంత శ్రద్ధ పెట్టకుండా మసలడం ప్రజల లోపమే అవుతుంది, ఎందరెందరి ప్రాణాలకో అది చేటు కూడా కలిగిస్తోందని .. నా ఉద్దేశ్యము!

** అసలు, "తెలంగాణ ప్రభుత్వానికి ముందుగా అభినందనలు తెలపాలి." పద్ధతిగానే అందరి కష్ట,-నష్టాలను ఆలోచిస్తోందని చెప్పాలి! క్రితంలో 'కరోనా లాక్డౌన్' వున్న సమయంలో (వాడుకగా లాక్డౌన్ కి పెట్టిన నెంబర్లు...1.0 నుండి 5.0 వరకూ) ప్రజల అందరి సహకారంతో, సవ్యంగా నిర్వహింపబడినప్పటికీ.. రాను రాను రాష్ట్ర ప్రభుత్వానికి సహితం ఎన్నో ఇబ్బందులతో పాటుగా, అనేక ఆర్థికపరమైన సమస్యలు కూడా మరింత ఎక్కువ అనిపించడమే గాక.. "ఇతరత్రా ఎంతోమంది ఉద్యోగస్తులు, పరిశ్రమలు, కార్మికుల జీతాలు లేక, ఆదాయం సరిపోక పడుతున్న ప్రాబ్లమ్స్ ని నివారించడం కోసము".. ఒక గట్టి నిర్ణయంతో, ప్రభుత్వం లాక్డౌన్ ని తొలగించి చూద్దామనే నిర్ణయానికి రావడం అందరికి తెలిసున్నదే!

1. ఆ క్రమంలో ప్రభుత్వం, మే 5 నుండి "కార్మిక ట్రైన్ లు" వేసి..'అంతవరకు ఊహాతీతంగా, వలస కార్మికులు పడ్డ కష్టాలు, ఎన్నో విధాల ఎదుర్కొన్న ఇబ్బందులను తీరుస్తూ' ఎవరి ప్రాంతాలకు వారిని పంపించే ప్రయత్నం జరపడం కొంత మంచి పరిణామమే అయ్యింది!

2. "సినీ పెద్దల అభ్యర్థన మేర" ఎన్నెన్నో రోజులుగా నిలిచిపోయిన సినిమా షూటింగులకు,.. తెలంగాణ ప్రభుత్వం 'కొన్ని నియమ నిబంధనలతో' ఈ మధ్య అంగీకరించింది అనేదీ తెలుసు!

'పరుగులు పెట్టేవారిని ఆపలేము, జాగ్రత కోసం ఆలోచించి స్థిరంగా వుండే వారినీ కదపలేము!'

అన్నట్టు ఎవరెవరి కంగారు,ఎవరెవరి లక్ష్యము వారిది అన్నట్టు..

"ఈ కరోనా వైరస్ వున్న కారణంగా ప్రస్తుతం షూటింగులు జరపడం అనువైన పరిస్థితి కాదనీ, కొన్నాళ్ళు వేచి వుండడమే మంచిదన్న అభిప్రాయాన్ని" నిర్మొహమాటంగా వ్యక్తం చేసిన సినీ ప్రముఖులు కొంతమంది తెలుగు చిత్రసీమ తో పాటు, హిందీ - తమిళం భాషల్లో వారూ వున్నారు.

**ఇక "సినిమా ఒక చిత్రం.. విచిత్రం కూడా" అది చూసినా, పైకి ఆ తారల గురించి విన్నా, ఉత్సాహంగా -ఆనందంగానే ఉంటుంది. అయితే, "ఆ ఫీల్డ్ లో పనిచేసే కార్మికులు వంటి వారికి మాత్రం ఎన్నెన్నో సమస్యలు ఉంటాయని, ఎక్స్ట్రా లేడీ ఆర్టిస్టులకి మరిన్ని సదుపాయాల అవసరాలు కూడా ఎంతగానో కావాల్సి వుండచ్చని గ్రహించి తెలుసుకోవాలేమోను?" ఎందుకంటే, సాధారణంగా వాళ్ళ పట్ల ఎంతో మంది అభిమానుల ఆలోచనా ధోరణి, ఎలా ఉండచ్చు అంటే? మన కంటే దగ్గరగా "సినిమా వర్కర్స్, టెక్నిషియన్స్ .. ఎక్కడ ఏ ప్రాంతంలో ఆ తారలు షూటింగుల్లో పాల్గొంటున్నా వెన్నంటే ఉండడం అదృష్టమనీ, ఆ సినిమా మొత్తం కూడా పూర్తిగా తీయడం చూస్తూ లైఫ్ ఎంజాయ్ చేయగలుగుతారనీ ఏవేవో ఊహించుకోవచ్చు." కానీ! ఆ వర్కర్స్ రోజూ వారీ వేతనం కోసమే అలా వుంటూ, రాత్రి పగలు అని లేకుండా వారు పడే శ్రమ-కష్టం ఎవ్వరికీ అర్థం కానటువంటివేనేమో?

"ఇలా ఈ సినిమా ఫీల్డ్ గురించి అనేకాదు.. ఏ రంగాన పనిచేసే కార్మికులకైనా ఎన్నో కష్టాలు, ఇబ్బందులు, మరెంతో శ్రమ వుండే తీరతాయని అందరికి తెలిసున్నదే. మరి వాటిని ఆ యాజమాన్యమే గమనించి పట్టించుకోవాలీ, సరిచేయాలి!"

(ఇంకా వుంది)

## పదకొండవ రాష్ట్రపతి

# ఎ. పి. జే. అబ్దుల్ కలాం



పాలెపు బుచ్చిరాజు

ఎ. పి. జే. అబ్దుల్ కలాం 1931వ సంవత్సరం అక్టోబరు నెల 15 వ తేదీన తమిళనాడు సముద్రతీరంలోని, రామేశ్వరం మసీదు సందులో పుట్టాడు. ఆయన తండ్రి పేరు జైనుల్లాబుద్దీన్. అయిదుగురు సంతానంలో సరిగ్గా మధ్యముడు కలాం. ఆయనకు ఒక అన్నగారు, అక్క, ఇద్దరు తమ్ముళ్ళు.

తండ్రి జైనుల్లాబుద్దీన్. చాలా సాత్వికుడు. సరళమైన జీవితం గడిపేవాడు. కలాం పుట్టేనాటికి ఆయనకు 57 సంవత్సరాల వయసు. చాలా క్రమశిక్షణతో దినచర్య నడిపేవాడు. కష్ట జీవి. తెల్లవారుఝామున నాలుగు గంటలకే లేచి, ముందుగా నమాజు చేసేవాడు. తరవాత అక్కడికి నాలుగు మైళ్ళ దూరం ఉన్న కొబ్బరి తోటకి వెళ్ళి కొబ్బరికాయలు మోసుకుని వచ్చేవాడు. నిరంతర శ్రమ జీవి కావడంతో ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండేవాడు.

కలాం నడక నేర్చిన దగ్గరనుంచీ తండ్రి వేలు పట్టుకుని అలవాటుగా ఆయన తోనే నడుస్తూ, మసీదుకి వెళ్ళేవాడు. ఆయన ప్రార్థన పూర్తి చేసి, కలాంని గొప్పవాడిని చేయమని అల్లాని కోరుకుని, ఇంటికి తిరిగి వచ్చేవాడు. తండ్రి కదలికల్ని శ్రద్ధగా పరిశీలిస్తూ, కలాం ఆయనతోనే నడిచేవాడు. తరవాత ఆయన రామేశ్వరం దేవాలయానికి వెళ్ళేవాడు.



అప్పుడాయన భుజాలమీద ఎక్కి గుడిలో జేగంట వాయించడం ఎంతో సరదాగా ఉండేది కలాంకి. సాయంత్రం సమయంలో ప్రార్థనలు ముగించుకుని, జైనుల్లాబుద్దీన్ తిరిగి వస్తూ ఉండగా, చాలామంది, చిన్న చిన్న గిన్నెల్లో నీళ్ళు పట్టుకుని వరసగా నిలబడేవారు. వాటిలో ఆయన తన వ్రేళ్ళు ముంచేవాడు. ఆ నీటిని ఇళ్ళకి తీసుకుపోయి వారంతా తాగేవారు. అలా పవిత్రమైన నీళ్ళు తాగితే, ఎటువంటి రోగాలైనా నయమౌతాయని వారి నమ్మకం. అబ్దుల్ కలాం బాల్యం అంతా ఇంచు మించు ఇలానే గడిచింది.

(ఇంకా వుంది)

# కిమ్ కర్తవ్యమ్?

## వేమూరి వేంకటేశ్వరరావు



నాలుగు దశాబ్దాలబట్టి గిల్లికజ్జాలు, ఒప్పందాలు ఒక పక్క జరుగుతూనే ఉన్నాయి, కానీ చైనా-ఇండియా సరిహద్దు వివాదం అకస్మాత్తుగా నిద్ర లేచి, ఒళ్ళు విరుచుకుని, విజృంభిస్తుందని ఎవ్వరూ అనుకోలేదు. మొదట్లో ఇరు పక్షాల సైనికులు జుట్లు పట్టుకున్నారు ట. తరువాత పిడికిలి బిగించి గుద్దుకున్నారు ట. ఈ కీచులాటలు చిలికి చిలికి గాలివానై గాల్వాన్ లోయలో ఇరవై మంది భారత జవానులు అమరులయేరు. ఎప్పటిలాగే “సిటీ" జనులు హాహాకారాలు చేసేరు. చివరికి మిగిలింది ఏమిటి? జరిగిందంతా దులిపేసుకుని చైనాతో ఎప్పట్లా వ్యాపారం చేయడమేనా? దేశం కోసం ప్రాణాలు అర్పించిన జవానుల ఆత్మశాంతికి మనం చెయ్యవలసిన పని ఏమిటి?

అసలు అక్కడ ఆ పర్వత సానువులలో జరిగిందేమిటో ఎవ్వరికీ అవగాహనలోకి వచ్చినట్లు లేదు. ఢిల్లీలో ఉన్న భారత ప్రభుత్వానికే అవగాహనలోకి వచ్చినట్లు లేదు. ప్రధాని చెప్పేది ఒకటి. పత్రికలు, ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు ఎవరికీ తోచినట్లు వారు కథలు అల్లుడం మరొక దిశలో. సంకట సమయంలో సత్యం ముందస్తుగా బలి అవుతుంది అంటారు.

వివాదాస్పదమైన అక్సాయ్ చిన్ హిమాలయాలలో 4200 మీటర్లు సగటు ఎత్తులో ఉన్న - ప్రాణి మనుగడకి ప్రతి కూలమైన వాతావరణం ఉన్న-ప్రదేశం.ఇటువంటి ఉన్నతాంశాలలో మానవ శరీరం స్వస్థతని కోల్పోయి రోగగ్రస్తం అవుతుంది. ఇక్కడ ఉండే అసాధారణ వాతావరణ పరిస్థితులకి అలవాటు పడే వరకు శరీరం పని చెయ్యనని మొరాయిస్తుంది. తలనొప్పి, కడుపులో వికారం, వాంతులు సర్వసాధారణం. పైపెచ్చు ఎముకలు కొరికే చలి. మంచు కురిసిన కొండ చరియల్లో పరాకుగా నేల మీద కాలు వేస్తే కాలుజారి కిందనున్న లోయలో పడడం తథ్యం. ఇక్కడ వాతావరణమే మొదటి శత్రువు. దేశం కోసం అసువులు బాసిన జవానులు చైనావారి తుపాకులకు బలి అయ్యారా? ఈ వాతావరణానికి బలి అయ్యారా?

అక్కడ ఏదీ మొలవదు, ఏదీ బతకలేదు. అది ఒక పనికిమాలిన ప్రదేశం. అయినా ఈ మోడువారిన మంచు భూమి కోసం ఇండియా చైనా 1961లో ఢీకొన్నాయి. అప్పుడు ఇరుపక్షాలలోను వేలాది సైనికులు చచ్చిపోయేరు. ఒక పనికిమాలిన ప్రదేశం కోసం ఎందుకీ పోరాటం?

డెబ్బయ్ ఏళ్ళబట్టి రావణ కాష్ఠములా మండుతున్న ఈ వివాదం ఇంకా పరిష్కారం కాలేదు; అంత తేలికగా కాదు కూడా. నెహ్రూ పడ్డ చిక్కులాంటి చిక్కులోనే మోడీ కూడా పడ్డారు. చైనా ఎందుకు ఈ పని చేస్తున్నట్లు? సరిహద్దులో వారి ఇష్టానుసారం కలతలు రేపినప్పుడల్లా భారత్ స్పందించడమేనా? లేక మనం కూడా చొరవతో చైనాని ఇబ్బంది పెట్టగలమా? నారదుడు పాముకి నేర్పిన పాఠంలా భారతదేశం కరవక పోతే పోయె, కనీసం బుస అయినా కొట్టకపోతే చైనా మన తోక పట్టుకుని కెలుకుతూనే ఉంటుంది.

ప్రస్తుతం చెలామణిలో ఉన్న వాస్తవాధీన రేఖ 1962 లో జరిగిన యుద్ధం యొక్క పర్యవసానం. అనగా, 1958-62 సమయంలో ఇండియా నిద్రపోతూ ఉన్నప్పుడు చైనా కబళించిన భూభాగం ఇంకా చైనా ఆధీనంలోనే ఉంది; ఇప్పుడు మరి కాసింత కబళిం-




చడానికి ప్రయత్నిస్తూ ఉంటే ఇండియా అడ్డుకుంది. ఈ నలభయ్ ఏళ్ళబట్టి లేని ఆకలి చైనాకి ఇప్పుడు అకస్మాత్తుగా ఎందుకు పుట్టుకొచ్చినట్లు? దీనికి కారణాలు అనేకం.

ఒక అభిప్రాయం ప్రకారం భారతదేశం అమెరికాతో చెలిమి చెయ్యడం చైనాకి ఇష్టం లేదని. మరొక అభిప్రాయం ప్రకారం జమ్మూ-కాశ్మీర్ కి ప్రత్యేక ప్రతిపత్తి లేకుండా రాజ్యాంగంలో 370 వ అధికరణాన్ని భారత ప్రభుత్వం రద్దు చెయ్యడం వల్ల చైనాలో కొంత అస్వస్థత నెలకొనడం మొదలయిందని. లడక్ భారతదేశంలో ఒక రాష్ట్రంగా రూపుదిద్దుకోవడం మొదలు కాగానే అది సరిహద్దు రాష్ట్రం అయింది కనుక అక్కడ దేశరక్షణకి అవసరమైన అవస్థాపన సౌకర్యాలు మెరుగుపరచడం మొదలు పెట్టింది భారతదేశం. వాస్తవాధీన రేఖకి అవతల పక్క చైనా రోడ్లు, విమానాశ్రయాలు, గిడ్డంగులు ఎప్పుడో నిర్మించుకుంది. కానీ అదే పనిని వాస్తవాధీన రేఖకి ఇటు పక్క భారతదేశం చేసుకుంటూ ఉంటే చైనా సహించలేక పోతోంది. ఎందుకని? ఆసియాలో అధికార ఆధిపత్యం పొందడానికి చైనా సర్వవిధాలా ప్రయత్నిస్తున్నాది. అందుకని!

పోనీ మాటా మాటా వచ్చి ఆ ఉద్రేకంలో జాటా జాటీ పట్టుకున్నారు అనుకుందామా అంటే అదీ కాదు. చైనా సాయుధ బలగాలు అటువైపు మోహరించి ఉన్నాయని ఉపగ్రహాలు తీసిన ఛాయాచిత్రాలు చెబుతున్నాయి. కనుక ఇదేదో ఆవేశంతో స్థానికంగా బడుగు సైనికులు చేసిన పని కాదు. ఏదో వ్యూహం పెద్దదే ఉంది.

కిమ్ కర్తవ్యమ్? చైనాతో యుద్ధంలోకి దిగడం అవివేకం. ఇరుపక్షాల బలాలూ సమానమే అని అనుకున్నా, యుద్ధం వల్ల ఆర్థికంగా ఎక్కువ నష్టపోయేది భారతదేశం. ఎందుకంటే చైనా మన కంటే ఆర్థికంగా ఎన్నో రెట్లు బలవంతమైన దేశం.

మనం చైనాకి ఎగుమతి చేసే సరుకుల విలువ కంటే అక్కడ నుండి దిగుమతి చేసుకునేవాటి విలువ 58 బిలియను డాలర్ల ప్రాప్తికి ఉంటుంది. మనపై శత్రుత్వం చూపించే దేశానికీ వ్యాపారంలో ఇంత అనుగ్రహం చూపించడమా?

మన సైనికులు చేసిన ప్రాణ-

త్యాగం వృధా కాకూడదనుకుంటే ఇప్పుడు భారతదేశం కర్తవ్యం ఏమిటి? కౌటిల్యం ఉపయోగించి చైనా ఎత్తులకి పైఎత్తులు వెయ్యాలి. దీనికి మార్గాలు లేకపోలేదు. హాంకాంగ్ లో జరుగుతున్న అంతర్యుద్ధం లాంటి అలజడులు సింకియాంగ్ లోనూ, టిబెట్ లోనూ చెలరేగే అవకాశాలు ఉన్నాయి. చైనాకి పక్కలో బల్లెంలా తైవాన్ ఉండనే ఉంది. ఈ అంతర్ జ్వలనాలని తెలివిగా ఉపయోగించడం నేర్చుకోవాలి. నేపాల్ ని, బంగ్లాదేశ్ ని, శ్రీ లంకని మన మిత్ర వర్గం లోకి మలుచుకు రావడం దుర్లభం కాదు. ఈ పనులన్నీ చేస్తూ చైనాని ఆర్థికంగా ఇబ్బందుల్లో పెట్టాలి. ఇది తేలికైన పని కాదు. ఎందుకంటే మనకి కావలసిన ముడి సరుకులు ఎన్నో చైనా నుండి మనం దిగుమతి చేసుకుంటున్నాం. ఆ వనరులు మనం మన దేశంలో సమకూర్చుకునే వరకు చైనా మీద ఆధార పడక తప్పదు. కనుక ఆవేశం కంటే అప్రమత్తత ముఖ్యం.

చైనా వ్యవహార శైలిపై మన అసంతృప్తిని వెలిబుచ్చడానికి మార్గాలు లేకపోలేదు. ఉదాహరణకి సెల్ ఫోను రంగంలో ఎంతో భవిష్యత్తు ఉన్న 5G టెక్నాలజీలో చైనాకి ఆసరా లేకుండా భారత ప్రభుత్వం చెయ్యగలదు. ఇది ప్రభుత్వం చేతులలో ఉన్న పని. అప్పుడే అమెరికా ప్రభుత్వం ఈ పని చెయ్యడం మొదలు పెట్టింది. ప్రస్తుతం చైనాలో వలసలు ఏర్పరచుకున్న అంతర్జాతీయ పరిశ్రమలని మన దేశం వైపు తరలి వచ్చేలా మన దేశంలో అవస్థాపన సౌకర్యాలు మెరుగు పరచాలి.

పోతే ప్రభుత్వ ప్రమేయం లేకుండా పౌరులు చెయ్యవలసిన పని. పౌరులు ఏమి చెయ్యగలరు? గాంధీ నేర్పిన మంత్రం ఉండనే ఉంది. సహాయనిరాకరణ! మాంచెస్టర్లోనూ, లీడ్స్ లోను తయారయిన మిల్లు బట్టలని మంటలలో వేసి వినియోగదారుల సత్తా చూపించేము కదా. అదే విధంగా చైనాలో తయారయిన ఎలక్ట్రానిక్ సరుకుల్ని భారత ప్రజలు మూకుమ్మడిగా కొనడం మానేస్తే? చైనా నుండి దిగుమతి ఆయే సెల్ ఫోనులు చవగ్గా ఉన్నా, నాణ్యత మెరుగ్గా ఉన్నా, వాటిని బహిష్కరించి మరొక కంపెనీ సెల్ ఫోనులు - ఖరీదు ఎక్కువయినా సరే - కొనడం మొదలు పెట్టాలి. మన జవానుల జ్ఞాపకార్థం ఎంతమంది భారతీయులు ఇటువంటి బహిష్కరణ కార్యక్రమంలో పాల్గొనగలరు?


స్వాతంత్ర్య సమరంలో గాంధీ నేర్పిన పాఠం మరొకటి ఉంది. దేశంలో కుల, మత, లింగ, వర్గ వివక్ష లేకుండా ప్రజలందరినీ ప్రభుత్వం సమాన దృష్టితో చూస్తున్నదనే నమ్మకం ప్రజలలో కలిగించాలి. అల్పసంఖ్యాక వర్గాలలో అనవసరంగా భయాందోళనలు కలిగించడం వల్ల ఒరిగేదేమీ లేదు. చిట్టచివరిగా తాయిలాలు పంచి ఇచ్చే వర్గ రాజకీయాలకి స్వస్తి చెప్పి కేవలం ప్రతిభకే పట్టం కట్టి ఒక్క తరం పాటు శ్రమిస్తే మన పురోగమన గణాంకాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. జనసంఖ్యా గణాంకాల కోణంలో పురోగమనానికి చైనా కంటే భారతదేశం అనుకూలమైన పరిస్థితిలో ఉందని విజ్ఞుల అభిప్రాయం.

# శ్రావణ మాసం వరలక్ష్మి పూజలు

ఈ నెలలోనే శ్రావణ మాసం ప్రారంభమవుతోంది. ఇంక స్త్రీల కు సందడే సందడి. ఇళ్ళల్లో శ్రావ ణ లక్ష్మి పూజలతో స్త్రీలు అంతా బిజీ బిజీగా వుంటారు. ఇంకా పేరంటాళ్ళు, వాయనాలు, ఇలా ఎన్నెన్నో. లాక్ డౌన్ నిబంధనలను గుర్తులో ఉంచుకుని, మాస్కులు ధరించి, సోషల్ డిస్టన్స్ పాటిస్తూ జాగ్రత్తగా పూజలు చేసుకుందామే!



# నాటి 'మడి' – నేటి నుడి



వేదుల సుబ్రహ్మణ్యం

ఆరోగ్య సూత్రంబు లానాటివే యైన
పాటించు నియమాలు పతన మయ్యె
శుచియు శుభ్రతలెల్ల సూచించు సూక్తులు
'మడి' యన్న పేరిట నుడుగి పోయి
ఛాందసంబని గేలి సలిపిన చర్యలే
దినచర్యగా నేడు వినగ వచ్చె
దూరముంచిన నాడు దోసమెంచిన వారె
పాటింపరే నేడు భద్రతనుచు!
కాల చక్రము సంకట కాలమందు
గతుకు బాటల జొచ్చు సంఘాతమునకు
మనిషి నిర్వీర్యుడై మారి మైల పడగ
పూర్వ సంస్కృతి విలువ లుప్పొంగె నేడు II 1

"మడి"ని పాటించు నాచార మడుగునబడి
"అంటు" పాటించు సంస్కార మంతరించి
పాత పద్ధతులవి మాకు పట్ట వనియు
ఆధునిక యుగమునకది అమరదనియు
నూరి చెప్పిన వారికే దారిలేక
ప్రభుత నియమావళికి లొంగు ప్రాభవమున
రోగముల బారిపడకుండ సాగదలచు
ప్రజల కీనాడు నవియె శరణ్యమయ్యె II 2

శుభ్రతయు శౌచముల గూర్చు సూత్రములును
మలినమంటక నడయాడు మార్గములును
ఆయురారోగ్యముల బెంచు నాచరణను
మడుల పేరిట విధులుగా మలచబడిన
నాటి సంస్కృతి యీనాడు మోటు దోచె II 3

పారిశుధ్యము కాపాడు బాధ్యతలను
పాలకుల నెత్తిపై బెట్ట పాడి యనక
ముక్కు మూతులు బిగియించి ప్రక్క నున్న
వారి కొక రెండు బారల దూరముండి
సంచరించుట నందరి మంచి గూర్చి
ఉభయతారకమై చెల్లు నుర్వి నేడు II 4

సంప్రదాయపు ధర్మము సడలకుండ
పారిశుధ్యము పాటించు పనుల నెల్ల
"మడి" ని పాటించు విధులలో మాన్యమరసి
శ్రద్ధతో నాచరింపు మశ్రాంతముగను II 5

# లాక్ డౌన్ నేపథ్యం లో సెలవుల్లో పిల్లల టైం పాస్

ఈ కరోనా వల్లప్రజలు రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. ఇక బయటకి వెళ్ళాలంటే కరోనా భయం. అలా అని ఇంట్లో కూర్చుంటే ఇంట్లో పెద్దవాళ్ళకే బోర్ కొడుతుంటే, ఇక పిల్లల సంగతి వేరే చెప్పాలా.?
అందుకే తల్లి తండ్రులు వారి విలువైన సమయాన్ని వృధా చెయ్యకుండా, వాళ్ళు ఏదైనా నేర్చుకునే ఏర్పాటు చెయ్యాలి. అందులో భాగమే ఇక్కడ పిల్లలు చుడండి, గూగుల్ లో చూసి, కొన్ని పేరెంట్స్ నేర్పగా రకరకాలుగా ఎలా చేస్తున్నారో ? దీనివల్ల వారి విలువైన సమయం వృధా కాకుండా ఉండడమే కాక, వాళ్ళలో నేర్చుకోవాలనే ఇంటరెస్ట్, క్రియేటివిటీకి అవకాశం ఉంటుంది కదా! పిల్లలూ మీరూ ప్రయత్నిస్తారుగా !



# ప్రేమంటే ఇంతే



(గతసంచికతరువాయి)

ఇంద్రగంటి వేంకట సుబ్బారావు

...అనూ చాలా మంచిపిల్ల మా బాబయ్యలా కాదు, అందరితో ఆత్మీయంగా వుంటుంది,మంచి పనిమంతురాలు, గుణవంతురాలు. మోహన్ కి తగిన జోడీ నా చెల్లెలని నేను చెప్పడంలేదు, ఈ ఇంటికి కోడలుగా రావడానికి అన్ని అర్హతలు వున్న పిల్ల" అన్నాడు సత్యనారాయణ.

"అవును పిన్నీ అనూరాధ చాలా మంచి పిల్ల. నా పెళ్ళి అయి పన్నెండేళ్ళు అయ్యింది, నేను ఆ అమ్మాయిని చాలా నిశితంగా చూసాను, ఆయన చెప్పినట్లు ఈ ఇంటికి కోడలుగా రావడానికి యోగ్యత వున్న పిల్ల. ఇక అమ్మాయి మనింటికి వస్తుంది, మనతో వుంటుంది అందుకని మా పినమామగారి గురించి ఆలోచించవలసిన అవసరం లేదు" అంది వైదేహి.

"సరేగాని, సత్యం వాళ్ళ గోత్రం, అమ్మాయి నక్షత్రం ఏమిటయ్యా?" అని అడిగారు సుబ్బలక్ష్మిగారు.

"మా బాబయ్య దత్తుడు, జనక సంబంధం గోత్రం హరితస, దత్తత తరువాత గౌతమస గోత్రం, అనూ నక్షత్రం అనూరాధ" వివరాలు చెప్పాడు సత్యనారాయణ. అతను గోత్రాలు నక్షత్రం చెప్పాక సుబ్బలక్ష్మిగారు పంచాంగం తీసి చూస్తూ ఏదో ఆలోచనలో పడ్డారు.

"ఏమిటీ ఆయన దత్తుడా? ఆ విషయం ఇంతవరకు మాకు తెలియదు, నువ్వు ఎప్పుడూ చెప్పలేదు" అన్నారు నరసింహారావుగారు.

"అవును, మా పెళ్ళిలో జరిగిన గలాటా వల్ల ఆయన గురించి ప్రస్తావన నేను కావాలనే ఎప్పుడూ మీ దగ్గర తేలేదు" అన్నాడు సత్యనారాయణ.

ఈ లోపల సుబ్బలక్ష్మిగారు ఆలోచనలు ఒక కొలిక్కి వచ్చి "మోహన్ నక్షత్రం పునర్వసు, అనూ నక్షత్రం అనూరాధ గనుక సరిపోతుంది. కానీ ఇక్కడ రెండు విషయాలు తీవ్రంగా ఆలోచించవలసినవి ఉన్నాయి... ఒకటి మాది హరితస గోత్రం, విశ్వనాధంగారి జనక సంబంధ గోత్రం హరితస కనుక ఆయన పిల్లలికి హరితస గోత్రం వారినిచ్చి పెళ్ళి చెయ్యకూడదు మనవలకి చెయ్యొచ్చు. రెండవది పెళ్ళి సంబంధం కలుపుకునేటపుడు గోత్రాలలో ఋషులు కూడా కలవకూడదు అంటారు పెద్దలు. హరితస గోత్రం లోని, గౌతమస గోత్రంలోని మొదటి ఋషి ఆంగీరస వున్నాడు. మీరు రేపు ఓరుగంటి పార్వతీశంగారిని కలిసి ఈ విషయము గురించి అడిగి తెలుసుకోండి" అని నరసింహారావుగారితో అంది.

"అలాగే రేపు ఉదయం పార్వతీశంగారిని కలిసి మాట్లాడుతాను. ఇంతకీ కథా నాయకుడు ఇంకా సినిమా నుండి రాలేదా? వాడితో ఇప్పుడేమీ చెప్పకండి, రేపు ఓరుగంటాయనతో మాట్లాడిన తరువాత హీరోగారిని పిలిచి మాట్లాడుదాము" అన్నారు నరసింహారావుగారు.

***

మర్నాడు పార్వతీశంగారిని కలిసి ఆయనకి విషయం చెప్పి, అన్ని విషయాలు కూలంకషంగా చర్చించారు నరసింహారావుగారు. పార్వతీశంగారు అన్నీ విన్న తరువాత "మీ సహధర్మచారిణి చెప్పిన విషయం వాస్తవం. సగోత్రీకులు వివాహం చేసుకోకూడదు, అలాగే గోత్రాలలో మొదటి ఋషి కలవకూడదు. అయితే పిల్లలు ఇద్దరూ ప్రేమించుకున్నారు గనుక వేరే గోత్రం వారిచేత కన్యాదానం చేయించండి, వాళ్ళ గోత్రంలో కూడా ఋషులు కలవకుండా చూసుకోవాలి. ఈ ఇబ్బందులు ఏమీ లేకుండా మీ అల్లుడు, అమ్మాయి చేత కన్యాదానం చేయించండి అప్పుడు ఈ సమస్యలేమీ వుండవు" అన్నారు.

ఆ తరువాత నరసింహారావు దంపతులు, సత్యనారాయణ దం


పతులు ఉంకొకసారి సమావేశమయ్యారు.
“చూసారా, నేను చెప్పిందే పార్వతీశంగారు చెప్పారు. మరి ఇప్పుడు ఏం చేద్దాము?” అన్నారు సుబ్బలక్ష్మిగారు.
“ఏమయ్యా సత్యం, ఏమే వైదేహి మీరేమంటారు ?” అని అడిగారు నరసింహారావుగారు.
“పార్వతీశంగారు చెప్పినట్లు చేద్దాము, మేము కన్యాదానం



చెయ్యడానికి సిద్ధమే” అన్నారు వైదేహి, సత్యనారాయణ.
“సీతమ్మా నువ్వు ఏమిటంటావు?” అని అడిగారు నరసింహారావుగారు.

(ఇంకా వుంది)

# జీవిత విధానంలో మార్పులు - అన్నదమ్ముల అక్కచెల్లెళ్ళ అనుబంధాలు



మంగళంపల్లి సత్యమోహన్ సింగ్

కాలంతో పాటు బంధుత్వాలు వాటి మార్పులు - చిన్న నాటి ఆ కాలంలో అన్యోన్యతలు గుర్తు రావాలి. పిల్లలను పెంచి పెద్ద చేసిన తరువాత --- వారికి వివాహాలు అయిన తరువాత క్రమేపీ తల్లిదండ్రులు ఒంటరి తనం అనుభవిస్తున్నారు. మా కోడలు సరిగా ఉండదని కొందరు, మా అబ్బాయి భార్య మాట విని మమ్మల్ని పట్టించుకోడని కొందరు , ఎవరి బాధలు వాళ్ళు చెప్పుకుంటున్నారు. కోడలు మాత్రం ఎందుకు ఆప్యాయత చూపించాలి? మన వైపు నుండి మనం ఆమెతో ఎలా ఉండేవాళ్ళం అని ఆలోచించాలి. ప్రతీ స్త్రీ తన అల్లుడిని బాగా మర్యాద చేసి, కోడలు వైపుకి వచ్చేటప్పటికీ పెద్దగా పట్టించుకోవడం లేదు- ఎక్కడో నూటికి ఒక్కరు తప్ప- అల్లుడికి సరిగా మర్యాద చెయ్యక పోతే కూతురిని సరిగా చూడరేమో అనే ఆలోచనతో.

కొడుకు కోడలు ---- ఎవరి తల్లి దండ్రులని వారు, వారి వృద్దాప్యంలో చూసుకుంటే సరి కదా! వారి పిల్లల తో పాటు, తల్లి తండ్రుల బాధ్యత తీసుకోవాలి. --- కష్టపడి పెంచిన వారిని వదలకూడదు .

ఎవరి పనులు వారు చేసుకునే వయస్సు వరకూ పరవాలేదు- పిల్లలు దగ్గర లేక పోయినా! ఎవరు లేక పోయినా అన్నదమ్ములు -- అక్క చెల్లెల్లు బాధ్యత తీసుకుని --- వారికి అండగా నిలబడాలి బాధ్యత పిల్లల దే అయినా. వృద్ధాశ్రమాల జోలికి పోకుండా చూసుకోవాలి చివరి కాలంలో అండగ ఉండాలి. కనీసం ఏభయ్యో పడిలో పడిన ప్రతీ వారు బంధుత్వాలు జాగ్రత్తగా కాపాడుకోవాలి ఎందుకంటే ఎవరి అవసరం వస్తుందో —మాట పట్టింపులు రానియ్యకుండా చూసుకోవాలి. ఈ రోజుల్లో డబ్బుకి ఎవరికీ లోటు లేదు... ఆప్యాయతలకే లోటు.

అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు లేనివారు ఎవరినైనా తోడు ఉంచుకుని వారి బాగోగులు చూసుకోవాలి, వారి సహాయంతో తదుపరి జీవితం సాగించాలి....చివరి వరకు హాయిగ ఉండండి మీఇంటిలో మీరు. ఎవరి కుటుంబం వారు ఒక వసతి కల్పించు కోవాలి పెద్ద వారితో గడపడానికి అనువుగ అందరికి చెందే విధంగా.

అందరూ ఆలోచిస్తారు కదూ!

మళ్ళీ కలుద్దాం.

# గడి - నుడి

డా. చాగంటి కృష్ణకుమారి

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ■ | 4 | | 5 |
| | ■ | | ■ | | | | ■ | |
| 6 | | ■ | 7 | | | ■ | 8 | |
| ■ | ■ | 9 | ■ | | ■ | 10 | ■ | |
| 11 | | | | ■ | 12 | | | |
| | ■ | | ■ | 13 | ■ | | ■ | ■ |
| 14 | | ■ | 15 | | | ■ | 16 | |
| | ■ | 17 | ■ | | ■ | 18 | ■ | |
| 19 | | | ■ | | | | | 20 |

## సూచనలు : అడ్డం:

1. గ్రీకు పదమైన 'Dysprositos' అనగా దొరకటం దుర్లభం నుండి ఈ రసాయన విరళమృత్తిక లోహానికి పేరు పెట్టారు(5)

4 పాలి టెట్రఫ్లో రో ఇథిలిన్ (PTFE),($(C_2F_4)_n$) యొక్క వ్యాపార నామము( వెనకనుండి ముందు కి)(3)

6. క్షీరము (2)

7. వేదిక మీద ప్రదర్శించే ఒకానొక సాహిత్య ప్రక్రియ(3

8. బియ్యం(2)

11.ఈ ఆక్టినైడ్ మూలకాన్ని స్కాండినేవియన్ యుద్ధ దైవమైన ‘ థార్’ ( Thor,)పదంనుండి గ్రహించారు(4)వెనక నుండి ముందుకి

12.ఈ లోహానికి పేరును గ్రీకు పదమైన ‘thallos’ అనగా green twig నుండి గ్రహించారు (4)

14.మార్జాలము (3)

15. ఒడిషా రాష్ట్రానికి చెందిన ఒక సరస్సు, ఇక్కడికి అనేక జాతుల వలస పక్షులు వస్తాయి.(3)

16యు. స్ . 43వ అధ్యక్షుడు (2)

19 .పరమాణు సంఖ్య 63 గల లాథనైడ్ మూలకానికి పేరును ఈ ఖండం పేరునుండి గ్రహించారు(3)

20 . నాలుగవ పీరియడ్ కిచెందిన ఒకటవ గ్రూపు లోహం (5) అటుదిటుగా

## సూచనలు : నిలువు:

1.ఇది తల మీద జుట్టు ను రెండు భాగాలు గా విభజిస్తుంది (3) కిందనుండి పైకి

2.ఖ్యాతి (కిందనుండి పైకి) (2)

3. d బ్లాకు కి చెందిన ఈ లోహము పేరును స్పానిష్ పదమైన ‘platina’, (meaning little silver) నుండి గ్రహించారు (కిందనుండి పైకి) (4)

4. ఒక ద్వితీయా విభక్తి ప్రత్యయము (2) (కిందనుండి పైకి )

5. ఈ రసాయన మూలకము పేరుని లాటిన్ పదమైన ‘tellus’,(meaning Earth)నుండి తీసికొన్నారు (4)

8.ఆవర్త న పట్టికలో ఈ మూలకం 16వ సమూహంలో మరియు 5వ శ్రేణికి చెందుతుంది .(5)

9. గడ్డి (3)

10. రసన (3)

11. ఈ రసాయన మూలకం సంకేతం Eu (5)కిందనుండి పైకి

13. ఫ్రాన్స్ ని లాటిన్ భాషలో ‘ గాలియ’ అంటారు ( 'Gallia' ) ఈ మూలకపు పేరు ఈ పదంనుండి పుట్టింది (4)

17. వాటికన్ నగరపు అధ్యక్షుడు(2)

18. ---- పూసిన మారేడు కాయ(2)

20. హంఫ్రి డెవి కనుగొన్న ఈ లోహంపేరు ఇంగ్లీ ష్ పదమైన ‘ పొటాష్’ నుండి పుట్టింది ( వెనకనుండి ముందుకి) (5)

# ఆలోచించండి (18వ పేజీ తరువాయి)

'నమాజ్' టైము అని డాక్టరు ఆపరేషన్ చేయడం మానేస్తే? కార్తీకమాసం అని షుగరు పేషెంట్లు ఉపవాసాలు చేస్తే? మార్గశిర స్నానాలు అని వయోవృద్ధులు కటిక చలిలో చన్నీళ్ళ స్నానాలు మొదలెడితే?

చచ్చాక ఎక్కడికి పోతాం అనే ఆలోచన చేసే ముందు, మనం ఇబ్బంది పడకుండా ఇతరులకి ఇబ్బంది కలిగించకుండా ఎలా బ్రతకాలీ అని ఆలోచించడం ముఖ్యం కదా. అది బైబులయినా, ఖురాన్ అయినా, భగవద్గీత అయినా మరే పవిత్ర గ్రంథమయినా కాలానుగుణంగా మనిషికీ సమాజానికీ మేలు చేసేవిధంగా అన్వయించుకోవాలి గానీ, అందులో వ్రాసి వుందని గుడ్డిగా ఫాలో అవకూడదుగా! ప్రవచకులు ఎన్నో సందర్భానుసారంగా చెబుతారు. ఆ సందర్భానికి వారు చెప్పినవి సరైనవే. వాటిని నిత్యమూ ఆచరించడానికి వీలవుతుందా? ఇది ఎవరికివారు ఒక్కసారి ఆలోచించండి.

PS: ఇది ఎవరినీ విమర్శించే ఉద్దేశ్యంతో వ్రాయలేదని మనవి. మతం పేరుతో, ముక్తి పేరుతో పరాకాష్టకి చేరుకున్న చాదస్తాలని ఒకసారి గమనించమని వ్రాస్తున్నది. తప్పైతే క్షమించండి.

మళ్ళీ కలుద్దాం.

మీ భువనచంద్ర

### జూన్ నెల గడి-నుడి సమాధానాలు


| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| టా | | | నా | వె | ల్ | క | రో | నా | పై | ర | స్ | | | స్పై |
| క్సో | | ము | | | రో | | | | రి | | | వి | | న్ |
| ప్లా | | రీ | లు | | క | మి | లి | న | | ము | | ను | | ఫ్లూ |
| స్మా | ర్థు | లు | | కా | | ల్లు | | | గ | త | | త | లి | జ్వ |
| గోం | | | మి | నిం | గో | కో | క | ల్ | సె | ప్సి | స్ | | | రం |
| డి | | ఊ | | డు | | క | | పి | | ఈ | | ళ | | |
| యా | నాం | | వ | | వి | | ర | | దం | | పా | | శ్న | |
| మ్ | | అ | డ | వి | పం | ది | | అ | డ | వి | దు | న్న | | ఇ |
| | ఖ | | లు | | చి | | ణ | | ము | | లు | | రో | బో |
| | | ఋ | | ద్వై | | అ | | ము | | ప | | క్ష | | లా |
| ఎ | | | జీ | వాం | త | స్థ | వి | ష | ప | దా | ర్థం | | | హె |
| న | ర్మ | ద | | శ | రం | | | హి | | లు | | చి | సూ | మ |
| ఫో | | వ | | ము | | దు | బిం | మ | హి | | ర్యా | లా | | రా |
| లి | | నం | | | డి | | | | దే | | | ఇ | | జి |
| జ్ | | | టొ | బా | కో | మై | సె | క్ | పై | ర | స్ | | | క్ |

# తెలుగు పద్య రత్నాలు - 13



## ఆర్. శర్మ దంతుర్తి

అని. “అబ్బే ఇప్పుడే నాకు ఇలా భగవంతుణ్ణి చూపిస్తే నేను నమ్ముతా లేకపోతే నమ్మను” అనేవారికి సరదా ప్రశ్న వేస్తారు స్వామి సత్యానందగారు. మీరు పాఠశాలలో లెక్కలు నేర్చుకుంటున్నారనుకోండి. ఫలానా లెక్క ఎలా చేయాలో తెలియలేదు. అప్పుడు మీకు ఉపాధ్యాయుడు ఏం చెప్పాడంటే, “మొత్తం ఒకటి అనుకో ముందు. చివరిలో సులభంగా సమాధానం వస్తుంది.” మీరు ఆయనని నమ్మి సరే మొత్తం ఒకటి అనుకుని చివరకి సమాధానం రాబడుతున్నారు. అంటే చిన్న లెక్క విషయంలో మీరు ఉపాధ్యాయులు చెప్పినది నమ్మి మొత్తం ఒకటి అనుకుని చివరకి అసలు విషయం తెలుసుకుంటున్నారు కదా? అలాగే సముద్రంలో పెద్ద అగ్ని పర్వతాలు ఉన్నాయనీ అంతరిక్షంలో కృష్ణబిలాలు ఉన్నాయనీ ఎవరో ఎక్కడో చూసి చెప్తే, వాటిని మనం చూడ(లే)కపోయినా, నమ్మడానికి సిద్ధంగా ఉన్నాం. కొన్నాళ్ళకి “అబ్బే నేను ఫలానా రోజున చెప్పినది తప్పు” అంటే ఆ తప్పుని కూడా ఒప్పుకోవడానికి మనం ఎప్పుడూ సిద్ధమే. మరి రామకృష్ణులూ, రమణులూ చెప్పినట్టు భగవంతుడు ఉన్నాడు అనుకుని ఆయన్ని తెలుసుకోవడానికి ప్రయత్నం చేయమంటే వాళ్లని ఎందుకు నమ్మలేకపోతున్నాం? చిన్న లెక్క విషయంలో ఉపాధ్యాయులు చెప్పినది నమ్మే మనం ఈ మహర్షులు చెప్పినది, “నేను తెలుసుకున్నాను. నీకు



కూడా సాధ్యమే” అంటే – అదీ ఈ సృష్టి అంతా చేసిన, ఏదైనా చేయగలిగిన భగవంతుణ్ణి - ఎందుకు నమ్మలేకపోతున్నాం? అదీ మన పరిస్థితి. ఎప్పుడైతే భగవంతుడు ఉన్నాడు అని నమ్మి ఆయన్ని చేరడానికి ప్రయత్నిస్తామో అప్పుడు ఒక్కో మెట్టూ ఎక్కుతూ చివరకి భగవంతుడు ఎక్కడో లేడనీ, సర్వత్రా ఉన్నది ఆయనేననీ శుకమహర్షి చెప్పినట్టూ ‘హరిమయము విశ్వమంతయు’ అనీ మనకి తెలుసి వస్తుంది. ఇలా తెలియడానికి బుద్ధుడూ, వివేకానందులూ చేసినట్టు సర్వసంగ పరిత్యాగం చేయడానికి, దేనినైనా వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. అప్పుడు, అన్నీ వదులుకున్న మనని ఆదుకోవడానికి భగవంతుడు ఎల్లవేళలా, అంబరీషోపాఖ్యానంలో చెప్పినట్టూ – కాసుకుని కూర్చుంటాడు. నాకు మంచి జరిగితే భవగంతుడున్నాడు, చెడు జరిగితే ‘ఆ పోవయ్యా దేవుడుంటే ఇలా జరుగుతుందా?’ అనుకునేవాడికి భగవంతుడు ఎందుకు కనిపించాలి? మొత్తం ఒకటి అనుకుని లెక్క చేయడానికి మొదలుపెట్టాక సరైన సమాధానం రాకపోతే తప్పు

మనదా, ఉపాధ్యాయుడిదా? స్థూలంగా ఇదే విషయం చెప్పే ఈ నెల పద్యం మళ్ళీ మహాభాగవతంలోనిదే. "నేను ముల్లోకాలూ వెతికాను ఎక్కడా లేడు, నువ్వు ఉన్నాడనే శ్రీహరి ఎక్కడున్నాడురా, చూపించు" అని హిరణ్యకశిపుడు గర్జించి అడుగుతూ ఉంటే, ప్రహ్లాదుడు 'ఇందుగలడందులేడని సందేహము వలదు..' అని ఖచ్చితంగా చెప్తున్నప్పుడు ఆ విషయం నిరూపించడానికి ప్రతీ అణువులోనూ శ్రీహరి కాచుకుని ఉన్నాడు అని చెప్తున్నాడు పోతన. ఎలా కాసుకుని ఉన్నాడు శ్రీహరి? నరసింహాకృతిలో అచ్యుతుడిగా. చ్యుతి అంటే పతనము, నాశనం లేనివాడు. నరసింహాకృతి ఎందుకంటే, హిరణ్యకశిపుడు తాను ఎలా చావాలో బ్రహ్మ ఇచ్చిన కోరిక ద్వారా తానే కోరుకున్నాడు కదా?

మ. "హరి సర్వాకృతులం గలం" డనుచుఁ బ్రహ్లాదుండు భాషింప స
త్వరుఁడై "యెందును లేఁడు లేఁ" డని సుతున్ దైత్యుండు తర్జింప శ్రీ
నరసింహాకృతి నుండె నచ్యుతుఁడు నానా జంగమస్థావరో
త్కర గర్భంబుల నన్ని దేశముల నుద్దండ ప్రభావంబునన్. (ప్రహ్లాదోపాఖ్యానం 7.277)

ఈ పద్యంలో ఉన్న విశేషం ఏమంటే, "శ్రీ నరసింహాకృతి నుండె నచ్యుతుఁడు నానా జంగమస్థావరోత్కర గర్భంబుల నన్ని దేశముల నుద్దండ ప్రభావంబునన్" అనేది. నరసింహాకృతి ఎందుకో చెప్పుకున్నాం. "నానా జంగమస్థావరోత్కర" అనడం ఎందుకంటే తన భక్తుడు హామీ ఇచ్చేసాడు కదా, "ఇందుగలడందులేడని సందేహము వలదు.." అంటూ? ఏమో ఈ గడ్డిలో చూపించు, ఈ ఖడ్గంలో చూపించు, ఈ సింహాసనంలో చూపించు, ఈ స్థంభంలో చూపించు అంటే, అక్కడనుంచి బయటకొచ్చి భక్తుడు అన్నది నిజమే అని నిరూపించడానికి ఒకటైతే రెండోది శుకమహర్షి చెప్పినట్టూ "హరిమయము విశ్వమంతయు.." ప్రపంచంలో ఈ భగవంతుడు తప్ప మరొకటి ఏమీ లేదనే విషయం మరోసారి నిర్ధారించడానికి.

భగవద్గీతలో కృష్ణుడు విశ్వరూపసందర్శనం చూపించడానికి ముందు విభూతియోగంలో చెప్తాడు, "అర్జునా ఈ సృష్టి మొత్తంలో, స్థావర జంగమాలలో నా అంశ లేకుండా నిలబడగలిగేది ఏ ఒక్కటీ లేదు" అని. ఇదే మరోసారి ఈ పద్యంలో చెప్తున్నాడు పోతన – నానా జంగమస్థావరోత్కర గర్భంబుల నన్ని దేశముల – అంటూ. చివరిగా చెప్పేదేమంటే అడగ్గానే బయటకి రావడానికి శ్రీహరి ఉద్ధండ ప్రభావం తో కాసుకుని ఉన్నాడు. ఆ ప్రభావం ఎందుకంటే, హిరణ్యాకశిపుడు మామూలు వాడా? ఎవరిచేతా ఎటువంటి ఆయుధాల చేతా సంహరింపబడకూడదని వరం సంపాదించుకున్నాడు కదా?

హిరణ్యాక్ష, హిరణ్యకశిపుల గురించి మరో విషయం ఏమిటంటే రాక్షసులైనా వీళ్ళిద్దరూ తన కావలి భటులు కనక మహావిష్ణువుకి వీరంటే అత్యంత ఇష్టం. హిరణ్యకశిపుడంటే మరింత ఇష్టం కనక తన వళ్ళో కూర్చోబెట్టుకుని మరీ ఏ ఆయుధాలూ వాడకుండా అతను ఎలా కోరుకున్నాడో అలాగే సంహరించాడు కదా? ఇదే విషయం నారదుడు ధర్మరాజుతో చెప్తూ అంటాడు భాగవతంలో మరోచోట – "అసలు భగవంతుణ్ణి చేరడానికి ఆయనకి విరోధిగా జన్మించడమే మంచిదని నాకు తోస్తుంది ఒక్కొక్కప్పుడు ఎందుకంటే విరోధంతో అయితే ఒకటి రెండు జన్మలలో ఆయన కనిపిస్తున్నాడు ఈ హిరణ్యకశిపుడికీ, కంసుడికీ కనిపించినట్టు. కానీ భక్తుడు అయితే మాత్రం అనేకానేక జన్మలు ఎత్తినా భగవద్దర్శనం చాలా కష్టంగా ఉంది" అని.

# దేశమాత దీవెన



## ఆదూరి హైమవతి

ఆరోజు తమ మేనకోడలికి పెళ్ళి కుదిరిందని వచ్చిన ఉత్తరం పట్టుకుని ఆఘమేఘాలమీద బయలుదేరి వచ్చింది మేనత్త మేఘన.

" ఏంటీ! ఒక్కగా నొక్క కూతుర్ని మిలటరీలో పని చేసేవాడికిచ్చి చేస్తున్నారా రాఘవా!అన్నయ్యా!-వారికి లేకపోతే నీకన్నా ఆలోచన ఉండద్దూ! మీ అందరికీ ఏమన్నా పిచ్చా? ఎం.ఏ. చదివి టీచరుద్యోగం చేస్తున్న రుద్రమణికి పెళ్ళికొడుకే దొరకడా! ముగ్గురన్నలముద్దుల చెల్లాయి రుద్రమణి!.."అంటూ ఏదేదో మాట్లాడుతున్న మేనత్త మాటలకు అడ్డొచ్చాడు మణి పెద్దన్న ప్రదీప్ రాఘవన్ .

"అత్తా! మణి ఇష్టపడ్డాకే ఈ సంబంధం స్థిరం చేశాం. వాళ్ళ స్కూల్లో పని చేసే పెద్ద పంతులు ప్రకాశం గారి ఏకైక కుమారుడు శివాజీ.వారిది దేశభక్తి గలకుటుంబం. చాలా మంచి మనుషులు. అంతా సెటిలైంది మేఘనత్తా! ముందుగా నీకే తెలియపరచాము. నీకంటే మాకు ముఖ్యులు ఎవరున్నారు చెప్పు-!వివాహం కూడా చాలా సింపుల్గా చేయమన్నారు. నీకు తెల్సుగా మణికి దేశభక్తి ఎక్కువని, దేశానికి సేవచేసేవాడే తనకు భర్తగా కావాలని పట్టు పట్టింది అత్తా!" అని ఆమెను స్థిమిత పరిచాడు ప్రదీప్ రాఘవన్ .

అంతావిన్నాక అంగీకరించింది మేఘన. ఆమెకు రుద్రమణి అంటే ప్రాణం. తనకు కొడుకులు లేక పోడాన తన ఇద్దరు కూతుళ్ళతో కలుపుకుని మూడో కూతురిలా ప్రేమిస్తుంది ఆమె రుద్రమణిని. కొడుకు వుంటే మణిని వదులుకునేది కాదు.



అంతా తానే అయి చకచకా పెళ్ళిపనులు చేసింది మేఘన. అలా అనుభవమున్న మేఘనత్త తోడుగా వుండి అన్నీ చేయడం అందరికీ చాలా సంతోషాన్నీ తృప్తినీ ఇచ్చింది. పెళ్ళిపనులన్నీ కుదురుగా పూర్తై శివాజీకీ రుద్రమణికీ వివాహం జరిగిపోయింది.

శివాజీ శలవు పూర్తై తిరిగి డ్యూటీలో జాయినవను వెళ్తూ మణితో ఇలా అన్నాడు.

"మణీ! నీలాంటి భార్య నాకూ, నీవంటి ఉత్తమురాలు కోడలుగా మా తలిదండ్రులకూ లభించడం మా అదృష్టం. ఒకరకంగా నీకుమాత్రం అన్యాయమే! నేను ఏడాదికి మూడు నెలలు మాత్రమే రాగలను. అదీ నమ్మకం వుండదు ఒక్కోమారు. అందాకా అమ్మా నాన్నలకు నీవే దిక్కు, వారే నీకు అండా దండా" అంటూ బాధ పడ్డాడు.

"మీరేమీ విచారించకండి, వారిని మీలాగా చూసుకుంటాను. దేశమంటే ఇలా భక్తి ఉన్న వ్యక్తి నాకు భర్తగా లభించాలని కోరుకున్నాను. నా కోరికను భగవంతుడు తీర్చాడు. క్షేమంగా వెళ్ళి లాభంగా తిరిగి రండి. మీ రాక కోసం మేమంతా వేయికళ్ళతో ఎదురుచూస్తుంటాం" అంటూ ధైర్యం చెప్పి పంపింది రుద్రమణి.

మరుసటి సంంవత్సరం లాభంగానే వచ్చాడు శివాజీ. ప్రెమోషన్ తో. అతడికీ లాభాన్ని అందించింది రుద్రమణి వంశోధ్ధారకునితో.

మరి రెండేళ్ళకు శివాజీకి ఇంకో ప్రమోషన్ వచ్చింది. అలా అలా శివాజీకి పెద్ద మిలటరీ ఆఫీసరయ్యాడు. రుద్రమణి

ముగ్గురు పిల్లల తల్లైంది.ఇద్దరు కొడుకులూ ఒక కుమార్తె.

భర్త దూరంగా ఉన్నా బిడ్డలను బాగాచదివించి దేశ భక్తులుగా తయారు చేసింది. తండ్రి మరణ వార్త విని వచ్చిన శివాజీ చివరి రోజుల్లో తాను దగ్గర లేనందుకు ఎంతో బాధ పడ్డాడు. కర్మ క్రతువులు పూర్తవుతుండగానే దేశ సరిహద్దుల్లో, మనదేశ సరిహద్దులను నియమాలను అతిక్రమించి దాటను యత్నించే విద్రోహుల కదలికలు పసికట్టిన అధికారులు శివాజీని వెంటనే రమ్మని టెలిగ్రాం ద్వారా కబురంపారు.

శివాజీ ఆఘమేఘాలమీద బయల్దేరి తిరిగివెళ్ళాడు. అతడికి దేశమంటే ప్రాణం. దేశ రక్షణలో తన సర్వస్వాన్నీ అర్పించను వెనుకాడని అద్వితీయ దేశ భక్తుడు

వెళ్ళేముందు,"మణీ! ఈ సారి రిటైరై వచ్చేస్తాను. నిన్నూ, అమ్మనూ, పిల్లల్నూ చూసుకుంటాను" అని చెప్పివెళ్ళాడు.

రుద్రమణి పెద్దకొడుకు మిలటరీ డాక్టర్, రెండో కొడుకు విమానాలు తయారు చేసే కంపెనీలో ఇంజనీర్. కుమార్తె లక్ష్మీబాయి కేంద్రీయ విద్యాలయంలో లెక్చరర్. శివాజీ రాగానే ముగ్గురికీ పెళ్ళిళ్ళు చేయాలని ఆలోచిస్తున్న రుద్రమణికి అశనిపాతంవంటి వార్త అందింది.

శివాజీ మరికొందరూ వెళుతున్న యుద్ధవిమానం మాయమై పోయిందని ఎంతవెతికినా కనపడలేదని దాన్లో శివాజీతో పాటుగా పది మందిమిలటరీ ఆఫీసర్లు ఉన్నారనీనీ.

అతడి తాలూకా వస్తువులన్నీ పంపుతున్నామని వార్త అంది మణి దిగ్భ్రమలో పడిపోయింది. ఆదిగులుతో భాస్కర్ తల్లి తుది శ్వాస విడిచింది.

"ఎంతకాలమని చింతిస్తాం చెప్పు చెల్లాయ్! బావగారు దేశభక్తులు, దేశంకోసమే ప్రాణం అర్పించారు. దేశ రక్షణ లో ప్రాణాలను పణంగా పెట్టే అసలైన దేశభక్తులు మిలటరీ ఉద్యోగులు. ఏంచేస్తాం చెప్పు మణీ! కావల్సిన పనులు వేగవంతం చేసుకో, గుండె దిటవు చేసుకో, అన్నీ తెలిసే కదా నీవీ సంబంధం అంగీకరించావు. బావ మనస్సు నీవు దుఃఖించి కష్టపెట్టకు. బావ గారి ఆత్మకు శాంతి ఉండదు. 'ధైర్యే సాహసే మణిః.'అని ఋజువు చేసుకుని బావ ఆత్మకు శాంతి కలిగించు. నీపేరే రుద్రమదేవి నాన్నగారు రుద్రమణి అని నీకు పేరు పెట్టారుకదా! రుద్రమదేవంత ధైర్యం ఉండాలినీకు ఎప్పటికీ" అని ధైర్యం చెప్పారు అన్నలు ముగ్గురూనూ.

మణి అన్నల మాటలు మనస్సుకు పట్టించుకుని ముగ్గురు పిల్లలకూ చక్కని సంబంధాలు అన్నల సాయంతో చూసి వెంట వెంటనే మూడేళ్ళలో ముగ్గురి పిల్లల పెళ్ళిళ్ళూ చేసేసింది.

"అమ్మా! ఇంతకాలం ఎంతో ఓర్పుతో నేర్పుగా మమ్మల్ని పెంచి పెద్దచేశావ్. ఇహ నీవు హాయిగా విశ్రాంత జీవనం గడుపు, పెద్దన్నతో హిమాచల్ ప్రదేశ్ లోనో, చిన్నన్నతో బెంగుళూరులోనో, నాతో అలహాబాద్ లోనో ఉండు. ఒంటరిగా మాత్రం ఇక్కడ ఉండటం మే మెవ్వరం అంగీకరించం" అంది కుమార్తె లక్ష్మీబాయి. "

తల్లీ లక్ష్మీ! మీఅందరికీ అమ్మమీద ఉన్న ప్రేమకు నాకు చాలా ఆనందంగా ఉంది. కానీ మీనాన్నతో వివాహం, మీ అందరి పుట్టుకలూ, తాతా, బామ్మగార్లూ నివసించిన ఈ ఇంటిని వదలి నేనెక్కడికీ రాలేను. ఏమో మీనాన్నగారు ఎక్కడైనా బ్రతికి ఉండి ఎప్పటికైనా తిరిగివస్తే నేనిక్కడ లేకపోతే ఎలా? అందరం ఏమయ్యామో అని ఆయన భయపడరూ?మన జాడ ఆయనకెలా తెలుస్తుంది చెప్పూ?" అంది కళ్ళలో నీరు కారుతుండగా.

"అమ్మా! నీదెంత పాజిటివ్ థింకింగ్ అమ్మా! ఇలాంటి మనస్సు, ఆలోచన మాకూ దేవుడు ఇవ్వాలని కోరుకుంటున్నాను. పాజిటివ్ థింకింగ్ వల్ల పాజిటివ్ వైబ్రేషన్స్ వస్తాయి, దానివల్ల శుభపరిణామాలు లభిస్తాయి. అమ్మా! నీవెంతో గొప్ప ఆలోచనాపరురాలివి!" అంటూ తల్లిని ఆలింగనం చేసుకుంది లక్ష్మీబాయి.

తల్లి అలా అన్నాక ఎవ్వరూ ఆమెను బలవంత పెట్ట లేదు.

అంతావెళ్ళిపోయాక రుద్రమ-

ణి తన ఉపాధ్యాయ వృత్తిలో మునిగి పోయింది. ఆమెకు వృత్తిపట్ల చాలా ప్రేమ, అంకిత భావమూనూ. బాలబాలికలను దేశభక్తులుగా చేయనే ఆమె ఆ వృత్తి చేపట్టింది,

ఆరోజు శివాజీ జన్మదినం. రుద్రమణి పనిచేసే స్కూల్లో అతడి సేవల గురించీ, దేశభక్తి గురించీ ఆ నగరం లోని పెద్దలు ఎంతో గొప్పగా ఉపన్యసించారు. సర్కార్ స్కూళ్లలో పేద పిల్లకందరికీ, వృద్ధా శ్రమంలో వృధ్ధులకూ, అనాథ శరణాలయాల్లో బిడ్డలకూ, బట్టలూ స్వీట్సూ పంచి వచ్చింది రుద్రమణి అందరిసహాయంతో.

రోజులు సాగుతున్నాయి ఎవ్వరిప్రమేయం లేకుండానే.

శివాజీని అతడి పుట్టిన రోజున అంతా పొగట్టం, అతడి దేశభక్తిని గూర్చి మాట్లాడటం, విన్నప్పటినుంచీ శివాజీ పదేపదే గుర్తువస్తుండగా మరునాడు ఉదయం అతడి చిత్రపటం ముందు జ్యోతి వెలిగించి,

"మీ బిడ్డల నందరినీ నా శాయ శక్తులా పెంచిపెద్దచేసి, దేశభక్తులుగా తీర్చిది ద్దాను. మీరు లేరన్న లోటుతప్ప నా బాధ్యత లన్నీ తీర్చుకుని దేనికోసమో తెలీకుండానే ఎదురు చూస్తున్నాను" అంటూ కంటనీరు పెట్టుకుంటుండగా డోర్ బెల్ మోగింది.. వెళ్ళి చూసి ఒక్క క్షణం నిరుత్తరురాలైంది మణి. వచ్చింది ఎవరో కాదు, తాను ఎవరికోసం ఇంతకాలంగా కళ్ళలో వత్తులు వేసుకుని, తప్పక తిరిగి వస్తారని నిండు మనస్సుతో ఎదురుచూస్తూ ఉందో, తన సర్వస్వం ఐన శివాజీ!. "మణీ ! నేనే!" అంటూ దగ్గరకొచ్చి ఆలింగనం చేసు కుంటున్న వ్యక్తిని పట్టి పట్టి చూస్తూ "మీరు -- నిజమే నా ! నా- కళ్లను నేను నమ్మవచ్చా?" అంది ఉద్వేగంతో.

"మణీ! నేనే! నమ్ము. విమాన ప్రమాదంలో ఎక్కడో పడి పోయాం మేమంతా. అడవిలోంచీ ఎలా బయట పడ్డామో మాకే తెలీదు. కోయ దొరలు కాపాడారు. మాలో కొందరు ఇంకా కోలుకోనే లేదు. మరికొందరు ఏమయ్యారో తెలీనే లేదు. మా విమానాన్ని ముష్కరులు పేల్చేశారు. క్రిందపడి ప్రాణాలతో ఉండటం చిత్రమే! మెదడుకు తగిలిన దెబ్బవల్ల జ్ఞాపకశక్తి పోయింది. నేనేవరో నాకే తెలీకుండా ఈ ఎనిమిదేళ్ళూ గడిచి పోయింది. మనిషిగా ఉన్నానేగానీ ఏమీ తెలియలేదని కోయదొరచెప్పాడు. ఆ ధన్వంతరి కోయదొర వాడిన మూలికావైద్యం వల్ల 10 రోజులక్రితం తిరిగి నాకు మెల్లిగా జ్ఞాపక శక్తి వచ్చింది. మా అధికారులకు సమాచారం తెలిపాను. వారు నిన్ననే నన్ను హెలికాప్టర్ ద్వారా తెచ్చి రాజధానిలో దింపారు. మిగతావారిని వైద్యశాలలకు తరలించారు. తప్పక నీవు ఇక్కడ నా కోసం ఎదురు చూస్తూ ఉంటావని భావించి నేను వెంటనే వచ్చాను "మణీ! నిన్న ఆంధ్ర దేశం వచ్చాక అదృష్టవశాత్తూ పాత న్యూస్ పేపరొకటి దొరికింది. నీవు నా జన్మదినం నాడు చేసిన సేవాకార్యక్రమాల విశేషాలు చదివి ఎంతో సంతోషించాను. ఇదో ఈ పేపర్ వల్లే నీవు ఇంకా ఇక్కడే నాకోసం ఎదురుచూస్తూ ఉన్నావని వచ్చేశాను" అంటూ శివాజీ చెప్పాక రుద్రమణి వెంటనే ఆ శుభ సమాచారం తన బిడ్డలకూ అన్నలకూ, మేన త్తకూ తెలియ పరిచింది. అంతా ఆఘమేఘాల మీద వచ్చి వాలారు.

అన్నలంతా "అమ్మా! మణీ! నీ జీవితంలో తిరిగి వసంతం వచ్చిందమ్మా! మీ దేశభక్తే మిమ్ము కాపాడింది. దేశమాత కరుణ చాలా గొప్పది" అని సంతోషంతో ఆమె నుదురుపై ముద్దులు పెట్టి ఆనందించారు.

"అమ్మ పాజిటివ్ ఎనర్జీ నాన్న గారిని తిరిగి తెచ్చింది మా ఇంటికి వెలుగు తెచ్చింది. మా నాన్న దేశభక్తీ, మా అమ్మ మంచి మనసూ మా ఇంట తిరిగి వెలుగు నింపింది. మేం మీ పిల్లలం కావడం నిజంగా మా అదృష్టం" అంటూ అమ్మా నాన్నల చుట్టూ తిరుగుతూ క్లాప్స్ కొట్టారు పిల్లలంతా.

మేనత్త వారందరినీ చిరునవ్వుతో మురిపెంగా చూసుకుంటూ అందరికీ పెద్ద పళ్ళెంలో ఎర్రనీటిలో కర్పూరం వెలిగించి దిష్టి తీసింది.

- సరిహద్దుల్లోని వీర సైనికులకు అంకితం.

# మా ఊరి నందుల ఆత్మీయ కథ



## నందుల ప్రభాకర శాస్త్రి

(గత సంచిక తరువాయి)

ఊర్లో వున్న యువకులు చాలామంది ఈ చర్యను అవమానంగా భావించారు. లారీల టైర్లకు గాలి తీశారు. 'ఎంత ధైర్యముంటే లారీలతో జనాలను తోలుకొచ్చి దొమ్మీకి దిగుతారు?' అంటూ పౌరుషాలు ప్రదర్శించారు.

పెద్దక్క సాహసాన్ని, సమయస్ఫూర్తిని, నిర్వహణా శక్తిని ఊరి జనం మెచ్చుకున్నారు. స్త్రీలయితే పురుషాధిక్యతను తాము కూడా సమర్థవంతంగా తిప్పికొట్టగలమని లోలోపల సంతృప్తి పడ్డారు. ఉదయం పదిగంటల వరకు పంచాయతీ సాగింది. చివరకు పోలీసులు కేసు లేకుండా వదిలిపెట్టటానికి పంచాయతీ తీర్మానించింది.

అప్పుడే ఊడిపడ్డాడు సుబ్బారాయుడు. ఇక్కడేం జరిగిందో తెలుసుకుని పెద్దక్కను అభినందించాడు. నాగమ్మ చిమ్మ చీకట్లో కంపచెట్లలో, బండరాళ్ళలో పడి రాత్రంతా ఎలా ప్రయాణము చేసింది, దారిలో స్మశానాలు దాటుకుంటూ, ఊరు తగలకుండా తెల్లవారేటప్పటికి 'నాగమ్మ'ను వాళ్ళ ఇంటికి చేర్చితే కాబోయే మొగుడు కూడా గుర్తుపట్టలేక ఎవరని తెలియక తికమక పడిన విధానం, ఉన్నవి, లేనివి... తన హీరోయిజాన్ని, నాగమ్మ ధైర్యాన్ని పూసగుచ్చినట్టు చెబుతుంటే లారీల్లో వచ్చిన జనం, ఊర్లో జనం ఏదో 'సస్పెన్స్' సినిమా చూసినట్లు అబ్బురపోయారు.

నాగమ్మ వివాహం తను కోరుకున్నవాడితోనే జరిగింది. పెండ్లికి అంతా కలిశారు. మళ్ళీ కుటుంబమంతా కలిసి మెలిసి జీవించటం ప్రారంభించారు ఏ అరమరికలు లేకుండా.

### సహజీవనం

నవనాగరిక సమాజంలో స్త్రీ పురుష సంబంధాలు, స్త్రీ-స్త్రీ సంబంధాలు, పురుష-పురుష సంబంధాలు లాంటి అనేక రకాలైన సంబంధాలు వికసించి స్వలింగ సంపర్కాల వరకు చేరుకున్నాయి. ప్రతి సంబంధానికి మనం ప్రభుత్వ ఆమోదం, ప్రజల ఆమోదం పొందుతున్నాము. ఇంకా ముందడుగు వేసి మానవ-మృగ సంబంధాలు, మనిషి-మరమనిషి సంబంధాలకు చేరుకుంటామేమో!

మనిషి సంఘజీవనం నేర్చుకున్నప్పటినుంచీ కలిసి జీవించటానికి కట్టుబాట్లు తయారు చేసుకున్నాం. అవి జీవనం సజావుగా సాగటానికై ఏర్పరచుకున్నవి. ప్రస్తుతం వివాహం, వివాహ వ్యవస్థ కొంత భారమవ్వటం, ఎవరి స్వాతంత్ర్యం వారు కోరుకోవటం, స్త్రీ పురుష సమానత్వం



కొరకు పోరాటాలు, ఆరాటాలు సాగించటం.... ఆడపిల్లలను మగ పిల్లలలాగా పెంచి సమానత్వము తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంటే... మరోవైపు మగపిల్లలు ఆడపిల్లల్లాగా పెరిగి సున్నితత్వాన్ని, సుకుమారత్వాన్ని పుణికి పుచ్చుకునేలాగా చేసి ప్రకృతి తన సమతుల్యతను తానూ సరిచేసుకుంటూ వుంది.

నవీన సమాజంలో సహజీవనం ఒక విప్లవాత్మక ధోరణిగా కనిపిస్తుంది. తనకిష్టమైన వారితో కలిసి జీవిస్తూ జీవితాన్ని పండించుకోవటం అయితే... ఇందులో ఏ ఆశలు, ఆశయాలు, ఇచ్చిపుచ్చుకోవటాలు వుండవు. అప్పుడే ఆ సహజీవనం సజావుగా సాగిపోతుంది. అలా కాకుండా ఏదో ఆశించి, ఏదో పొందాలని, తనకు దొరకని దానిని వెతుక్కుంటూ వేటసాగిస్తే సహజీవనం సార్థకమవ్వదు.

సహజీవనం సాగించేవాళ్ళు తప్పనిసరిగా ఒకే గూటిలో వుండి, ఒకే కంచం, ఒకే మంచం పంచుకోవాలని ఏమీ లేదు. సహజీవనమన్నది భౌతికాంశాలకు అతి తక్కువ ప్రాధాన్యతనిచ్చే ప్రక్రియ. అవ్యక్తానుభూతి పొందుతూ ఎవరి పనుల్లో వారు నిమగ్నమవుతారు.

ఇలా సహజీవనం చేసే జంటలు మా ఊరిలో నాలుగైదు వుండేవి. వారి జీవన విధానాన్ని ఎవరూ తప్పు పట్టేవారు కాదు. ఎవరికీ అభ్యంతరాలు వుండేవి కావు. సంఘ వ్యతిరేకత కనిపించేది కాదు.

భర్త చనిపోయిన ఒక స్త్రీ చాలా కాలం దోసెలు పోసుకుని జీవించేది. ఉదయం ఏడు గంటలకు ఊరి పొలిమేరల వరకు ఈమె దోసెల ఘుమఘుమలు, ఎర్రగడ్డల పచ్చడి ఘాటైన వాసన ఊరి జనాలను ఊరించేది. ఈమె పేరు ఎవరికీ ప్రచారంలో లేదు గానీ ఫలానా వారి పెళ్ళాం అని పిలిచేవారు. భర్త పేరు రామయ్య అనుకోండి. ఈమె రామయ్య పెండ్లాం. దోసెల అంగడి పేరు కూడా రామయ్య పెండ్లాం అంగడి. చివరివరకు ఒక వ్యక్తి ఈమెకు సహాయపడుతూ దోసెల రుచి, వాసన ఆస్వాదిస్తూ ఆమె పంచన పడివుండేవాడు.

మరొక భర్త చనిపోయిన స్త్రీ, భార్య చనిపోయిన పురుషుడు సహజీవనం చేసేవారు. ఇద్దరూ విడివిడిగా అంగడి పెట్టుకున్నారు. వస్తువులు కొనటానికి దగ్గరలోని పట్టణానికి కలిసే వెళతారు. కలిసే జీవిస్తారు. ఇద్దరికీ పిల్లలున్నారు. ఎవరి వ్యాపారం వారిది. ఒకరికొకరు సహకరించుకుంటారు.

ఆర్థికంగా ఎవరూ ఎవరినీ యాచించరు. ఎవరిపైనా ఎవరూ అధికారం చలాయించరు. వ్యాపారంలో పోటీపడరు. అసూయ చేరనివ్వరు. చివరివరకూ కలిసే జీవించారు. వాళ్ళ పిల్లలు కూడా ఈ సహజీవనాన్ని ఏనాడు కించపరచలేదు.

భార్యాపిల్లలు వుండి మరో భర్త పోయిన స్త్రీతో సహజీవనం చేసినవారున్నారు. భర్త, పిల్లలు వుండి మరో భార్య పోయిన వ్యక్తితో సహజీవనం చేసినవారూ వున్నారు.

తన స్వంత మనుమరాలిని తన కొడుక్కి ఇచ్చి వివాహం చేస్తే ... మేనమామపై అమితమైన ప్రేమతో పెళ్ళికి ఒప్పుకుని...

(ఇంకా ఉంది)



# విద్యాలయాల్లో దేశభక్తి కార్యక్రమాలు

తుమ్మూరి రాంమోహన్ రావు



ఇటీవల తెలంగాణా ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు, చైనా సరిహద్దు ల్లోవాస్తవాధీన రేఖ వద్ద జరిగిన పోరాటంలో అసువులు బాసిన మేజర్ సంతోష్ కుటుంబాన్ని పరామర్శించడానికి సూర్యాపేట వెళ్లినట్లు టి.వీ లో చూశాను.అమరజవానుకు శ్రద్ధాంజలిఘటించడానికి,అర్థాంతరంగా కుటుంబాన్ని వదిలి దేశమాత సేవకై ప్రాణాలర్పించిన వీరజవాను ఇంటి లోని వాళ్లను ఓదార్చడానికి ,వాళ్లకు ఆర్థిక సహాయమందించ డానికివెళ్లటం జరిగింది. అనేక మంది పలు మాధ్యమాల్లో ఆ అమర జవానుకు అశ్రుతర్పణం చేయడం మనందరం చూస్తున్నాం.అది ఒక సైనికునికున్న విలువ.మన దేశపు రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారి నినాదం అప్పట్లో జై జవాన్ జై కిసాన్ బాగాప్రచలితమయ్యింది. అవును జై జవాన్ జై కిసాన్ ఈ రెండు శబ్దాలు ఏ దేశానికై కవచకుండలాలవంటివి.దేశ రక్షణ బాధ్యత జవానుదైతే, దేశ ఆర్థిక ప్రగతికి మూలకారణమైన వ్యవసాయరంగ బాధ్యత కిసాన్ ది.

చెప్పుకోవడానికి చాలా గొప్పగా కనిపించినా ఆ రెండు వృత్తుల పైపుయువతను దృష్టి సారించేట్లు చేయటం విషయంలో మనం వెనకబడిఉన్నామనిపిస్తుంది.అసలు దేశం గురించి విద్యార్థులు ఆలోచించట మన్న విషయంగురించి అటు ప్రభుత్వం ఇటు మేధావులు అందరూ విస్మరించారు.ఆ రంగాన్నిఎన్నుకోకపోయినా సరే కనీసం వారి సేవలను గుర్తించే పరిస్థితి ఎక్కడా కనిపించటంలేదు. దేశభక్తి అంటే అదేదో వింత పదం లా ఉంటుంది యువ తరానికి. దానికి వాళ్లను తప్పు పట్టి లాభం లేదేమో. మన విద్యా వ్యవస్థ కానీ సామాజికపరిస్థితులు గానీ రాజకీయాలుగానీ, ఏవీ దేశభక్తి అనే పదాన్ని మరచి పోయి చాలా రోజులయ్యింది.

ఒకప్పుడు పాఠశాలల్లో దేశభక్తి గీతాలు పాడేవాళ్లు,కార్యక్రమాల్లో. దేశభక్తిసంబంధించిన నాటికలు,నృత్యాలు బుఱ్ఱకథలు మొదలైనవి ఎన్నో స్కూల్ కరికులంలోభాగాలుగా ఉండేవి.ఇప్పుడే కార్యక్రమాల్లోనైనా సినిమా పాటలు,అసభ్యకరమైన సినిమాడ్యాన్సులు,పిల్లలు చేస్తున్నారు,తల్లిదండ్రులూ టీచర్లు చూసి ఆనందిస్తున్నారు.

అప్పట్లో ఎన్ని దేశభక్తి గీతాలుండేవి.గురజాడ, రాయ ప్రోలు,దేవులపల్లి,పడాల ఇంకాఎందరో. అప్పట్లో సినిమాల్లో కూడ శ్రీ శ్రీ లాంటివాళ్లు దేశభక్తి గీతాలు రాయటం జరిగింది.

ఎవరైనా వీరమరణం పొందినప్పుడు రెండు రోజులు హల్ చల్ చేసి మాధ్యమాల్లోముఖ్యంగా టీవీ ఛానెళ్లలో హోరెత్తించి అక్కడికే అయిపోయిందన్నట్టు చేతులుదులిపేసుకోవటం జరుగుతున్నది. అదైనా దేశమంటే ప్రేమనో ,సానికులంటే గౌరవంతోనోకాదు కేవలం టి.ఆర్.పి కోసమనేది స్పష్టంగా తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితులనుండి యువతరాన్ని బాధ్యతాయుత కర్తవ్యం వైపు మళ్లించేవారెవరు.పిల్లి మెడలో గంట కట్టే వాళ్లెవరు.ఒక నిర్వీర్యమైన తరం తయారవుతుంటేచూస్తూ ఊరుకుందామా? మళ్లీ మన పిల్లలకు మంచి శిక్షణ లభించేట్లు చేయాలంటేఎక్కడ నుండి మొదలు పెట్టాలి.ఇది వరిష్ఠ పౌరులు ఆలోచించాల్సిన విషయం.

పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో విధిగా సంస్కారపూరితమైన,విజ్ఞానదాయకమైన,విశిష్ట సంస్కృతికి సంబంధించిన అంశాలు మాత్రమేఉండేటట్లుగా కట్టడి తీసుకు రావాలి.

మా చిన్న తనంలో ఈ రాయప్రోలు సుబ్బారావు గారు రాసిన గేయం ఎన్ని సార్లుచదివామో

శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలు పారిన భాగ్యసీమయి
వ్రాలినది యీ భరతఖండము
భక్తిపాడర తమ్ముడా !

వేదశాఖలు వెలసెనిచ్చట
ఆదికావ్యం బలరె నిచ్చట
బాదరాయణ పరమఋషులకు
పాదు సుమ్మిది చెల్లెలా !

విపిన బంధుర వృక్షవాటిక
ఉపనిషన్మదువొలికెనిచ్చట
విపుల తత్వము విస్తరించిన
విమల తలమిది తమ్ముడా !

పాండవేయుల పదనుకత్తుల
మండి మెరసిన మహితరణకథ
పండగల చిక్కని తెలుంగుల
కలిపి పాడవె చెల్లెలా !

దేశగర్వము దీప్తి చెందగ
దేశచరితము తేజరిల్లగ
దేశమరసిన ధీరపురుషుల
తెలిసి పాడర తమ్ముడా !

లోకమంతకు కాక బెట్టిన
కాకతీయుల కదనపాండితి
చీకిపోవని చేవపదముల
చేర్చి పాడవె చెల్లెలా !

తుంగభద్రా భంగములతో
పొంగి నింగిని బొడిచి త్రిళీ
భంగపడని తెలుంగునాథుల
పాటపాడర తమ్ముడా !

మేలి కిన్నెర మేళవించీ
రాలు గరగగ రాగమెత్తీ
పాలతీయని బాలభారత
పథము పాడవె చెల్లెలా !

ఈయనదే మరో గేయం ఏ దేశమేగినా కేవలం ప్రభుత్వ పారశాలలు మాత్రమే ఉన్న రోజుల్లో సిలబసు లో ఉండేవి.

ఏ దేశమేగినా ఎందు కాలిడినా ఏ
పీఠమెక్కినా ఎవ్వరేమనినా పొగడరా
నీతల్లి భూమిభారతిని నిలుపరా నీ
జాతి నిండు గౌరవము

ఏ పూర్వపుణ్యమో, ఏ యోగ
బలమో జనియించినవాడ నీ స్వర్గ-
ఖండమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నినుమోసె ఈ తల్లి కనక గర్భమున

లేదురా ఇటువంటి భూదేవి
యెందు లేదురా మనవంటి పౌరు-
లింకెందు సూర్యునివెలుతురుల్
సోకునందాక ఓడల ఝండాలు
ఆడునందాక
అందాక గల ఈ అనంత భూత-
ల్లిని మన భూమి వంటి చల్లని
తల్లి లేదు పాడరా నీతెలుగు బా-
లగీతములు పాడరా నీ వీర భావ
గీతములు

తమ తపస్సుల్ ఋషుల్ ధారవో-
యంగా
శౌర్య హారము రాజ చంద్రులర్పింప
రాగ దుగ్ధము భక్త రక్తముల్ పిదుక
భావ సూత్రము కవిప్రభువు లల్లంగా

దిక్కులకెగదన్ను తేజములు వెలుగ
జగముల నూగించు మగతనంబెగ
య
రాళ్ళు తేనియలూరు రాగాలు సాగ
సౌన్దర్య మెగబోయు సాహిత్య
మలర
వెలిగింది ఈ దివ్య విశ్వము పుత్రా
అవమానమేలరా అనుమానమేల
భారతపుత్రుండంచు భక్తితో బలుక

అలాగే గురజాడ అప్పారావుగారి దేశమును ప్రేమించు మన్నా అన్న గీతం ఎంతో ఆదరణపొందింది

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా!
వొట్టి మాటలు కట్టిపెట్టోయి
గట్టి మేల్ తలపెట్టవోయి.

పాడిపంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటుపడవోయి;
తిండి కలిగితె కండ కలదోయి;
కండ కలవాడేను మనిషోయి!

యీసురోమని మనుషులుంటే
దేశమే గతి బాగుపడునోయి?
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరకులు నింపవోయి.

అన్ని దేశాల్ క్రమ్మవలె నోయి
దేశి సరుకుల నమ్మవలెనోయి !
డబ్బు తేలేనట్టి నరులకు
కీర్తి సంపద లబ్బవోయి.

వెనక చూసిన కార్యమేమోయి?
మంచి గతమున కొంచెమేనోయి
మందగించక ముందు అడుగేయి
వెనుకపడితే వెనకే నోయి!

పూను స్పర్థను విద్యలందే
వైరములు వాణిజ్యమందే,
వ్యర్థ కలహం పెంచబోకోయి
కత్తి వైరం కాల్చవోయి

దేశాభిమానం నాకు కద్దని
వొట్టి గొప్పలు చెప్పుకోకోయి
పూని ఏదైనాను వొకమేల్
కూర్చి జనులకు చూపవోయి

ఓర్వలేమిపిశాచి దేశం
మూలుగులు పీల్చేసెనోయ్,
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయి

పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపి కెక్కడ సుఖం కద్దోయి?
ఒకరి మేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయి!

స్వంత లాభం కొంత మానుకు
పొరుగు వాడికి తోడుపడవోయి
దేశమంటే మట్టి కాదోయి
దేశమంటే మనుషులోయి!

చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడువవలెనోయి
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నియు మెలగవలెనోయి

మతం వేరైతేను యేమోయి?
మనసు లొకటై మనుషులుంటే
జాతమన్నది లేచి పెరిగి
లోకమున రాణించునోయి!

దేశమనియెడి దొడ్డవృక్షం
ప్రేమలను పూలెత్తవలెనోయి,
నరుల చమటను తడిసి మూలం,
ధనం పంటలు పండవలెనోయి!

ఆకులందున అణగిమణగీ
కవిత కోయిల పలకవలెనోయి;
పలుకులను విని దేశమందభి
మానములు మొలకెత్తవలెనోయి!

దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి జయజయప్రియభారత జనయిత్రీ గీతం పాడినా విన్నా ఒళ్లు పులకరిస్తుంది

జయ జయ జయ ప్రియ భారత
జనయిత్రీ దివ్యధాత్రి
జయ జయ జయ శత సహస్ర
నరనారీ హృదయనేత్రి /జయ జయ

జయ జయ సశ్యామల
సుశ్యామచలచ్చేలాంచల

జయ వసంత కుసుమ లతా
చలిత లలిత చూర్ణకుంతల
జయ మదీయ హృదయాశయ
లాక్షారుణ పద యుగళ /జయ
జయ /
జయ దిశాంత గత శకుంత

దివ్యగాన పరితోషణ
జయ గాయక వైతాళిక
గళ విశాల పద విహరణ
జయ మదీయ మధుర గేయ
చుంబిత సుందర చరణ
/జయజయ /

అలాగే గరిమెళ్ల సత్యనారాయణ గారు రచించి పాడిన పాట “మా కొద్దీ తెల్లదొరతనము “ స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో మారుమోగిన పాట

మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మా ప్రాణాలపై పొంచి మానాలు
హరియించే
మాకొద్దీ తెల్లదొరతనము దేవా

మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మా ప్రాణాలపై పొంచి మానాలు
హరియించే

పండెద్దీ దీపాలు పండుకున్నవి
కానీ పట్టెడన్నం లోపమండీ నోట

మట్టీ కొట్టి పోతాడండీఆడీ కుక్కల-
పై పోరాడీ కూడూ తినమంటాడు
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మా ప్రాణాలపై పొంచి మానాలు
హరియించే

మనమూ కోసం వాడు దారీ
చేసుకోనీ కల్లు సారాయమ్ముతాడు
2 వాడు మూటా ముల్లేదోచి నాడు
తాగి తల్లె పుస్తెలు తెంపి నాడు
మా కళ్ళా దుమ్మేసాడు కాటికి దరి
చేసాడు
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మా ప్రాణాలపై పొంచి మానాలు
హరియించే
కోర్టూలంటీ పెట్టి పార్టీలు సృష్టించి
సేవాభావం చంపినాడు
కోర్టూలంటీ పెట్టి పార్టీలు సృష్టించి
సేవాభావం చంపినాడు
ద్రవ్య దాహము కనిపెంచినాడు చెడ్డ
ఊహలు కనిపెంచినాడు మా ఆహా-
రమునిపించిఆహా అనిపించాడు
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మా ప్రాణాలపై పొంచి మానాలు
హరియించే
గాంధీ టోపీ తెచ్చి పాఠశాల లోకి
రావద్దు రావద్దంటాడు
గాంధీ టోపీ తెచ్చి పాఠశాల లోకి
రావద్దు రావద్దంటాడు
టోపి తీసేసీ కొనసాగతాడు
రాజ్యా ద్రోహమంటా రాజ్యంలో
ఉందంట
రాజ్యా ద్రోహమంటా రాజ్యంలో
ఉందంట
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
మాకొద్దీ తెల్లదొరతనము దేవా
బాబూ మాకొద్దీ తెల్లదొరతనము

ఇలాంటి దేశభక్తి గీతాలు మచ్చుకైనా ఇప్పుడు బళ్లలో నేర్పిస్తున్నారా? కొన్ని సినిమాల్లో కూడా మంచి దేశ భక్తి గీతా-లున్నాయి. నేనూ నాదేశం పవిత్ర భారత దేశం బాలలుబ్రహ్మణ్యం సుశీల గారలు పాడింది.

నేనూ నాదేశం పవిత్ర భారతదేశం
సాటిలేనిది దీటురానిది
శాంతికి నిలయం మన దేశం
అశోకుడేలిన ధర్మ ప్రదేశం
బుద్ధుడు వెలసిన శాంతి దేశం
బుద్ధం శరణం గచ్ఛామి
సంఘం శరణం గచ్ఛామి
కులమతభేదం మాపిన త్యాగం
అమర బాపూజి వెలసిన దేశం
వందేమాతరం వందే మాతరం
వందే మాత్రం
కదం తొక్కిన వీరశివాజి వీరశివాజి
వీర విహారిణి ఝాన్సీరాణి స్వరాజ్య-
సమరుడు అల నేతాజీ
జైహింద్ జైహింద్ జైహింద్

అల్లూరి సీతారామరాజు సినిమా కోసం శ్రీ శ్రీ రాసిన తెలుగువైపు లేవరా దీక్షబూని సాగరా గొప్ప ఉద్యమ పూర్తి కలిగిన పాట

తెలుగువీర లేవరా దీక్షబూని సాగరా
దేశమాత స్వేచ్ఛకోరి తిరుగుబాటు
చేయరా / తెలుగువీర /
దారుణ మారణకాండకు తల్లడిల్ల-
వద్దురా -2 నీతిలేని శాసనాలు
నేటినుంచి రద్దురా -2
నిదురవద్దు బెదరవద్దు నింగి నీకు
హద్దురా -2 / తెలుగువీర /
ఎవడువాడు ఎచటివాడు ఇటువ-
చ్చిన తెల్లవాడు -2
కండబలం, కొండఫలం కబళించే
దుండగీడు మానధనం, ప్రాణధ-
నం దోచుకునే దొంగవాడు -2
తగినశాస్తి చేయరా తరిమి తరిమి
కొట్టరా -2 /తెలుగువీర లేవరా /
ఈ దేశం ఈ రాజ్యం నాదే అని
చాటించి -2 ప్రతి మనిషీ తొడ-
లుగొట్టి, శృంఖ లాలు పగులగొట్టి
చురకత్తులు పదునుబట్టి, తుదిస-
మరం మొదలుపెట్టి
సింహాలై గర్జించాలి సంహారం
సాగించాలి వందేమాతరం
/తెలుగువీర /

ఇలా ఎన్నో గీతాలను ఎందరో కవులు రచించారు. ఇక్బాల్ కవి రాసిన 'సారే జహాఁసె అచ్చా హిందూస్తాన్ హమారా' ప్రసిద్ధ మైన దేశభక్తి గీతం. కళాశాలల యాజమాన్యాలు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేశభక్తికి సం-బంధించినఅనేక కార్యక్రమాలను రూపొందింది వివిధ రూపాలలో దేశభక్తిని బాల్య, కౌమారదశలోనే మన భవిష్య-త్తరానికి అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# మన సైనికులు



రావి సుబ్బారావు

మన సైనికులు దేశ రక్షణకు సంబంధించిన విధులలో భాగంగా ప్రతి రోజూ కఠోర శారీరక వ్యాయామం చేయడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను రక్షించడం, నిత్యం దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తూ శత్రువుల కదలికలపై నిఘా ఉంచడం, అత్యల్ప ఉష్ణోగ్రతలు కలిగిన ఎత్తైన మంచుకొండల్లో, అత్యంత వేడిగా వుండే ఎడారి ప్రాంతాల్లో, అడవుల్లో, పర్వతాలలో విధులు నిర్వహించడం, అన్నింటినీ మించి శత్రుదేశాలతో యుద్ధం చెయ్యాల్సి వచ్చినప్పుడు ప్రాణాలర్పించడానికి సిద్ధపడి పోరాడటం చేస్తున్నారు.

ఈ క్రమంలో వీరు దీర్ఘకాలం తమ భార్యాపిల్లలకు ,సమీప బంధువర్గానికి దూరంగా గడపవలసి వస్తుంది. ఈ ఎడబాటు వల్ల కలిగే మానసిక ఒత్తిడిని, సామాజిక సమస్యల్ని తట్టుకునే నిబ్బరాన్ని అలవర్చుకుని విధినిర్వహణలో ఉత్తమ శ్రేణి ఆచరణను కనపర్చుతున్నారు. సైనికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా అనేక భౌతిక, మానసిక, సామాజిక సమస్యల్ని తట్టుకుని జీవితాలను గడుపుతున్నారు. ఇంతటి సవాళ్లు పౌరసమాజంలోని ఇతర వృత్తులలో అరుదుగా వుంటాయి.

నిజం చెప్పాలంటే వీరి నిరుపమాన సేవలు వెలకట్టలేనివి. వీరి సేవలవలననే ఎటువంటి చీకూచింతా లేకుండా వివిధ రంగాలలో సంపద సృష్టిని, తద్వారా దేశాభివృద్ధిని మిగిలిన



దేశప్రజలు సాధించగలుగుతున్నారు. ప్రభుత్వం కూడా పలురకాలుగా సైనికుల సంక్షేమానికి కృషి చేస్తున్నది. ముఖ్యంగా విధినిర్వహణలో అమరులైన కుటుంబాలకు మరిన్ని ఆర్థిక, ఉద్యోగ వసతులను కల్పిస్తున్నది. అయితే సైనికులకు నాసిరకం ఆహారం ఇస్తున్నారని, రక్షణ రంగంలోని అవినీతి వలన నాసిరకం ఆయుధాలు, దుస్తులు, రక్షణ సామాగ్రి సప్లై అవుతున్నాయని మీడియాలో అప్పుడప్పుడు వచ్చే వార్తలు విని పౌరులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈ నాణ్యతా లోపం యుద్ధంలో సైనికుల పోరాటశక్తిని నిర్వీర్యం చేస్తుంది. అయినప్పటికీ మన సైనికులు తమ మనోబలం కోల్పోకుండా సాహసోపేతంగా తమ విధులు నిర్వహించడం వారి ఉన్నత స్థాయి నిబద్ధతకు తార్కాణం.

ఇక పౌరసమాజాన్ని పరికిస్తే యుద్ధ పరిస్థితులు లేని సమయంలో సైనికుల గురించి తలవటమే అరుదు. యుద్ధం పరిస్థితుల్లో మాత్రం 24×7 మీడియా ద్వారా సైనికులను ఉత్సాహపరచటం, వారి త్యాగా-

లను కీర్తించడం, వారి వీరోచిత కార్యాలను మళ్లీ మళ్లీ తలచుకోవడం, పౌర సంస్థల ద్వారా ఆర్థిక,ఇతర సహాయాన్ని చేయటం, సైనికులలో మరింతపోరాటస్ఫూర్తిని నింపడం, శత్రుదేశంపై ద్వేషపూరిత ప్రచారానికి పట్టం కట్టడం లాంటి చర్యలు చేపడుతుంది.

సమాజంలో 90 శాతం పైగా ప్రజలు ఆధ్యాత్మిక బోధనలను తమ వ్యక్తిగత జీవితాలను మెరుగు పరుచుకోవడానికి మాత్రమే ఉపయోగిస్తారు. వాటిని సమాజం లోని అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం అన్వయించరు. పైగా వ్యక్తులుగా ఎవరికి వారు మంచిగా వుంటే సమాజం ఆటోమాటిక్ గా బావుంటుంది, లేని పక్షంలో సమాజం చెడిపోవడం సహజం అనే సూత్రాన్ని ప్రజలకు బోధిస్తారు. కాని ఆ వ్యక్తులే తమ పనులు చక్కబెట్టుకోవటానికి పాలనా వ్యవస్థను భ్రష్టు పట్టించటానికి వెనుకాడరు. ఈ రకంగా ఆధ్యాత్మిక బోధనలకు విరుద్ధంగా అవినీతి పరులైన నాయకులకు సామాజిక గౌరవాన్ని కలుగజేస్తున్న ఆధ్యాత్మిక గురువులు వర్ధిల్లుతున్న సమాజంలో మనం ఉన్నాం. ఇటువంటి సమాజంలో ఉన్న పౌరులు కూడా ఇలానే వ్యవహరిస్తారు. కనుక వ్యక్తులుగా ఈ సమాజంలో అత్యధికులు సైనికుల కుటుంబాల పట్ల, తోటి పౌరుల పట్లా ఎటువంటి బాధ్యత ఉన్నదని భావించరు.

మన సైన్యంలో ముందుండి పోరాడే సైనికులలో అత్యధికులు పేదవర్గాలు, సామాజికంగా వెనుకబడిన, దళిత, ఆదివాసీ వర్గాల వారే. వీరికి వేరే నికర ఆదాయ వనరు లేనందువలన, తక్కువస్థాయి విద్యవలన మాత్రమే సైన్యంలో జేరుతున్నారు. యుద్ధంలో ప్రాణాలర్పిస్తున్న సైనికులలో అత్యధికులు ఈ వర్గాల వారే. ఈ 21వ శతాబ్దంలో ముఖాముఖి తుపాకులతో యుద్ధం స్థానంలో వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ధ్వంసం చేయటానికి ఉద్దేశించిన సాంప్రదాయ, అణ్వాయుధాలను తీసుకువెళ్ళగల క్షిపణులు ప్రముఖ స్థానం వహిస్తున్నాయి. మనదేశం కూడా ఈ ఆయుధాలలో గణనీయమైన అభివృద్ధి సాధించింది. మనకు ప్రధానంగా సరిహద్దు సమస్యల కారణంగానే పొరుగు దేశాలతో యుద్ధ పరిస్థితులు కలుగుతున్నాయి. మనపై పెత్తనం చేయాలనే ప్రయత్నాల వలన యుద్ధ పరిస్థితులు కలుగుట లేదు. కనుక ఈ సరిహద్దు సమస్యలను నానబెట్టకుండా ఇచ్చిపుచ్చుకునే ప్రాతిపదికన రెండు దేశాల ప్రభుత్వాలు సత్వర పరిష్కారం కనుక్కోవాలి. దీని వలన సైనికుల సంఖ్య తద్వారా వారి మరణాలు గణనీయంగా తగ్గుతాయి. చైనాతో సంబంధాలు మెరుగు పరుచుకోవడంలో మన దేశానికి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇది ఆచరణ సాధ్యమని నేను నమ్ముతున్నాను. దీనికి గాను రెండు ప్రభుత్వాలు ఉమ్మడిగా రెండు దేశాల ప్రజలతో సమస్య వివరాలు పారదర్శకంగా పంచుకోవాలి. రెండు దేశాల పౌరసమాజం సూచనలు, సలహాలను పరిగణనలోనికి తీసుకుని సంకుచిత జాతీయ ధోరణులను పక్కన పెట్టగలిగితే ఇది సాధ్యం. ఆ తర్వాత ఉద్రిక్త పరిస్థితులకు ఆస్కారం లేని వాతావరణంలో సైనికుల భౌతిక, మానసిక సమస్యలు గణనీయంగా తగ్గటానికి అనుగుణమైన విధానాలు రూపకల్పన చేయటం ద్వారా సైనికుల జీవితాలను గణనీయంగా మెరుగు పరచవచ్చు.

చివరిగా, లోకా స్సమస్తా సుఖినోభవంతు, సర్వే జనా సుఖినోభవంతు అనే ఆశయాలకు అనుగుణంగా సంకుచిత జాతీయ వాదాన్ని విడనాడి సమాజంలో ఆర్థిక, సామాజిక అంతరాలకు ముగింపు పలుకగలిగితే యుద్ధం, సైన్యం అవసరమే కలుగదు. అటువంటి సమాజం నాదేశంలో కొలువుదీరాలని నా ఆకాంక్ష. పౌరసమాజం లోని హిపోక్రసీకి, సామాజిక సమస్యల పరిష్కారంలో అశాస్త్రీయ అలోచనా విధానాలకు చరమ గీతం పాడినప్పుడే అది సాధ్యం అని నా ప్రగాఢ విశ్వాసం.

# ప్రహేళిక

## జవాబు చెప్పగలరా?

ఈ క్రింది వాక్యములలోని ప్రతి అక్షరము, అసలు అక్షరమునకు బదులు వేరే అక్షరము వాడబడినది. ఉదాహరణకు, 'క' అనే అసలు అక్షరం బదులు 'ర' అనే అక్షరం వాడారని మీరు అనుకుంటే, ఈ వాక్యములలో ఎక్కడ 'ర' వచ్చినా దాని అసలు అక్షరం 'క' మాత్రమే అవుతుంది. వత్తులు, గుణింతాలు అన్నీ అన్వయిస్తాయి.

మీరు చెయ్యవలసినదల్లా అసలు వాక్యాన్ని కనుక్కోవడమే. ప్రయత్నించండి.

**ఆధారాలు : 1) న = అసలు అక్షరం 'స'**

**నవగీహసయే నక్ష్మయాల్జయసి**
**చంపక్షీరమే చలయ నూక్లయసి**
**యాతు దుబ్బుటు యూతు జాంభీమసి**
**పీసీ వింబీ ధామీ ధామీ మసి**
**ఇస్నో సీకురు చరితాటు యససేయలుచాడుస అంపాటు**
**హెసత చోడుసే చొటిపాటు యసతస్సురు సేడితి కెలిపాటు**

(మీ జవాబు teega51@ gmail. com కి పంపించండి.)

**గతనెల జవాబు :**

చైతన్యమే సంకల్పం చేసి చిత్త జగత్తులను
కల్పించుకున్నది. సంకల్పించకుంటే ఇవేవి రావు.
చిన్మాత్రం యొక్క సదసద్భావనా విలాసమే ఈ జగత్తు.

జూన్ నెల ప్రహేళికకు సరియైన జవాబు పంపినవారు:

Ms అనూరాధసాయి జొన్నలగడ్డ
Ms కిరణ్మయి గోళ్ళమూడి
Ms సరస్వతి పొన్నాడ
శ్రీ తల్లాప్రగడ మధుసూదనరావు
శ్రీ కె. మురళీమోహన్
శ్రీ వి పుండరీకరావు, విజయవాడ



వైట్ హౌస్  బయట రేసిజం ను ఖండిస్తూ నిరసనలు



లడఖ్ సరిహద్దు వద్ద దృశ్యం

RNI No. APTEL/2011/39497 JULY 2020 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication: 1st July Date of Posting: 8th July




Published, Edited and Printed by T Shanti at Flat No. 45058, Janapriya Utopia, Hyderguda, Attapur, Hyderabad-500048. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.